RNI TELTEL/2024/89620

నేటి శుభోదయ

ప్రతి క్షణం - ప్రజల కోసం

తెలుగు దినపత్రిక

Gk MEDIA

పచురణ : హైదరాబాద్, రంగారెడ్డి, సంపుటి 02, సంచిక 140, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, ఆదివారం - 31 - ఆగష్టు - 2025 , వెల రూ.5/-

## జపాన్ ప్రధాని షిగెరు ఇషిబాతో కలిసి బుల్లెట్ ట్రైన్‌లో ప్రయాణించిన మోదీ

బుల్లెట్ ట్రైన్‌లో సెండాయ్ నగరానికి ప్రయాణించిన ఇరువురు నేతలు



సెండాయ్ నగరంలో ప్రధాని మోదీకి ఘన స్వాగతం పలికిన ప్రవాస భారతీయులు

భారత రాష్ట్రాలు, జపాన్ ప్రిఫెక్చర్ల మధ్య సహకారానికి ప్రత్యేక చొరవ

16 మంది జపాన్ గవర్నర్లతో టోక్యోలో ప్రధాని మోదీ సమావేశం

# వెంకన్నపై భారం వేసి బుల్లెట్‌లా దూసుకెళతా

కుప్పం నియోజకవర్గానికి చేరిన కృష్ణా జలాలు.. పరమసముద్రం వద్ద జలహారతి

రాయలసీమను రత్నాల సీమగా మార్చే బాధ్యత తనదేనని చంద్రబాబు స్పష్టీకరణ

వైసీపీ హయాంలో ప్రాజెక్టులపై కేవలం రూ. 2 వేల కోట్లే ఖర్చు చేశారని విమర్శ

వచ్చే ఏడాదికల్లా చిత్తూరుకు కూడా హంద్రీనీవా నీళ్లు అందిస్తామని హామీ




అమరావతి: పవిత్రమైన సంకల్పంతో ఏ పని మొదలుపెట్టినా విజయం తథ్యమని, ఆ తిరుమల వెంకన్నపై పూర్తి భారం వేసి రాష్ట్రాభివృద్ధి కోసం బుల్లెట్‌లా ముందుకు దూసుకెళతానని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. కరవుతో అల్లాడే రాయలసీమను రతనాల సీమగా మార్చే పూర్తి బాధ్యత తనదేనని ఆయన ఉద్ఘాటించారు. చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గంలోని పరమసముద్రం వద్దకు కృష్ణా జలాలు చేరుకున్న చారిత్రక సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ముందు ఆయన కృష్ణా నదికి జలహారతి ఇచ్చి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సభలో చంద్రబాబు మిగతా.. 2లో

## మిత్రులు, శత్రువులు శాశ్వతం కాదు.. దేశ ప్రయోజనాలే ముఖ్యం: అమెరికాకు రాజ్‌నాథ్ కౌంటర్

అమెరికా సుంకాల బెదిరింపులపై రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఘాటు వ్యాఖ్యలు




అంతర్జాతీయ సంబంధాల్లో శాశ్వత మిత్రులు, శత్రువులు ఉండరన్న రాజ్‌నాథ్

దేశ ప్రయోజనాలే తమకు ముఖ్యమని స్పష్టీకరణ

రైతులు, వ్యాపారుల సంక్షేమం విషయంలో రాజీపడేది లేదని వెల్లడి




## పర్యాటకులకు చంద్రబాబు గుడ్ న్యూస్ వైజాగ్ తీరంలో డబుల్ డెక్కర్ సందడి..

- విశాఖ బీచ్ రోడ్డులో రెండు డబుల్ డెక్కర్ బస్సుల ప్రారంభం
- జెండా ఊపి బస్సులను ప్రారంభించిన ముఖ్యమంత్రి చంద్రబాబు
- రూ. 500 టికెట్ ధరను సగానికి తగ్గిస్తున్నట్లు ప్రకటన
- మిగిలిన మొత్తాన్ని ప్రభుత్వమే భరిస్తుందని వెల్లడి
- మంత్రులు, ఎమ్మెల్యేలతో కలిసి బస్సులో ప్రయాణించిన సీఎం
- మహిళలకు సురక్షిత నగరంగా విశాఖ ఎంపిక కావడంపై హర్షం

## విభిన్న ప్రతిభావంతుల సమస్యలను కేబినెట్ లో చర్చిస్తాం

విశాఖలో ఉప ముఖ్యమంత్రి పవన్‌ను కలిసిన దివ్యాంగులు

తమ సమస్యలపై వినతిపత్రం అందజేత

జీవో నంబర్ 2 సవరణ, వ్యక్తిగత రేషన్ కార్డుల మంజూరుపై విజ్ఞప్తి

సమస్యలను కేబినెట్‌లో చర్చిస్తానని పవన్ హామీ

ఆటో డ్రైవర్ల సమస్యలపైనా డిప్యూటీ సీఎంకు వినతి

స్త్రీ శక్తి పథకంతో తగ్గిన ఆదాయంపై ఆటో డ్రైవర్ల ఆవేదన



అమరావతి: ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ప్రజా సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించారు. విశాఖపట్నం పర్యటనలో భాగంగా తనను కలిసిన విభిన్న ప్రతిభావంతులు, ఆటో డ్రైవర్ల నుంచి వినతులు స్వీకరించారు. వారి సమస్యలను మంత్రివర్గ సమావేశంలో చర్చించి, పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన భరోసా ఇచ్చారు. విశాఖలో విజువల్లీ ఛాలెంజ్డ్ యూత్ అసోసియేషన్ సభ్యులు ఉప ముఖ్యమంత్రి మిగతా.. 2లో

## తొక్కిసలాట బాధితులకు ఆర్సీబీ అండ.. ఒక్కో కుటుంబానికి రూ. 25 లక్షల పరిహారం




చిన్నస్వామి స్టేడియం తొక్కిసలాట ఘటనలో 11 మంది మృతి

బాధిత కుటుంబాలకు రూ. 25 లక్షల చొప్పున ఆర్థిక సాయం

విషాదం జరిగిన మూడు నెలల తర్వాత ఆర్సీబీ ప్రకటన

యాజమాన్యం ఆలస్యంపై వెల్లువెత్తిన తీవ్ర విమర్శలు

## ఎస్‌సీవో సదస్సు కోసం చైనాలో అడుగుపెట్టిన ప్రధాని మోదీ

ఎస్‌సీవో శిఖరాగ్ర సదస్సు కోసం చైనాకు ప్రధాని మోదీ




టియాన్జిన్ నగరానికి చేరుకున్న భారత ప్రధాని

చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్‌తో ప్రత్యేకంగా భేటీ

రష్యా అధ్యక్షుడు పుతిన్‌తోనూ చర్చలు జరపనున్న మోదీ

అమెరికా సుంకాల నేపథ్యంలో పర్యటనకు పెరిగిన ప్రాధాన్యం

## క్లాస్‌గా కనిపించే మాస్ లీడర్ అంటూ కొనియాడిన సీఎం




హైదరాబాద్: దివంగత బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్‌కు తెలంగాణ శాసనసభ నివాళి అర్పించింది. జూబ్లీహిల్స్ శాసనసభ్యుడు గోపీనాథ్ మృతి పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా పలువురు నేతలు గోపీనాథ్ తో తమకున్న అనుబంధాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మాగంటి గోపీనాథ్‌తో మిగతా.. 2లో

# సురవరం సిద్ధాంతాలు ప్రజలకు అర్థమయ్యేలా చేస్తాం

తను నమ్మిన సిద్ధాంతాలను చివరి వరకు ఆచరించిన అవిశ్రాంత యోధుడు

పేదల జీవితాలలో మార్పు రావాలని.. వారి కోసం నిరంతరం శ్రమించిన గొప్ప నాయకుడు సురవరం సుధాకర్‌రెడ్డి

"మొదటితరంలో సురవరం ప్రతాపరెడ్డి, బూర్గుల రామకృష్ణారావు వంటి వారు పాలమూరు జిల్లాకు వన్నెతెచ్చారు

రెండో తరంలో జైపాల్‌రెడ్డి, సురవరం సుధాకర్‌రెడ్డి వంటివారు రాజకీయాల్లో రాణించారు



హైదరాబాద్: పేదల జీవితాలలో మార్పు రావాలని.. వారి కోసం నిరంతరం శ్రమించిన గొప్ప నాయకుడు సురవరం సుధాకర్‌రెడ్డి అని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. తను నమ్మిన సిద్ధాంతాలను చివరి వరకు ఆచరించిన అవిశ్రాంత యోధుడని కొనియాడారు. సమాజంలో అనాగరికాలు రూపుమాపేలా ఆయన ఎన్నో చైతన్య కార్యక్రమాలు చేపట్టారన్నారు. రవీంద్రభారతిలో నిర్వహించిన సురవరం సుధాకర్‌రెడ్డి సంస్మరణ సభకు సీఎం హాజరయ్యారు. "మొదటితరంలో సురవరం ప్రతాపరెడ్డి, బూర్గుల రామకృష్ణారావు వంటి వారు పాలమూరు జిల్లాకు వన్నెతెచ్చారు. రెండో తరంలో జైపాల్‌రెడ్డి, సురవరం సుధాకర్‌రెడ్డి వంటివారు రాజకీయాల్లో రాణించారు. జైపాల్‌రెడ్డి దక్షిణ భారత్ నుంచి ఉత్తమ పార్లమెంటేరియన్‌గా ఎన్నికైన యంగెస్ట్ ఎంపీ. సురవరం సుధాకర్‌రెడ్డి గుర్తింపు, ఆయన సిద్ధాంతాలు ప్రజలకు అర్థమయ్యేలా చేస్తాం. ప్రజలకు సురవరం సుధాకర్‌రెడ్డి ఎప్పుడూ గుర్తుండేలా మంత్రివర్గంలో చర్చించి నిర్ణయం తీసుకుంటాం. రాజకీయం అంటేనే అధికారం అన్నట్టుగా కొందరు వ్యవహరిస్తున్నారు. అధికారంలో ఉంటాం కానీ, ప్రతిపక్షంగా ఉండలేమన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. ఐదేళ్లు కూడా ప్రతిపక్షంగా మిగతా.. 2లో






### ఎస్‌సీవో సదస్సు కోసం చైనాలో
# అడుగుపెట్టిన ప్రధాని మోదీ

ఢిల్లీ: అమెరికాతో వాణిజ్య సంబంధాలు కాస్త బెడిసికొట్టిన కీలక తరుణంలో, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చైనా పర్యటనకు వెళ్లారు. షాంఘై సహకార సంస్థ (ఎస్‌సీవో) శిఖరాగ్ర సదస్సులో పాల్గొనేందుకు ఆయన శనివారం చైనాలోని టియాన్జిన్ నగరానికి చేరుకున్నారు. ఏడేళ్ల విరామం తర్వాత చైనాలో అడుగుపెట్టిన ప్రధాని మోదీకి అక్కడి ప్రభుత్వం ఘన స్వాగతం పలికింది. ఇటీవల భారత్‌పై అమెరికా 50 శాతం మేర వాణిజ్య సుంకాలను విధించిన సంగతి తెలిసిందే. ముఖ్యంగా రష్యా నుంచి ముడి చమురు కొనుగోలు చేస్తున్నందుకు గానూ ఇందులో 25 శాతం సుంకాన్ని విధించింది. ఈ పరిణామాల నేపథ్యంలో మోదీ చైనా పర్యటనకు అంతర్జాతీయంగా ప్రాధాన్యం ఏర్పడింది. ప్రపంచ దేశాలన్నీ ఈ పర్యటనను ఆసక్తిగా గమనిస్తున్నాయి. చైనా అధ్యక్షుడు జీ జిన్‌పింగ్ ప్రత్యేక ఆహ్వానం మేరకు మోదీ ఈ పర్యటన చేపట్టారు. సదస్సు సందర్భంగా ఆయన జీ జిన్‌పింగ్‌తో పాటు, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌తోనూ విడిగా సమావేశం కానున్నారు. ఇతర దేశాల నేతలతోనూ ప్రధాని చర్చలు జరిపే అవకాశం ఉంది. జపాన్ పర్యటనను ముగించుకున్న వెంటనే ప్రధాని మోదీ నేరుగా చైనాకు బయల్దేరి వెళ్లారు.

### మిత్రులు, శత్రువులు శాశ్వతం కాదు..
## దేశ ప్రయోజనాలే ముఖ్యం: అమెరికాకు రాజ్‌నాథ్ కౌంటర్

ఢిల్లీ: అంతర్జాతీయ సంబంధాలలో శాశ్వత మిత్రులు గానీ, శాశ్వత శత్రువులు గానీ ఉండరని, కేవలం దేశ శాశ్వత ప్రయోజనాలు మాత్రమే ఉంటాయని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సుంకాల పెంపు బెదిరింపుల నేపథ్యంలో ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. ఎంతటి ఒత్తిడి ఎదురైనా దేశ ప్రజలు, రైతుల ప్రయోజనాల విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని ఆయన తేల్చిచెప్పారు. శనివారం జరిగిన ఎన్డీటీవీ డిఫెన్స్ సమ్మిట్ 2025లో రాజ్‌నాథ్ సింగ్ ప్రసంగించారు. రష్యా నుంచి ముడి చమురు దిగుమతులు ఆపాలంటూ, ట్రంప్ భారతీయ వస్తువులపై 50 శాతం సుంకాన్ని విధిస్తూ ఇటీవల హెచ్చరించిన విషయం తెలిసిందే. ఈ బెదిరింపులను ఉద్దేశించి రాజ్‌నాథ్ పరోక్షంగా స్పందించారు. "ప్రపంచం వేగంగా మారుతోంది. అభివృద్ధి చెందిన దేశాలు కూడా రక్షణాత్మక విధానాలను అనుసరిస్తున్నాయి. వాణిజ్య, సుంకాల యుద్ధం తీవ్రమవుతోంది" అని ఆయన అన్నారు. ఈ పరిస్థితుల్లో భారత్ తన సొంత ప్రయోజనాలకు కట్టుబడి ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. "మా దేశ రైతులు, చిన్న వ్యాపారులు, పౌరుల ప్రయోజనాలే మాకు ప్రథమ ప్రాధాన్యం. వారి సంక్షేమం విషయంలో ఎలాంటి పరిస్థితుల్లోనూ రాజీపడబోం. మాపై ఎంత ఒత్తిడి పెంచినా మా విధానాలు మారవు" అని రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు. ఒత్తిళ్లు పెరిగేకొద్దీ భారత్ మరింత బలపడుతుందని, ఆత్మనిర్భరత లక్ష్యంతో ముందుకు సాగుతుందని ఆయన పేర్కొన్నారు. తమ సిద్ధాంతాలు, నైతిక విలువల విషయంలో ప్రధాని మోదీ ఎన్నడూ రాజీపడరని ఆయన గుర్తుచేశారు. భారత్ ఎవరినీ శత్రువుగా చూడదని, కానీ దేశ ప్రయోజనాలకు ఎవరు అడ్డువచ్చినా ఉపేక్షించేది లేదని ఆయన పరోక్షంగా హెచ్చరించారు.

# చైనా ఎంబసీ ఆసక్తికర పోస్ట్..

ఢిల్లీ: భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చైనాలో పర్యటించనున్న విషయం తెలిసిందే. ఈ పర్యటనపై ఇరు దేశాల్లో ఆసక్తి నెలకొనగా.. భారత రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. దేశాల మధ్య శాశ్వత శత్రుత్వం ఉండదని చెప్పారు. దేశ ప్రయోజనాలే శాశ్వతమని స్పష్టం చేశారు. 'శాశ్వత మిత్రులు కానీ, శత్రువులు కానీ ఉండరు. దేశాల మధ్య శాశ్వత శత్రుత్వం ఉండదు. కేవలం ఆ దేశానికి ఉపయోగపడే శాశ్వత ప్రయోజనాలే ఉంటాయి' అని ఆయన వ్యాఖ్యానించారు. ఓ జాతీయ మీడియా సదస్సులో పాల్గొన్న రక్షణ మంత్రి ఈ వ్యాఖ్యలు చేశారు.

చైనా ఎంబసీ ఆసక్తికర పోస్ట్..

తమ దేశంలో మోదీ పర్యటన నేపథ్యంలో చైనా ఎంబసీ సోషల్ మీడియాలో చేసిన పోస్ట్ వైరల్ గా మారింది. భారత్, చైనాల మధ్య సాంస్కృతిక సంబంధాలను చాటిచెప్పే చిత్రాన్ని పోస్ట్ చేసింది. 'టాంగ్ రాజవంశం కాలంలో, మొగావో గుహలలో కనిపించిన గణేశుడి ప్రతిమలు ఇవి. శతాబ్దాల కాలం నుంచే ఇరుదేశాల మధ్య సాంస్కృతిక సంబంధాలు ఉన్నాయనే దానికి ఇదొక అందమైన ప్రతీక' అని ఆ ఫొటోకు క్యాప్షన్ జత చేసింది.

## పీసీ ఘోష్ కాదు.. అది పీసీసీ ఘోష్ కమిషన్: కేటీఆర్

హైదరాబాద్: రాష్ట్రంలో ఎరువుల కొరత తీవ్రంగా ఉందని ఆరోపిస్తూ భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) గన్‌పార్క్ వద్ద నిరసనకు దిగింది. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నేతృత్వంలో ఎమ్మెల్యేలు ఖాళీ యూరియా బస్తాలతో అమరవీరుల స్థూపం వద్ద తమ నిరసనను తెలియజేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, ప్రభుత్వం కనీసం 15 రోజుల పాటు శాసనసభ సమావేశాలు నిర్వహించాలని, ఏ అంశంపైనైనా చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని సవాల్ విసిరారు. ప్రభుత్వం సభను ఏకపక్షంగా నడిపించాలని చూస్తోందని, రైతుల సమస్యలపై చర్చ జరపకుండా తప్పించుకుంటోందని కేటీఆర్ ఆరోపించారు. "గత 10 ఏళ్లలో కేసీఆర్ పాలనలో ఎన్నడూ ఎరువుల కొరత రాలేదు. రైతులు క్యూ లైన్లలో నిలబడాల్సిన దుస్థితి లేదు. కానీ కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రైతులు చెప్పులను, ఆధార్ కార్డులను లైన్లలో పెట్టే పరిస్థితి ఎందుకొచ్చింది?" అని ఆయన ప్రశ్నించారు. పండుగ రోజున కూడా రైతులు వర్షంలో తడుస్తూ ఎరువుల కోసం ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ సంక్షోభం, పంట నష్టపోయిన రైతుల సమస్యలపై అసెంబ్లీలో సుదీర్ఘంగా చర్చించాలని ఆయన డిమాండ్ చేశారు. "రాష్ట్రంలో 600 మందికి పైగా రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. 75 లక్షల మంది రైతులు ఇబ్బందుల్లో ఉన్నారు. ఆరు గ్యారెంటీల నుంచి 420 హామీల అమలు వైఫల్యం వరకు అన్నింటిపై చర్చిద్దాం" అని కేటీఆర్ స్పష్టం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి పీసీ ఘోష్ కమిషన్‌పై స్పందిస్తూ, "అది పీసీ ఘోష్ కమిషన్ కాదు, కాంగ్రెస్ పార్టీ వేసుకున్న పీసీసీ ఘోష్ కమిషన్" అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఆ కమిషన్ విషయంలోనూ కాంగ్రెస్ పార్టీకి సమాధానం చెప్పడానికి తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అసమ్మతి ఎమ్మెల్యేల అంశంపై స్పీకర్ నిర్ణయం కోసం ఎదురుచూస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ప్రజల సమస్యలపై చర్చించేందుకు అసెంబ్లీ వేదిక కావాలని, అందుకు అనుగుణంగా సమావేశాల సమయాన్ని పెంచాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.

# బీహార్ తరహాలో ఇక్కడ కూడా ఓట్ల చోరీకి పాల్పడే అవకాశం ఉంది..
### అప్రమత్తంగా ఉండాలి: స్టాలిన్

తమిళనాడు : తమిళనాడు ముఖ్యమంత్రి, డీఎంకే అధినేత స్టాలిన్ కేంద్ర ఎన్నికల సంఘంపై సంచలన ఆరోపణలు చేశారు. 'ప్రత్యేక సమగ్ర సవరణ' (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) పేరుతో రాష్ట్రంలో ఓట్లను అక్రమంగా తొలగించే కుట్ర జరగవచ్చని ఆయన అనుమానం వ్యక్తం చేశారు. బిహార్‌లో జరిగిన తరహాలోనే ఇక్కడ కూడా ఓట్ల చోరీకి పాల్పడే అవకాశాలు ఉన్నాయని, పార్టీ శ్రేణులు, ముఖ్యంగా బూత్ స్థాయి ఇన్‌ఛార్జులు అత్యంత అప్రమత్తంగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. డీఎంకే న్యాయవిభాగం కార్యదర్శి, ఎంపీ ఎన్ఆర్ ఇళంగో కుమార్తె వివాహ వేడుకలో స్టాలిన్ తన భార్య దుర్గా స్టాలిన్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశం ప్రస్తుతం అత్యంత క్లిష్టమైన పరిస్థితిని ఎదుర్కొంటోందని అన్నారు. నిష్పక్షపాతంగా వ్యవహరించాల్సిన ఎన్నికల సంఘం, కేంద్రంలోని పాలకపక్షానికి అనుకూలంగా పనిచేస్తోందని ఆయన ఆరోపించారు. బీహార్‌లో జరిగిన ఓట్ల చోరీ ఎంతటి తీవ్ర ప్రభావం చూపిస్తోందో అందరికీ తెలుసని అన్నారు. బీహార్‌లో ఓట్ల తొలగింపునకు వ్యతిరేకంగా కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నిర్వహించిన నిరసన ర్యాలీలో తాను కూడా పాల్గొన్నానని, దానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని స్టాలిన్ తెలిపారు. అలాంటి పరిస్థితి తమిళనాడులో పునరావృతం కాకుండా డీఎంకే కార్యకర్తలు, మిత్రపక్షాల నాయకులు జాగ్రత్త వహించాలని సూచించారు. ఓటర్ల జాబితా సవరణ పేరుతో అధికారులు ఏవైనా తప్పులు చేయడానికి ప్రయత్నిస్తే వారిని అడ్డుకోవాలని విజ్ఞప్తి చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం చర్యలను అడ్డుకునేందుకు ఎన్ఆర్ ఇళంగో న్యాయపోరాటం చేశారని ఈ సందర్భంగా స్టాలిన్ ప్రశంసించారు. ఈ వివాహ వేడుకకు కాంగ్రెస్ సీనియర్ నేత పి. చిదంబరం, డీఎంకే కోశాధికారి టీఆర్ బాలు, ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి స్టాలిన్, మంత్రి సామినాథన్, ఎంపీ తిరుచ్చి శివా తదితర ప్రముఖులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

### రిజర్వేషన్ల కోటా పరిమితి ఎత్తివేత..
# తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయాలు

హైదరాబాద్: తెలంగాణ కేబినెట్ పలు నిర్ణయాలు తీసుకుందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. సచివాలయంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గోశాల సంక్షేమ బోర్డు ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నామని తెలిపారు. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ.. జీవో ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామన్న పొంగులేటి.. రిజర్వేషన్ల కోటా పరిమితి ఎత్తివేసినట్లు చెప్పారు. రిజర్వేషన్ల బిల్లులను గతంలో ఆర్డినెన్స్ ద్వారా గవర్నర్‌కు పంపామని.. నేడు(ఆదివారం) అసెంబ్లీలో బిల్లులు పెట్టి ఆమోదిస్తామని మంత్రి తెలిపారు. 2022-23 రబీ సీజన్ ధాన్యం కొనుగోలులో అక్రమాలు జరిగాయని మంత్రి పొంగులేటి అన్నారు. విచారణ చేసి అవసరమైతే పీడీ యాక్ట్ పెడతామన్నారు. సెప్టెంబర్‌లో తెలంగాణ స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తామని.. ఎన్నికల కమిషన్‌కు తెలంగాణ ప్రభుత్వం లేఖ రాసిందన్నారు. రేపు అసెంబ్లీ బీసీ రిజర్వేషన్ బిల్లును ప్రవేశపెట్టబోతున్నాం. గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా కోదండరాం, అజారుద్దీన్ పేర్లను ఆమోదించామని తెలిపారు.సోమవారం పంట నష్టంపై ఉన్నతాధికారులతో సమావేశం నిర్వహిస్తామని.. భారీ వర్షాలతో నష్టపోయిన రైతులను ఆదుకుంటామని మంత్రి చెప్పారు. "రాష్ట్రంలో అకాల వర్షాల వల్ల భారీగా ఆస్తి నష్టం జరిగింది. దురదృష్టవశాత్తు పలువురు ప్రాణాలను కోల్పోయారు. వర్షాల వల్ల జరిగిన నష్టాల పై సోమవారం రిపోర్ట్ సిద్ధం చేస్తాం. సాయంత్రం సీఎం ఆధ్వర్యంలో సమీక్ష ఉంటుంది. గవర్నర్‌కు పంపిన బిల్లులను కలిపి రేపు అసెంబ్లీలో పెట్టాలని నిర్ణయం తీసుకున్నాం. నేషనల్ హైడ్రాలజీ టెక్నాలజీకి చెందిన యంత్ర పరికరాలను కొనుగోలుకు కేబినెట్ ఆమోదించింది" అని మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వెల్లడించారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. 42 శాతం బీసీలకు లోకల్ బాడీలో ఇవ్వాలని క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఇప్పటికే బిల్లు, ఆర్డినెన్సు ప్రెసిడెంట్ దగ్గరకు వెళ్ళి నాలుగు నెలలు అవుతుంది. లోకల్ బాడీలో 50 శాతం సీలింగ్ ఎత్తివేసేందుకు రేపు సభలో బిల్లు సవరణ చేస్తున్నాం. గతంలో 50 శాతం రిజర్వేషన్లు దాటొద్దు అంటూ సవరణ బిల్లు చేశారు" అని పొన్నం పేర్కొన్నారు.

# సురవరం సిద్ధాంతాలు ప్రజలకు అర్థమయ్యేలా చేస్తాం

అన్నట్టుగా కొందరు వ్యవహరిస్తున్నారు. అధికారంలో ఉంటాం కానీ, ప్రతిపక్షంగా ఉండలేమన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. ఐదేళ్లు కూడా ప్రతిపక్షంగా వ్యవహరించేందుకు కొందరు ఇష్టపడట్లేదు. కమ్యూనిస్టులు మాత్రం ఎన్నేళ్లు అయినా ప్రతిపక్షంలో ఉండేందుకు ఇష్టపడతారు. ప్రజల తరఫున మాట్లాడటం, పోరాడటం పెద్ద బాధ్యత. ప్రస్తుత రాజకీయాల్లో ప్రజల తరఫున పోరాడేందుకు నేతలు ముందుకు రావట్లేదు. సమస్యలపై పోరాడి.. ప్రజావ్యతిరేక ప్రభుత్వాలను దించడంలో కమ్యూనిస్టులు ముందున్నారు" అని సీఎం వ్యాఖ్యానించారు. సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అధ్యక్షతన జరిగిన సభలో సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, నారాయణ, మంత్రి జూపల్లి కృష్ణారావు, సీపీఎం నేత బీవీ రాఘవులు, తమ్మినేని వీరభద్రం, గుమ్మడి నర్సయ్య, ప్రొ.హరగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

రవీంద్రభారతిలో సురవరం సుధాకర్‌రెడ్డి సంస్మరణ సభ.. హాజరైన ప్రముఖులు

రవీంద్రభారతిలో సీపీఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మాజీ ఎంపీ సురవరం సుధాకర్‌రెడ్డి సంస్మరణ సభ నిర్వహించారు. సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అధ్యక్షతన ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా, సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యుడు బీవీ రాఘవులు, తమ్మినేని వీరభద్రం, సీపీఐ ఏపీ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ, ప్రొఫెసర్ హరగోపాల్, గుమ్మడి నర్సయ్య పాల్గొన్నారు.

సురవరం ఆదర్శప్రాయమైన జీవితాన్ని గడిపారు: విశ్రాంత సీజేఐ జస్టిస్ ఎన్వీ రమణ

కార్మికుల సమస్యల పరిష్కారం కోసం సురవరం సుధాకర్‌రెడ్డి పనిచేశారని విశ్రాంత సీజేఐ జస్టిస్ ఎన్వీ రమణ అన్నారు. వారి ఇబ్బందులపై పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సభ్యుడిగా నివేదికలు ఇచ్చారని గుర్తుచేశారు. జిల్లా, రాష్ట్ర స్థాయిలో విద్యార్థులతో కలిసి ఉద్యమాలు చేపట్టారని తెలిపారు. తనకు కూడా వామపక్ష భావజాలం పట్ల అభిమానం ఉందని పేర్కొన్నారు. సురవరం ఆదర్శప్రాయమైన జీవితాన్ని గడిపారని కొనియాడారు.

సురవరం సుధాకర్‌రెడ్డి జీవితం ఒక పాఠం: డి.రాజా

నిస్వార్థంగా ప్రజల కోసమే జీవించడం ఎలాగో సురవరం సుధాకర్‌రెడ్డి జీవితాన్ని చూస్తే అర్థమవుతుందని సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా అన్నారు. ప్రతి రాజకీయ నాయకుడికి ఆయన జీవితం ఒక పాఠంగా నిలుస్తుందని చెప్పారు. సురవరం పాటించిన సిద్ధాంతాలు సీపీఐ మాత్రమే కాదు.. అన్ని పార్టీల నేతలకు ఆదర్శవంతమన్నారు. భూస్వామ్య వ్యతిరేక పోరాటమే కాదు.. ప్రజల స్వేచ్ఛ కోసం పోరాటాలు చేయాలని ఆయన భావించారు.

సురవరం గొప్ప ప్రజాస్వామికవాది: బీవీ రాఘవులు

దశాబ్దానికిపైగా సురవరం, తాను కలిసి కమ్యూనిస్టు ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లినట్లు బీవీ రాఘవులు తెలిపారు. అనేక పోరాటాలు, ఉద్యమాల్లో కలిసి పని చేసినట్లు వివరించారు. సురవరం గొప్ప ప్రజాస్వామిక వాది అని కొనియాడారు. ఆయన లేని లోటు పూడ్చలేనిదని పేర్కొన్నారు. సురవరం సుధాకర్ రెడ్డి ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కమ్యూనిస్టులు ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

నిబద్ధతతో కూడిన రాజకీయాలు చేశారు: మహేశ్‌కుమార్ గౌడ్

తాను ఎన్ఎస్‌యూఐ నాయకుడిగా ఉన్నప్పుడు తొలిసారి సురవరం సుధాకర్‌రెడ్డిని కలిసినట్లు టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. ఇటీవల సీపీఐ రాష్ట్ర కార్యాలయం ప్రారంభోత్సవంలో మళ్లీ కలిసినట్లు చెప్పారు. కమ్యూనిజం ఎప్పుడూ సజీవంగా ఉంటుందన్నారు. సురవరం నిబద్ధతతో రాజకీయాలు నడిపారన్నారు. ఆయన జీవితం ఎంతో మందికి ఆదర్శమని పేర్కొన్నారు.

### ఉధృతంగా పవహిస్తున్న గోదావరి..
# బాసర ఆలయం వరకు వరద నీరు



ఆదిలాబాద్: నిర్మల్ జిల్లా బాసర వద్ద గోదావరి నది ఉధృతంగా ప్రవహిస్తోంది. రెండు రోజులుగా వరద పెరగడంతో గోదావరి నుంచి సరస్వతి ఆలయం వరకు ప్రధాన రహదారి జలమయమైంది. వరదనీరు వ్యాసమహర్షి ఆలయానికి, ఆలయ ఆవరణలోని తితిదే గృహాల వరకు చేరుకుంది. ఆలయం వద్ద దుకాణాలు, ప్రైవేటు లాడ్జిలు, సత్రాలన్నీ నీట మునిగాయి. గంగాదేవి, సూర్యేశ్వర శివాలయం, అక్షర కాలనీ, ఎస్‌బీఐ, యూనియన్ బ్యాంక్‌లు జలమయమయ్యాయి. అక్షర కాలనీలో చిక్కుకున్నవారిని ట్రాక్టర్ల సహాయంతో సురక్షిత ప్రాంతాలకు తరలించారు. స్థానిక నాగభూషణ్ విద్యాలయంలో 30 మంది విద్యార్థులు, ఆరుగురు టీచర్లు చిక్కుకున్నారు. వరద చుట్టుముట్టడంతో భవనం పై అంతస్తుకు వెళ్లి తలదాచుకున్నారు. వారిని బయటకు తీసుకొచ్చేందుకు వెళ్లి మరో 8 మంది కూడా వరదనీటిలో చిక్కుకున్నారు.

### తొక్కిసలాట బాధితులకు ఆర్సీబీ అండ..
## ఒక్కో కుటుంబానికి రూ. 25 లక్షల పరిహారం

ఢిల్లీ: ఐపీఎల్ 2025 టైటిల్ గెలిచిన సంబరాల్లో జరిగిన ఘోర విషాదంపై దాదాపు మూడు నెలల మౌనం తర్వాత రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) యాజమాన్యం ఎట్టకేలకు స్పందించింది. తీవ్ర విమర్శల నేపథ్యంలో తొక్కిసలాటలో ప్రాణాలు కోల్పోయిన 11 మంది అభిమానుల కుటుంబాలకు అండగా నిలుస్తున్నట్లు ప్రకటించింది. ఒక్కో కుటుంబానికి రూ. 25 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు శనివారం అధికారికంగా వెల్లడించింది. ఈ మేరకు 'ఆర్సీబీ కేర్స్' అనే కొత్త కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు సోషల్ మీడియాలో ఒక పోస్ట్ ద్వారా తెలిపింది. "జూన్ 4న మా హృదయాలు ముక్కలయ్యాయి. మా ఆర్సీబీ కుటుంబంలోని 11 మంది సభ్యులను కోల్పోయాం. వారి లేని లోటును ఏ సాయమూ పూడ్చలేదు. కానీ ఒక తొలి అడుగుగా, వారి కుటుంబాలకు రూ. 25 లక్షల చొప్పున అందిస్తున్నాం. ఇది కేవలం ఆర్థిక సాయం మాత్రమే కాదు. కరుణ, ఐక్యత, నిరంతర సంరక్షణకు ఇదొక వాగ్దానం" అని ఆర్సీబీ యాజమాన్యం పేర్కొంది. జూన్ 3న అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో పంజాబ్ కింగ్స్‌పై ఆర్సీబీ విజయం సాధించి తొలిసారి ఐపీఎల్ టైటిల్ కైవసం చేసుకుంది. అయితే, ఆ విజయం తెచ్చిన ఆనందం 24 గంటలు కూడా నిలవలేదు. జూన్ 4న బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వెలుపల ఏర్పాటు చేసిన విజయోత్సవ వేడుకల్లో తీవ్ర గందరగోళం చోటుచేసుకుంది. అభిమానులు భారీ సంఖ్యలో తరలిరావడంతో జరిగిన తొక్కిసలాటలో 11 మంది మరణించగా, 50 మందికి పైగా గాయపడ్డారు. ఈ విషాదం జరిగి 84 రోజులు గడిచిపోయినా ఆర్సీబీ యాజమాన్యం స్పందించకపోవడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తాయి. ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత, పలు ఫిర్యాదులు, అరెస్టుల తర్వాత ఇప్పుడు ఈ ఆర్థిక సాయం ప్రకటించడాన్ని చాలామంది ఆలస్యంగా జరిగిన నష్ట నివారణ చర్యగానే చూస్తున్నారు. ఈ దుర్ఘటనకు యాజమాన్యం భద్రతా లోపాలే కారణమని కర్ణాటక ప్రభుత్వం కూడా ఆరోపించింది. ఘటన జరిగిన వెంటనే ఒక చిన్న సంతాప సందేశం ఇచ్చి చేతులు దులుపుకున్న ఆర్సీబీ, ఇన్ని రోజులు మౌనంగా ఉండటం అభిమానులను తీవ్ర నిరాశకు గురిచేసింది. గాయపడిన వారికి కూడా తమవంతు మద్దతు అందిస్తామని ఫ్రాంచైజీ హామీ ఇచ్చింది.

### ముగ్గురు పిల్లలంటూ మహిళలపై
## భారం మోపొద్దు.. భాగవత్‌పై ఒవైసీ ఫైర్

హైదరాబాద్: ముగ్గురు పిల్లలను కనాలంటూ ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్ చేసిన వ్యాఖ్యలపై ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీ తీవ్రంగా స్పందించారు. ఈ సూచన భారతీయ మహిళలపై అనవసర భారం మోపడమేనని, ప్రజల వ్యక్తిగత జీవితాల గురించి మాట్లాడటానికి మీరెవరని భాగవత్‌ను ఆయన సూటిగా ప్రశ్నించారు. దారుసలాంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. కుటుంబంలో ముగ్గురు పిల్లలుంటే వారి మధ్య అనుబంధాలు బలపడతాయన్న మోహన్ భాగవత్ మాటల్లో ద్వంద్వార్థాలున్నాయని అసదుద్దీన్ ఆరోపించారు. "భారతీయ మహిళలపై ముగ్గురు పిల్లల భారాన్ని ఎందుకు మోపాలని చూస్తున్నారు?" అని ఆయన నిలదీశారు. ప్రధాని నరేంద్ర మోదీ పాలనలో దేశంలో ముస్లింలపై శత్రుత్వం స్థిరపడిపోయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్ఎస్ఎస్, దాని అనుబంధ సంస్థలు మైనారిటీలను లక్ష్యంగా చేసుకుని జనాభా పెరుగుదలపై నిరంతరం తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేస్తున్నాయని ఒవైసీ మండిపడ్డారు. వాస్తవాలు అందుకు పూర్తి భిన్నంగా ఉన్నాయని స్పష్టం చేశారు. 2011 జనాభా లెక్కలనే ఇందుకు ఉదాహరణగా చూపుతూ దేశ జనాభాలో హిందువులు 80 శాతం ఉండగా, ముస్లింలు కేవలం 14.23 శాతం మాత్రమే ఉన్నారని ఆయన గుర్తుచేశారు. ప్రజల వ్యక్తిగత, కుటుంబ జీవితాల్లో జోక్యం చేసుకునే హక్కు ఎవరికీ లేదని ఆయన తేల్చిచెప్పారు.

# పర్యాటకులకు చంద్రబాబు గుడ్ న్యూస్ వైజాగ్ తీరంలో డబుల్ డెక్కర్ సందడి..

విశాఖ: పర్యాటక కేంద్రమైన విశాఖపట్నంలో సందర్శకులకు సరికొత్త అనుభూతిని అందించేందుకు 'హాప్ ఆన్ హాప్ ఆఫ్' డబుల్ డెక్కర్ బస్సులు అందుబాటులోకి వచ్చాయి. బీచ్ రోడ్డులో ఏర్పాటు చేసిన ఈ రెండు బస్సులను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిన్న జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పర్యాటకులకు ఆయన ఓ శుభవార్త అందించారు. బస్సు టికెట్ ధరను అక్కడికక్కడే సగానికి తగ్గిస్తున్నట్లు ప్రకటించి అందరినీ ఆశ్చర్యపరిచారు. పర్యాటక శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో 24 గంటల పాటు ప్రయాణించేందుకు వీలుగా టికెట్ ధరను అధికారులు రూ. 500గా నిర్ణయించారు. ఈ విషయం తెలుసుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు వెంటనే స్పందిస్తూ పర్యాటకులపై భారం తగ్గించే ఉద్దేశంతో ధరను సగానికి తగ్గిస్తున్నట్లు వెల్లడించారు. మిగిలిన సగం మొత్తాన్ని ప్రభుత్వమే భరిస్తుందని స్పష్టం చేశారు. దీంతో పర్యాటకులు కేవలం రూ. 250తో రోజంతా డబుల్ డెక్కర్ బస్సులో ప్రయాణించవచ్చు. అనంతరం చంద్రబాబు మాట్లాడుతూ.. 'నారి' సర్వేలో మహిళలకు అత్యంత సురక్షిత నగరంగా విశాఖ ఎంపిక కావడం సంతోషకరమని అన్నారు. కార్యక్రమం ముగిసిన తర్వాత మంత్రులు కందుల దుర్గేష్, అనిత, డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి, ఎంపీ శ్రీభరత్, ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, వెలగపూడి రామకృష్ణబాబు, విష్ణుకుమార్ రాజు, కలెక్టర్ హరేంధిర ప్రసాద్‌తో కలిసి ఆయన బస్సులో పార్క్ హోటల్ వరకు ప్రయాణించారు. ప్రయాణంలో దారిపొడవునా ప్రజలకు చంద్రబాబు అభివాదం చేస్తూ కొందరిని తన పక్కన కూర్చోబెట్టుకుని ఆప్యాయంగా ముచ్చటించారు.

## జపాన్ ప్రధాని షిగెరు ఇషిబాతో కలిసి బుల్లెట్ ట్రైన్‌లో ప్రయాణించిన మోదీ

ఢిల్లీ: భారత ప్రధాని నరేంద్ర మోదీ తన జపాన్ పర్యటనలో భాగంగా శనివారం ఆ దేశ ప్రధాని షిగెరు ఇషిబాతో కలిసి ప్రఖ్యాత షింకన్‌సెన్ (బుల్లెట్ ట్రైన్)లో ప్రయాణించారు. ఇరువురు నేతలు సెండాయ్ నగరానికి చేరుకున్నారు. ఈ ప్రయాణానికి సంబంధించిన ఫొటోలను మోదీ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో పంచుకున్నారు. సెండాయ్‌కు చేరుకున్న మోదీకి అక్కడి ప్రవాస భారతీయులు, స్థానికులు "మోదీ-సాన్, స్వాగతం!" అంటూ నినాదాలు చేస్తూ ఘన స్వాగతం పలికారు. జపాన్‌తో సంబంధాలను కేవలం జాతీయ స్థాయిలోనే కాకుండా, ప్రాంతీయ స్థాయికి కూడా విస్తరించే లక్ష్యంతో ప్రధాని మోదీ కీలక అడుగులు వేశారు. పర్యటనలో భాగంగా ఆయన టోక్యోలోని 16 జపాన్ ప్రిఫెక్చర్ల (రాష్ట్రాలు) గవర్నర్లతో సమావేశమయ్యారు. భారత్-జపాన్ స్నేహంలో రాష్ట్రాలు, ప్రిఫెక్చర్ల మధ్య సహకారం ఒక ముఖ్యమైన స్తంభం వంటిదని ఈ సందర్భంగా మోదీ అన్నారు. దీని కోసం 15వ భారత్-జపాన్ శిఖరాగ్ర సదస్సులో భాగంగా "రాష్ట్ర-ప్రిఫెక్చర్ భాగస్వామ్య కార్యక్రమాన్ని" ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కొత్త కార్యక్రమం ద్వారా భారత రాష్ట్రాలు, జపాన్ ప్రిఫెక్చర్లు నేరుగా కలిసి పనిచేసేందుకు వీలు కలుగుతుంది. వాణిజ్యం, పెట్టుబడులు, నైపుణ్యాభివృద్ధి, స్టార్టప్‌లు, చిన్న, మధ్య తరహా పరిశ్రమలు వంటి రంగాల్లో కలిసి పనిచేయడానికి అపారమైన అవకాశాలు ఉన్నాయని ప్రధాని మోదీ వివరించారు. ముఖ్యంగా స్టార్టప్‌లు, టెక్నాలజీ, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వంటి ఆధునిక రంగాల్లో ఈ భాగస్వామ్యం ఇరు దేశాలకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ పర్యటనలో భాగంగా భారత్, జపాన్ మధ్య ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), డిజిటల్ పార్ట్‌నర్‌షిప్ 2.0 వంటి కీలక రంగాల్లోనూ అవగాహన ఒప్పందాలు కుదిరాయి. ఈ ఒప్పందాలు టెక్నాలజీ, వ్యాపార రంగాల్లో ఇరు దేశాల మధ్య సహకారాన్ని మరింత బలోపేతం చేయనున్నాయి.

### క్లాస్‌గా కనిపించే మాస్ లీడర్
# అంటూ కొనియాడిన సీఎం

మొదటి పేజి తరువాయి

ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ మాగంటి గోపీనాథ్‌తో తనకున్న వ్యక్తిగత అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. "రాజకీయంగా మా పార్టీలు వేరైనా, గోపీనాథ్ నాకు మంచి మిత్రుడు. ఆయన చూడటానికి చాలా క్లాస్‌గా కనిపించినా, జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి ఆయనో అసలైన మాస్ లీడర్" అని సీఎం కొనియాడారు. వరుసగా మూడుసార్లు ఎమ్మెల్యేగా గెలిచిన నేతగా ఆయనకు ప్రత్యేక గుర్తింపు ఉందని అన్నారు. ఆయన మరణం కుటుంబానికి తీరని లోటని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. గోపీనాథ్ రాజకీయ, సినీ ప్రస్థానాన్ని రేవంత్ రెడ్డి సభకు వివరించారు. విద్యార్థి దశ నుంచే చురుగ్గా ఉన్న ఆయన, 1983లో తెలుగుదేశం పార్టీతో రాజకీయాల్లోకి వచ్చారని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 1985 నుంచి 1992 వరకు తెలుగు యువత అధ్యక్షుడిగా, హుడా డైరెక్టర్‌గా, జిల్లా వినియోగదారుల ఫోరం సభ్యుడిగా పలు పదవులు చేపట్టారని గుర్తుచేశారు. ఎన్టీఆర్‌కు వీరాభిమాని అయిన మాగంటి, సినీ రంగంలో నిర్మాతగా కూడా రాణించారని పేర్కొన్నారు. 'పాతబస్తీ', 'రవన్న', 'భద్రాద్రి రాముడు', 'నా స్టైలే వేరు' వంటి నాలుగు చిత్రాలను ఆయన నిర్మించారని వెల్లడించారు. మరోవైపు శాసనమండలిలో మంత్రి శ్రీధర్ బాబు, మాజీ ఎమ్మెల్సీ మాగం రంగారెడ్డి మృతి పట్ల సంతాప తీర్మానాన్ని ప్రవేశపెట్టి నివాళులర్పించారు. అనంతరం అసెంబ్లీని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్, మండలిని చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి రేపటికి వాయిదా వేస్తున్నట్లు ప్రకటించారు.

### విభిన్న ప్రతిభావంతుల సమస్యలను
# కేబినెట్ లో చర్చిస్తాం

మొదటి పేజి తరువాయి

విశాఖలో విజువల్లీ ఛాలెంజ్డ్ యూత్ అసోసియేషన్ సభ్యులు ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌ను కలిసి తమ ఇబ్బందులను విన్నవించారు. ప్రభుత్వం జారీ చేసిన జీవో నంబర్ 2ను సవరించి, రోస్టర్ పాయింట్ 6ను జనరల్ కేటగిరీకి మార్చాలని కోరారు. ఈ మార్పు వల్ల, అర్హులైన అంధ పురుష అభ్యర్థులకు కూడా ఉద్యోగావకాశాల్లో మేలు జరుగుతుందని వారు వివరించారు. దీనితో పాటు, విభిన్న ప్రతిభావంతులకు వ్యక్తిగత రేషన్ కార్డులు మంజూరు చేస్తే ప్రభుత్వ సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతాయని విజ్ఞప్తి చేశారు. సామాజిక పింఛన్ల పంపిణీలో ఎదురవుతున్న సమస్యలను కూడా వారు పవన్ దృష్టికి తీసుకెళ్లారు. వారి సమస్యలను ఓపికగా విన్న పవన్, ఈ అంశాలన్నింటినీ కేబినెట్ సమావేశంలో ప్రస్తావించి, పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. అదేవిధంగా, విశాఖపట్నానికి చెందిన పలువురు ఆటో డ్రైవర్లు కూడా వినతి పత్రం సమర్పించారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న 'స్త్రీ శక్తి' పథకం వల్ల ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడంతో తమ ఆదాయం గణనీయంగా తగ్గిపోయిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన పవన్ కల్యాణ్, 'స్త్రీ శక్తి' పథకం అనేది సూపర్ సిక్స్ హామీలలో భాగమని, మహిళలకు ఆర్థికంగా అండగా నిలవాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని స్పష్టం చేశారు. అయితే, ఆటో డ్రైవర్లు ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలు పెంచుకునే అంశాన్ని, వారు ప్రస్తావించిన ఇతర సమస్యలను కూడా మంత్రివర్గం దృష్టికి తీసుకువెళతానని తెలిపారు.

# వెంకన్నపై భారం వేసి బుల్లెట్‌లా దూసుకెళతా

మొదటి పేజి తరువాయి

కృష్ణా నదికి జలహారతి ఇచ్చి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సభలో చంద్రబాబు మాట్లాడుతూ, "ఈ జలాలతో కుప్పానికి రెండేళ్ల ముందే కృష్ణా పుష్కరాలు వచ్చాయి. ఒకప్పుడు కరవు వస్తే పశువుల దాహం తీర్చడానికి రైళ్లలో నీళ్లు తెప్పించుకున్న దుస్థితి నుంచి, ఇవాళ 738 కిలోమీటర్ల దూరం నుంచి కృష్ణా జలాలను ఇక్కడికి తీసుకురాగలిగాం. ఇది తెలుగుదేశం ప్రభుత్వ ఘనత. మల్యాల నుంచి 27 లిఫ్ట్ ఇరిగేషన్ల ద్వారా నీటిని తరలించి అసాధ్యాన్ని సుసాధ్యం చేశాం. పలమనేరు, కుప్పం నియోజకవర్గాల్లోని 110 చెరువులను నింపే అవకాశం ఇప్పుడు కలిగింది" అని వివరించారు. రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించగలిగితే తన జన్మ సార్థకమవుతుందని ఆయన భావోద్వేగంగా అన్నారు. గత వైసీపీ ప్రభుత్వంపై చంద్రబాబు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. "2014-19 మధ్య కాలంలో రాయలసీమ ప్రాజెక్టుల కోసం మేము రూ.12,500 కోట్లు ఖర్చు చేస్తే, వైసీపీ ఐదేళ్ల పాలనలో కేవలం రూ.2 వేల కోట్లతో సరిపెట్టింది. వాళ్లు అసత్యాలు చెప్పడంలో దిట్టలు. గేట్లతో సెట్టింగ్‌లు చేసి నీళ్లు తెచ్చినట్లు నాటకాలాడటం తప్ప చేసిందేమీ లేదు. మేము కష్టపడి నీళ్లు తీసుకొస్తే ఇప్పుడు జీర్ణించుకోలేకపోతున్నారు" అని మండిపడ్డారు. మంచి పనులను అడ్డుకోవడమే పనిగా పెట్టుకున్న వైసీపీ ఒక విషవృక్షంగా మారిందని, దమ్ముంటే అభివృద్ధి, సంక్షేమంలో పోటీ పడాలని సవాల్ విసిరారు. భవిష్యత్ ప్రణాళికలను వివరిస్తూ, హంద్రీనీవా ఫేజ్-1, ఫేజ్-2 ప్రాజెక్టుల ద్వారా 6 లక్షల ఎకరాలకు సాగునీరు, 33 లక్షల మందికి తాగునీరు అందించడంతో పాటు పరిశ్రమలకు కూడా నీళ్లు ఇస్తామని తెలిపారు. "ఇప్పుడు కుప్పానికి నీళు వచ్చాయి. రాబోయే ఏడాది కాలంలోగా హంద్రీనీవా ద్వారా చిత్తూరుకు కూడా నీళ్లు ఇచ్చే బాధ్యత నేను తీసుకుంటున్నాను" అని హామీ ఇచ్చారు. పోలవరం-బనకచర్ల అనుసంధానం పూర్తి చేసి, వంశధార నుంచి పెన్నా నది వరకు నదులను అనుసంధానిస్తే రాష్ట్రంలో కరవు అనే మాటే వినిపించదని స్పష్టం చేశారు. నీళ్లు లేని పరిస్థితి వస్తేనే నీటి విలువ తెలుస్తుందని, భూమిని కూడా ఒక జలాశయంగా మార్చడం ఎంతో ముఖ్యమని ఆయన అభిప్రాయపడ్డారు. నదుల అనుసంధానం ప్రయోజనాలను తెలంగాణ నేతలు కూడా గ్రహించాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.

### గత ప్రభుత్వంలో లేని పీపీటీ సంప్రదాయం..
## ఇప్పుడెందుకు?: భట్టి విక్రమార్క

హైదరాబాద్: ప్రతిపక్షాలకు అసెంబ్లీలో పవర్ పాయింట్ ప్రజంటేషన్(పీపీటీ) ఇచ్చే సంప్రదాయం లేదని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. భారత రాష్ట్ర సమితి హయాంలో తాము పీపీటీకి అవకాశం ఇవ్వాలని లేఖ ఇచ్చినట్లు గుర్తుచేశారు. అప్పుడు తమకు ఎందుకు అవకాశం ఇవ్వలేదని ప్రశ్నించారు. అప్పుడు లేని సంప్రదాయం ఇప్పుడు ఎలా ఉంటుందన్నారు. ప్రభుత్వం రూ.6,500 కోట్ల వడ్డీ కట్టట్లేదనే భారత రాష్ట్ర సమితి వాదన సరికాదని పేర్కొన్నారు. మరి వడ్డీలు ఆ పార్టీ నేతలు కడుతున్నారా అని ప్రశ్నించారు. మరోవైపు శాసనసభలో కాళేశ్వరంపై పీపీటీకి అవకాశం ఇవ్వాలని భారత రాష్ట్ర సమితి నేతలు డిమాండ్ చేస్తున్నారు

# అన్ని దానాలో కెల్లా అన్నదానం మిన్న : కర్నాటి




ఖమ్మం, నేటి శుభోదయ ::: అన్ని దానాలో కెల్లా అన్నదానం మిన్న అని ఖమ్మం నగర పాలక సంస్థ బిఆర్ ఎస్ ఫ్లోర్ లీడర్ కర్నాటి కృష్ణ పేర్కొన్నారు. శనివారం ఖమ్మం నగరంలో గల 41 వ డివిజన్ చెరువు బజార్ నందు వినాయక చవితి పర్వదినం సందర్భంగా హనుమాన్ యూత్ శ్రీ గణేష్ ఉత్సవ కమిటీ వారి ఆధ్వర్యంలో సంపటి కోటేశ్వర రావు-నాగ రాణి దంపతులు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంకు ముఖ్యఅతిధిగా డివిజన్ కార్పొరేటర్ కర్నాటి కృష్ణ పాల్గొని అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ పెద్దలు చిన్ని,నవీన్, కమిటీ సభ్యులు పుల్లయ్య,శంకర్, రమేష్, శ్రీను, వెంకన్న, గణేష్,సాయి,వేమన్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచితంగా కంటి అద్దాలు, మందులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వ చీఫ్ విప్ శ్రీ జీ.వి. ఆంజనేయులు ప్రారంభించారు




నేటి శుభోదయ : వినుకొండ పట్టణంలోని గంగినేని కళ్యాణ మండపంలో శంకర కంటి ఆసుపత్రి, జిల్లా అంధత్వ నివారణ సంస్థ మరియు శివశక్తి లీలా అంజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ శిబిరంలో కంటి శుక్లాల శస్త్రచికిత్సలు చేయించుకున్న వారికి ఉచితంగా కంటి అద్దాలు, మందులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ప్రభుత్వ చీఫ్ విప్ శ్రీ జీ.వి. ఆంజనేయులు ప్రారంభించారు జీవి మాట్లాడుతూ, ఇలాంటి శిబిరాలు సమాజంలోని అట్టడుగు వర్గాల వారికి ఎంతో ఉపయోగపడతాయని, కంటి చూపు సమస్యలను ముందుగానే గుర్తించి చికిత్స అందించడం ద్వారా వారి జీవితాలలో వెలుగులు నింపవచ్చని అన్నారు. ఈ శిబిరంలో పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని కంటి అద్దాలు, మందులు అందుకున్నారు. జనసేన నాయకులు నిశంకర్ శ్రీనివాసరావు నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# జై గణేశా జై జై గణేశా

గణపతి బప్పా మోరియా

జై గణేష్ మహారాజ్ కి జై

వినాయక చవితి 25వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

వినాయకుని నిమజ్జన కార్యక్రమంలో పాల్గొనాలని కమిటీ సభ్యులకు పిలుపు




**(నేటి శుభోదయ):** పల్నాడు జిల్లా వినుకొండ నియోజకవర్గంలోని బొల్లాపల్లి మండలంలో గల సీతారాంపురం తండా గణేష్ నిమజ్జనం 31 వ తారీకు కమిటీ సభ్యులు నిర్ణయించడం జరిగింది ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమానికి పాల్గొనవలసిందిగా కమిటీ సభ్యులు ఆహ్వానిస్తున్నారు అదే రోజు మహా అన్నదాన కార్యక్రమం కూడా జరుగును కనుక భక్తులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొని స్వామివారి అన్న ప్రసాదాలు స్వీకరించగలరని కమిటీ సభ్యులు కోరుతున్నారు ప్రతి ఒక్కరూ స్వామివారి నీమర్జన కార్యక్రమానికి తరలిరావాలని కోరుతున్నారు గణేష్ ఉత్సవాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా సీతారాంపురం తండా గణేష్ ఉత్సవ కమిటీ కోరుతున్నారు

# అభ్యంతరాలు ఉంటే తెలియజేయండి

ఎంపీడీవో జీవీఎస్ నారాయణ.



ఏన్కూరు ,నేటి శుభోదయం:: రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల దృష్ట్యా ఓటర్ల జాబితాలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే లిఖితపూర్వకంగా తెలియజేయాలని ఏన్కూరు మండల ఎంపీడీవో జీవీఎస్ నారాయణ వివిధ రాజకీయ పార్టీల నాయకులను కోరారు. శనివారం ఎంపీడీవో కార్యాలయంలో రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు వివిధ పార్టీ నాయకులతో అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... వివిధ గ్రామ పంచాయతీలలో ముసాయిదా ఓటరు జాబితా పచురించడం జరుగుతుందని తెలిపారు. మూడు రోజులపాటు ఓటర్ల జాబితా పై ఏమైనా అభ్యంతరాలు ఉంటే మండల కార్యాలయంలో తెలియజేయాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో మౌలిక వసతులు వాటి సమస్యలను పరిష్కరిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయం సూపరిండెంట్ కృష్ణ, అన్నపూర్ణ,వివిధ రాజకీయ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## బాలాపూర్ మహా గణనాథుని సేవలో... చిక్కిరి శ్రీకాంత్

జర్నలిస్టు చిక్కిరి శ్రీకాంత్ ఆధ్వర్యంలో.. ఆలయ కమిటీ అధ్యక్షుడికి సన్మానం




( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 30:) : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ గ్రామంలోని ప్రపంచ ప్రసిద్ధిగాంచిన మహా గణనాథుని... సీనియర్ జర్నలిస్టు చిక్కిరి శ్రీకాంత్ ఆధ్వర్యంలో.... జర్నలిస్టులతో పాటు కలిసి.. బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు.. కళ్లెం నిరంజన్ రెడ్డి కి శాలువాతో సన్మానించడం జరిగింది అనంతరం చిక్కిరి శ్రీకాంత్ మాట్లాడుతూ... ఆ మహా గణనాథుని ఆశీస్సులు రాష్ట్ర ప్రజలపై మరియు దేశ ప్రజలందరిపై ఉండాలని రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో.. ఉండాలని తెలియజేశారు ఈ యొక్క కార్యక్రమంలో... ప్రజా తీర్పు.. జర్నలిస్ట్ వై యాదగిరి. హైదరాబాద్ ఎస్టేట్ జర్నలిస్ట్ మహేష్ గౌడ్ తదితరులు ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# ప్రభుత్వ హాస్టల్ బాలికల కు వైద్య పరీక్షలు



గోకవరం నేటి శుభోదయ: గోకవరం మండలం కామరాజుపేట-2 గ్రామము నందు గల ప్రభుత్వ బాలికల హాస్టల్ నందు డా. నిఖిత ఆధ్వర్యంలో హాస్టల్ సందర్శన జరిగింది. ఈ కార్యక్రమం లో బాలికలకు మెడికల్ క్యాంపు నిర్వహించి వివిధ అనారోగ్య సమస్యలు పట్ల అవగాహన కల్పించారు. బాలికలకు రక్తహీనత కలుగ కుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు పోషకాహారం వాటి విలువలు గురించి తెలియ పరిచారు. ఈ సందర్భంగా రక్త హీనత బారిన పడకుండా ఉండుటకు "మురింగా"(మునగాకు పౌడర్ )ను పంచిపెట్టారు. దీనిని ప్రతీరోజు ఆహారంలో తీసుకొనుటవలన బాలికలు రక్త హీనత బారినపడకుండా ఉంటారని విధిగా వాడాలని తెలిపారు. ఈ కార్యక్రమం గోకవరం నందు గల ఎస్.టి.పోస్ట్ మెట్రిక్ గర్ల్స్ హాస్టల్ నందు కూడా జరుగునని తెలిపారు. ఈ కార్యక్రమం లో వార్డెన్ జ్యోతి , ఎమ్. ఎలా. హెచ్. పి. వినోలియా, ఏ.ఎన్.ఎమ్. కె. వరలక్ష్మి, ఆశాలు పాల్గొన్నారు



# విఘ్నాలు తొలగాలి - అభివృద్ధి జరగాలి: కేఎల్ఆర్

మహేశ్వరం నియోజకవర్గం లో శ్రీ గణపతి మహారాజ్ కు పూజలు



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 30:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పిచ్చన్న గారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ...రాష్ట్రంలో విస్తారంగా కురుస్తున్న వర్షాలకు ప్రజలు, రైతులు పడుతున్న ఇబ్బందులు తొలగాలని మహా గణపతిని వేడుకున్నారు మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. ఇవాళ మండలంలో పలు వినాయక మండపాలను దర్శించుకున్నారు. వరుణదేవుడు కరుణించాలని... రైతన్నలు, తెలుగు ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని లక్ష్మారెడ్డి ఆకాంక్షించారు. పూజక్రతువులో వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి... మండప నిర్వాహకులు కేఎల్ఆర్ ను ఘనంగా సన్మానించారు. ఈ యొక్క కార్యక్రమంలో, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు-టిపిసిసి మెంబర్ దేప భాస్కర్ రెడ్డి - మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఏ, మోహన్ రెడ్డి మరియు మహేశ్వరం నియోజకవర్గం మార్కెట్ కమిటీ చైర్మన్ కృష్ణ నాయక్,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చాకలి యాదయ్య,మహేశ్వరం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకిశ్వర్ ముదిరాజ్,ఆవుల యాదయ్య,మహేశ్వరం మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లూరి రాజు,అల్లె కుమార్ మహేశ్వరం శివగంగ టెంపుల్ చైర్మన్ జిల్లా నాయకులు, మహేశ్వరం మండలం కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు ఎర్ర నవీన్ కుమార్ ,మాజీ జెడ్పీటీసీలు, మాజీ ఎంపీటీసీలు , మండల నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యుఐ నాయకులు, తదితరులు పాల్గొన్నారు...

## వైఎస్ఆర్ పార్టీ స్టేట్ అధికార ప్రతినిధి గా గుల్లా ఏడుకొండలు..



గోకవరం నేటి శుభోదయ: తూర్పుగోదావరి జిల్లా గోకవరం మాజీ జడ్పీటీసీ, న్యాయవాది అయిన గుల్లాఏడుకొండలు వైఎస్ఆర్సీపీ స్టేట్ ఎస్సీ.సెల్ అధికార ప్రతినిధి గా నియమితుల య్యారు. ఇటీవల వైఎస్ఆర్సీపీ కేంద్ర కార్యాలయం నుండి అధికార ప్రకటన విడుదల చేసినారు. గతం లో గుళ్ళా ఏడుకొండలు పార్టీపరంగా అనేక పదవులు పొందినప్పటికీ కాంగ్రెస్ పార్టీలో ఉన్నప్పుడు కూడా పీసీసీ అధికార ప్రతినిధిగా పనిచేసిన ఏడుకొండలు వైఎస్ఆర్సీపీ లొ కూడా అధికార ప్రతినిధిగా నియమితులు కావడం ఆయనకు ఒక గుర్తింపు గా చెప్పవచ్చు. ఆయన గతం లో ప్రజలచేత ఎన్నుకోబడిన సర్పంచ్,ఎంపీటీసీ,జడ్పీటీసీ అనేక పదవులు నిర్వహించారు . న్యాయవాదిగా గుర్తింపు పొందిన ఏడుకొండలు ఈ వైఎస్ఆర్సీపీ అధికార ప్రతినిధి భాధ్యత రావడం పట్ల కార్యకర్తలు హర్షం వ్యక్తం చేసారు.

## బాలాపూర్ మహా గణనాథుని సేవలో... కేంద్ర మంత్రి ప్రహ్లాద జోషి

బాలాపూర్ మహా గణనాథుడి సేవలో కేంద్ర మంత్రి ప్రహ్లాద జోషి ,

తెలంగాణ బిజెపి చీఫ్ ఎన్ రామచందర్ రావు మరియు శ్రీరాములు అందెల




( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 30:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ గ్రామం లోని ప్రపంచ ప్రసిద్ధిగాంచిన మహా గణనాథుడిని ఈరోజు కేంద్ర మంత్రి ప్రహ్లాద జోషి తెలంగాణ బిజెపి అధ్యక్షులు ఎన్ రామచందర్ రావు భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి ప్రధాన కార్యదర్శి రావినూతల శశిధర్ మరియు రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు తో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాలాపూర్ గణేష్ ఉత్సవ సమితి అధ్యక్షులు కళ్లెం నిరంజన్ రెడ్డి ఉత్సవ సమితి సభ్యులతో కలిసి ని ఘనంగా సత్కరించి బొజ్జ గణపయ్య మహా ప్రసాదాన్ని అందజేశారు. అనంతరం ప్రహ్లాద్ జోషి మాట్లాడుతూ ఆ మహా గణనాథుడి ఆశీస్సులు దేశ ప్రజలందరిపై ఉండాలని, ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి మరింత శక్తిని ప్రసాదించాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి తూళ్ల వీరేందర్ గౌడ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కోలన్ శంకర్ రెడ్డి, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి కార్యదర్శి ఆలే భాస్కర్, యువ మోర్చా జాతీయ నాయకులు బద్దం మహిపాల్ రెడ్డి, భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి నాయకులు, బడంగ్ పెట్ కార్పొరేషన్, మీర్ పేట్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు మరియు హిందూ సంఘాల నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## రామలక్ష్మి కి అభినందనలు తెలిపిన సహచర వైద్యులు



గోకవరం నేటి శుభోదయ: గోకవరం:- గోకవరం ప్రభుత్వ ఆసుపత్రి నందు నిరంతరం రోగులకు సేవచేస్తున్న సేవా మూర్తి ప్రభుత్వ ఆసుపత్రి ప్రధాన వైద్యురాలు రామలక్ష్మి సేవలను గుర్తించి మదర్ థెరిసా పుట్టినరోజు సందర్భంగా డాక్టర్ రామలక్ష్మి కి మదర్ థెరిసా ఉత్తమ సేవ అవార్డు తో విజయవాడలో హనుమంతరాయ గ్రంథాలయంలో మాజీ మంత్రి మాజీ మహిళా చైర్పర్సన్ నన్నపనేని రాజకుమారి చేతులు మీదుగా డాక్టర్ రామలక్ష్మి పౌర సన్మానాన్ని అందుకున్న సందర్భంగా డాక్టర్ రామలక్ష్మికి గోకవరం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు గంగాధర్,దివ్య స్రవంతి, ఝాన్సీ రాణి,లలిత శుభాకాంక్షలు తెలియజేశారు.

# కూటమి ప్రభుత్వ ఆశయాలకు గుంటూరు లలిత సూపర్ స్పెషాలిటీ హాస్పటల్ తూట్లుపొడుస్తున్న పరిస్థితి నెలకొంది...




నేటి శుభోదయ బ్యూరో గుంటూరు: డబ్బు లేక వైద్యం అందక ఏ ఒక్క మనిషి చనిపోకూడదన్న ఉద్దేశంతో రాష్ట్రం ఆర్థికంగా ఎంత కష్టాల్లో ఉన్న ఎన్టీఆర్ వైద్య సేవను ముఖ్యమంత్రి చంద్రబాబు అమలుపరుస్తూన్నరూ అయితే ఎన్టీఆర్ వైద్య సేవలు ద్వారా ఎమర్జెన్సీవైద్య సేవలు చేయాలని ప్రభుత్వ నిబంధనలు ఉన్న గుంటూరు లలిత సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్.లో మాత్రం ఎన్టీఆర్ వైద్య సేవలు అమలు కావట్లేదని పేద కుటుంబాలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి లలితా హాస్పటల్లో ఎన్టీఆర్ వైద్య సేవలు పథకం కొనసాగుతున్న ఎమర్జెన్సీకి వర్తించదంటున్న ఆస్పటల్ డాక్టర్స్.. గుండె నొప్పితో ఎమర్జెన్సీగా వచ్చిన పేషెంట్లను ఆరోగ్యశ్రీ వర్తించదని లలిత సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ యాజమాన్యం లక్షలకు లక్షల దండుకుంటున్నదని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. మా హాస్పిటల్ లో ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా వైద్యం అని ప్రచారం చేస్తున్న హాస్పటల్.. ఈ ప్రచారంతో ఎన్టీఆర్ వైద్య సేవ ఉందని పేదలు ఎమర్జెన్సీగా రోగిని లలిత హాస్పిటల్ కి తీసుకు వస్తే ఎన్టీఆర్ వైద్య సేవ వర్తించదని భారీగా డబ్బులు గుంజుతు ఈ దందాకి పాల్పడుతున్న లలితా హాస్పటల్.... ఇదే కోవలో గుంటూరులో మరికొన్ని ప్రైవేటు హాస్పటల్స్ దందా..... లలిత సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్లో ఠాగూర్ సినిమాలోని సన్నివేశాలను తలపిస్తున్న వైనం.. ఆగస్టు 23 న ఉదయం 10 గంటలకు లలిత హాస్పిటల్ కు గుండె నొప్పితో వచ్చిన రేపల్లె కి చెందిన రెడ్డి రమేష్ బాబు.. రేపల్లెలోనే ఒక ప్రైవేట్ హాస్పిటల్లో ఎమర్జెన్సీకి ఇంజక్షన్ చేయుంచుకొని గుంటూరు లలిత హాస్పిటల్ కి వచ్చిన పేషెంట్... హాస్పటల్ కి రాంగానే సీరియస్ పేషంట్ వెంటనే అడ్మిట్ చేయాలని. రెండు స్టంటులు దాకా పడే అవకాశం ఉందని చెప్పిన లలిత హాస్పిటల్ డాక్టర్స్.... పేషెంట్ అయినా రెడ్డి రమేష్ బాబు ఎన్టీఆర్ వైద్య సేవ కి అర్హుడు... మాకు ఎన్టీఆర్ వైద్య సేవ కార్డు ఉంది ఆరోగ్యశ్రీ మీద చేయవలెనని కోరిన రోగి బంధువులు.. ఎమర్జెన్సీకి ఎన్టీఆర్ వైద్య సేవ వర్తించదు డబ్బులు కట్టి చేయించుకోవాలని చెప్పిన లలితా హాస్పటల్ డాక్టర్స్...

# మహిళలకు ఉపాధి రైతుకు భరోసా




వైరా, నేటి శుభోదయ ::: మహిళలు తమ సొంతంగా తామే సంపాదించుకొనే విధంగా వసతులు కల్పించినట్లయితే ఆర్థికంగా ఎదుగుతారని అవి వారి కుటుంబ పోషణకు, కుటుంబ అవసరాలకు ఉపయోగపడతాయని పర్పుల్ డిఎన్ఏ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు చిత్తలూరు శ్రీనివాసరావు అన్నారు. స్థానికంగా జరిగిన కార్యక్రమంలో వైరా కు చెందిన ముగ్గురు మహిళలకు మూడు కుట్టుమిషన్లు వీధి వ్యాపారం చేసుకునే వైరాకు చెందిన మహిళకు తోపుడు బండి వ్యవసాయ పనులకు ఉపయోగపడే విధంగా లక్ష్మీపురం కు చెందిన బీద రైతుకు పవర్ స్ప్రేయర్ ను అందిస్తూ కష్టపడి పని చేసుకోవాలని తద్వారా మంచి భవిష్యత్తు నిర్మించుకోవచ్చు అని ఆయన అన్నారు. పర్పుల్ డిఎన్ఏ ఉపాధ్యక్షులు చౌడవరపు బద్రి నారాయణ కార్యదర్శి కవిత రాణి మాట్లాడుతూ యువతకు అవకాశాలు కల్పించాలి అనే ఉద్దేశంతో ఈ సంస్థను ఏర్పాటు చేశారని విదేశాల్లో ఉన్నప్పటికిని స్వదేశంలో వారికి తన వంతు సహాయ సహకారల అందించాలని భవిష్యత్తుకు బంగారు బాట వేయాలని గత 15 సంవత్సరాలుగా ఈ కార్యక్రమాలు చేస్తున్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ పెనుగొండ ఉపేంద్రరావు, డిఎన్ఏ సొసైటీ సభ్యులు మిట్టపల్లి భాస్కర్, బాబురావు, పాల్వాయి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.







# క్రీడలు మానసిక ఉల్లాసం తో పాటు శారీరక దృఢత్వానికి దోహదపడతాయి

వైరా ఎస్సై పుష్పాల రామారావు, డాక్టర్ కాపా మురళీకృష్ణ

ఉత్తమ ప్రతిభ క్రీడాకారులకు బహుమతులు



వైరా, నేటి శుభోదయ ::: క్రీడలు మానసిక ఉల్లాసం తో పాటు శారీరక దృఢత్వానికి దోహదపడతాయని వైరా ఎస్సై పుష్పాల రామారావు, ప్రముఖ వైద్యులు కాపా మురళీకృష్ణ పేర్కొన్నారు. జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని వైరాలోని ఇండోర్ స్టేడియంలో కోచ్ షేక్ అంజిత్ పాషా ఆధ్వర్యంలో నిర్వహించిన షటిల్ బ్యాట్మెంటన్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు శనివారం బహుమతులు ప్రధానోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి వైరా ఎస్సై పుష్పాల రామారావు, ప్రముఖ వైద్యులు కాపా మురళీకృష్ణ ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడుతూ క్రీడలతో పాటు ప్రతి విద్యార్థి విద్యపై కూడా పట్టు సాధించాలని, అప్పుడే ఉన్నత శిఖరాల అధిరోహణకు మరింత దోహద పడేందుకు కారణం అవుతాయన్నారు. అనంతరం క్రీడాకారులైన బాల బాలికలకు ముఖ్య అతిధుల చేతుల మీదుగా మెడల్స్ ను అందజేశారు. దాదాపు 40 మంది క్రీడాకారులు ఈ పోటీల్లో పాల్గొని క్రీడా ప్రతిభను కనబరిచిన బహుమతులను కైవసం చేసుకున్నారు. యోచన్ శ్రియాన్ అనే ఎనిమిదేళ్ల విద్యార్థి సెటిల్ టోర్నమెంట్లో అత్యుత్తమంగా ప్రతిభ కనబరిచినట్లు కోచ్ తెలిపారు. శనివారం నిర్వహించిన షటిల్ డబుల్స్ టోర్నమెంట్ పోటీల్లో బొర్రా రాజశేఖర్, సుందర్ రావు లు మొదటి బహుమతి సాధించారు. ఉత్తమ క్రీడాకారులను వైరా ఎస్సై పుష్పాల రామారావు కాపా మురళీకృష్ణ అభినందించారు. ఈ కార్యక్రమంలో నీ తోడు వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షులు నందిగామ మనోహర్, కోచ్ షేక్ అంజిత్ పాషా, కట్ల ప్రియాంత్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ చైతన్య పాఠశాలలో గ్రాండ్ పేరెంట్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి

ఆ పాఠశాల ఏజీఎం వీర రెహమాన్.




ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి ఆగస్టు 30: యాచారం మండల కేంద్రంలో శనివారం గ్రాండ్ పేరెంట్స్ డే సందర్భంగా ఏజీఎం వీర రెహమాన్ మాట్లాడుతూ, నానమ్మ,తాతయ్య, అమ్మమ్మల ప్రాధాన్యతను ఎప్పటికీ మర్చిపోవద్దని,అదేవిధంగా వారి యొక్క ఆలన పాలనను మనమే చూసుకోవాలని అన్నారు. మన జన్మకు వీరే ముఖ్య కారణమని, వీరు లేకపోతే మన అమ్మ,నాన్నలు లేరని, వీళ్లు ఉన్నందువలన మనము జన్మించామని విద్యార్థులకు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రైమరీ ఇన్చార్జి టీచర్లు విద్యార్థిని,విద్యార్థులతల్లిదండ్రులు ఉపాధ్యాయ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## వైరా సోసైటి కి యూరియా సరఫరా లేక 15 రోజులు

తక్షణమే యూరియా అందించాలి రైతులు ఆందోళన : తెలంగాణ రైతు సంఘం నేతలు



వైరా, నేటి శుభోదయ ::: వైరా విశాల పరపతి సంఘం కు యూరియా సరఫరా లేక 15 రోజులు అవుతుంది అని వెంటనే రైతులకు అవసరమైన యూరియా సకాలంలో అందించాలి అని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు,పట్టణ కార్యదర్శి చింత నిప్పు చలపతిరావు డిమాండ్ చేశారు. యూరియా రైతులకు వెంటనే సరఫరా చేయాలి అని కోరుతూ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రైతులు నిరసన వ్యక్తం చేశారు. వైరా మండల వ్యవసాయ అధికారి మాయన్ మంజు ఖాన్, సొసైటీ సిఈఓ కి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు, పట్టణ కార్యదర్శి చింత నిప్పు చలపతిరావు మాట్లాడుతూ వైరా రిజర్వాయర్ ఆయకట్టు పరిధిలో 18000 ఎకరాల విస్తీర్ణంలో వరి సాగు అయిందని , పది వేల ఎకరాల్లో పత్తి పంట ఉందని పత్తి కాపు దశలో ఉండటం మరియు వరి పొలాలకు కలుపు మందులు వినియోగం వల్ల ఎర్రబారింది అని ఈ సమయం లో యూరియా వినియోగం ఎక్కువ ఉంటుందని రైతులకు అవసరమైన మేరకు యూరియా సరఫరా చేయాలి అని డిమాండ్ చేశారు. వైరా మండలం లో రైతులకు అవసరమైన యూరియా సకాలంలో సరఫరా చేయకపోతే రైతులను సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన చేస్తాం అని అన్నారు .ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం పట్టణ అధ్యక్షులు మల్లెంపాటి రామారావు, తోట నాగేశ్వరరావు,పైడిపల్లి సాంబశివరావు, బెజవాడ వీరభద్రం సంక్రాంతి నర్సయ్య, హరి వెంకటేశ్వరరావు, కొండూరు సత్యనారాయణ,కామినేని రవి, అమరనేని వెంకటేశ్వరరావు, వెంపటి రాజా, పల్లె బోయిన కృష్ణ, అమరనేని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సాంప్రదాయ బద్ధంగా వినాయక విగ్రహ ఊరేగింపు నిమజ్జన కార్యక్రమాలు నిర్వహించండి..

గుంటూరు జిల్లా ఎస్పీ సతీష్ కుమార్



నేటి శుభోదయ బ్యూరో గుంటూరు: జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఆకస్మిక పర్యటన చేసి వినాయక విగ్రహాల వద్ద పోలీస్ బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించి, పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి, ఉత్సవ కమిటీ సభ్యులకు పలు సూచనలు చేసిన ఎస్పీ .. గుంటూరు జిల్లా,చేబ్రోలు పోలీస్ స్టేషన్ పరిధిలోని గుండవరం, గొడవర్రు గ్రామాలను సందర్శించి, స్థానికులతో సంభాషించి, వినాయక ఉత్సవాల నిర్వహణ కోసం వారు చేస్తున్న ఏర్పాట్ల గురించి తెలుసుకుని, ఉత్సవాలు మరియు ఊరేగింపులను ప్రశాంత వాతావరణంలో మన సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడే విధంగా నిర్వహించాలని, ఎక్కడా ఎటువంటి భేషజాలకు తావు లేకుండా చూడాలని స్థానికులకు ఎస్పీ సూచించారు.. ఉత్సవ విగ్రహాల ఊరేగింపులు, నిమజ్జనాలు తేదీలు, సమయాలు, మార్గాలు, సంస్కృతిక కార్యక్రమాల వివరాలు మొదలగు వాటి సమాచారాన్ని ముందస్తుగా స్థానిక పోలీస్ వారికి తప్పనిసరిగా అందచేసి, పోలీస్ వారికి సహకరించాలని ఆయన సూచించారు...

## పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి

దోమల నియంత్రణకు రెగ్యులర్ గా ఫాగింగ్ చేయాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష - అదనపు కలెక్టర్ అరుణ శ్రీ



మంథని /రామగుండం ఆగస్టు- 30 (నేటిశుభోదయ): నగరంలో పారిశుధ్య నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ



హర్ష అన్నారు.శనివారం రామగుండం మున్సిపల్ కార్యాలయంలో కార్పొరేషన్ పని తీరు పై రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.... నగరంలో పారిశుధ్య నిర్వహణ పటిష్టంగా చేపట్టాలని అన్నారు. రోడ్ల పై చెత్త ఉండకుండా ఎప్పటికప్పుడు శుభ్రం



చేసుకోవాలని, చెత్త సేకరణ సరైన షెడ్యూల్ ప్రకారం జరగాలని అన్నారు. దోమల నియంత్రణ కోసం ప్రతి రోజు రామగుండం నగరంలో ఫాగింగ్ తప్పనిసరిగా చేయాలని, జనసంచారం అధికంగా ఉండే ప్రాంతాలలో ఎక్కువ సార్లు ఫాగింగ్ చేయాలని అన్నారు.నగరంలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. నగరంలో అవసరమైన చోట రోడ్డు విస్తరణ పనులు చేపట్టాలని, దీనికి సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేసి అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు.అనంతరం రాజ్య లక్ష్మి కాలనీలోని హాస్టల్స్ ను, ఓల్డ్ పంప్ హౌస్ రోడ్ ఏరియా లను పరిశీలించిన కలెక్టర్ వరదల వల్ల ఎటువంటి నష్టం జరగకుండా చూడాలని అన్నారు.అదేవిదంగా కలెక్టర్ 5 ఇంక్లైన్ కాలనీలోని అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి ఓపి, ఫార్మసీ, పరిశీలించి ఫీవర్ కేసులకు శాంపిల్స్ రోజు ఎన్ని సేకరిస్తున్నారని, టీబి సర్వే ఎలా జరుగుతుంది, తదితర వాటిపై ఆరా తీశారు. జ్వరంతో బాధపడే వారికి అవసరమైన సీజనల్ వ్యాధుల నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఈఈ మున్సిపల్ రామన్, టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ నవీన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## యూరియా సరఫరా చేసి ప్రభుత్వం రైతులను ఆదుకోవాలి

మేడిపల్లి సహకార సంఘం డైరెక్టర్ మక్కపల్లి స్వరూప.



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి ఆగస్టు 30: యాచారం మండల కేంద్రంలోనిది ప్రభుత్వం రైతులకు సరిపడా యూరియా సరఫరా చేసి అదుకోవాలని మేడిపల్లి సహకారసంఘం డైరెక్టర్ మక్కపల్లి స్వరూప శ్రీనివాస్ అన్నారు. శనివారం యాచారం మండల కేంద్రంలో అమే విలేకరులతో మాట్లాడుతూ యూరియా కోసం రైతులు రోజు సహకార సంఘం కార్యాలయం చుట్టు తిరిగుతున్నారని అన్నారు. వచ్చిన యూరియా గంటలోపె అయి పోతుందన్నారు. యూరియా కోసం వచ్చిన రైతులు గత్యతరం లేక వేనుదిరిగి పోతున్నారని పెర్కోన్నారు. రైతులందరికి సరిపడా యూరియాను సరఫరా చేయాలన్నారు. రైతులు లక్షల రూపాయల పెట్టుబడులు పెట్టి పత్తి, వరి తదితర వంటలను వేశారు. సిజన్లో యూరియా వేయక పోతే రైతు నష్టపోయే అవకాశం ఉంది దీనిని అర్థం చేసుకోని ప్రభుత్వం రైతులకు సరివడా యూరియాను సరఫరా చేయాలన్నారు. కోరత లేకుండా చూడాల్సిన భాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా పోలీసుల సహాయంతో వీర్యాన్ని పంపిణీ చేయాల్సిన పరిస్థితి నెలకొన్నారు. ప్రభుత్వం రైతులకు న్యాయం చేయడంలో విఫలమైందనే విమర్శలు వినవస్తున్నాయి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సకాలంలో యూ రియా సరఫరా చేయడంలో. విఫలమయ్యారని ఆమె విమర్శించారు.

# నిజం నిద్ర లేచే లోపు లోకాన్ని చుట్టి వస్తున్న అబద్ధం

## దుష్ట పాలనపై సెల్ ఫోన్ ఆయుధంగా సోషల్ మీడియా యుద్ధం

ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి



నేటి శుభోదయ బ్యూరో గుంటూరు : కూటమి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు కళ్ళకు కట్టినట్లు వివరించడంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా విభాగం మరింత క్రియాశీలక పాత్ర పోషించాలని శాసనమండలి సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి పిలుపునిచ్చారు. "నిజం నిద్ర లేచే లోపు అబద్ధం లోకాన్ని చుట్టివస్తున్న గడ్డు కాలం! సంక్షేమాన్ని అటకెక్కించి రాష్ట్రాన్ని పూర్తిగా సంక్షోభంలోకి నెట్టేందుకు కూటమి ప్రభుత్వం శతవిధాలా కుట్రలు పన్నుతున్న కలికాలం!!" ఈ నేపథ్యంలో నిజాన్ని బతికించడం కోసం.. రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం.. దుష్ట పాలన అంతానికై నిస్వార్థంగా తమ సెల్ ఫోనునే ఆయుధంగా మలచుకుని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా సాగిస్తున్న యుద్ధం అనిర్వచనీయమని ఆయన అభినందించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గుంటూరు పశ్చిమ నియోజకవర్గ సోషల్ మీడియా విభాగం అధ్యక్షుడిగా నియమితులైన రమేష్ సాహు శనివారం ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డిని బృందావన్ గార్డెన్స్‌లోని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి సోషల్ మీడియా విభాగం వెన్నెముక వంటిదని వ్యాఖ్యానించారు. ఎన్ని కష్టాలు పడినా.. మరెన్ని కేసులు పెట్టినా.. మొక్కవోని ధైర్యంతో ముందుకు సాగుతున్న నిజమైన జగనన్న వారియర్స్ సోషల్ మీడియా సైన్యమని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుత రోజుల్లో సోషల్ మీడియా ప్రభావం విపరీతంగా పెరిగిందని లేళ్ళ అప్పిరెడ్డి పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం తన అనుకూల మీడియా ద్వారా అవాస్తవాలను అత్యంత వేగంగా ప్రచారం చేస్తున్న తరుణంలో.. దాన్ని సమర్థవంతంగా తిప్పి కొట్టేందుకు మనకున్న ఏకైక సాధనం సోషల్ మీడియా అని ఆయన అభిప్రాయపడ్డారు. సోషల్ మీడియా ద్వారా ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడంతో పాటు, జగన్ హయాంలో విద్య, వైద్యం, మహిళా సాధికారత, పెట్టుబడులు, పరిశ్రమలు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, రైతు భరోసా కేంద్రాలు, అన్నిటినీ మించిన సచివాలయాల వ్యవస్థతో రాష్ట్రం ఎంతో సర్వతోముఖాభివృద్ధి సాధించిన వాస్తవాన్ని కూడా ప్రజలకు గుర్తు చేయాలని ఆయన కోరారు. తద్వారా పార్టీని మరింతగా ప్రజలకు చేరువ చేయడంలో సోషల్ మీడియా ప్రతినిధులు క్రియాశీలక పాత్ర పోషించాలని ఆయన సూచించారు. రాష్ట్రం కోసం, ప్రజల కోసం ప్రతి క్షణం జగనన్న కష్టపడుతున్నారని లేళ్ళ అప్పిరెడ్డి తెలిపారు. ఈ క్రమంలో దుష్ట పాలకుల గుండెల్లో సింహ స్వప్నంగా మారిన వైయస్ జగన్‌కు మనం అందరం అండగా నిలవాలన్నారు. మన కోసం కాదు... మన పార్టీ కోసం కాదు... మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్ కోసం కాదు... రాష్ట్రం కోసం, రాష్ట్ర ప్రజల కోసం, మళ్ళీ వైసీపీని అధికారంలోకి తేవాలన్న ఏకైక లక్ష్య సాధన కోసం చిత్తశుద్ధితో కృషి చేయాలని ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు షేక్ రోషన్, అచ్చాల వెంకటరెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ బత్తుల దేవానంద్, వైయస్సార్ స్టూడెంట్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పానుగంటి చైతన్య, పార్టీ నేతలు వలివేటి వెంకటరమణ, షేక్ రబ్బానీ, యాదాల చిన్న, కౌండిన్య, సుబ్బరాజు, చందు తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరు నల్సా పథకాలపై జిల్లా పరిపాలన శాఖ వారి సమన్వయము తో న్యూ మాడ్యూల్ క్యాంపు

నేటి శుభోదయ బ్యూరో గుంటూరు: గుంటూరు గౌరవ జాతీయ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ అమరావతి వారి ఆదేశాల మేరకు మరియు క్యాలెండరు ఆక్టివిటీస్ లో భాగంగా జిల్లా పరిపాలనా శాఖ వారి సమన్వయము తో జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని శంకర్ హాల్ లో నల్సా పథకాలైన పేదరిక నిర్మూలనకు సమర్ధవంతమైన అమలు పథకం 2015 మరియు




మానసిక రోగులకు న్యాయ సేవలు మరియు వికలగులకు అమలు పథకం 2015 పై న్యూ మాడ్యూల్ లీగల్ క్యాంపు ను జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి . సాయి కల్యాణ చక్రవర్తి అధ్వర్యం లో జ్యోతి ప్రజ్వలనం చేసి ప్రారంభించారు . ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన న్యాయమూర్తి . బి . సాయి కళ్యాణ్ చక్రవర్తి మాట్లాడుతూ ప్రతి ఒక్క పౌరుడికి వారి వారి విధులతో పాటు చట్టాల మీద కూడా అవగాహన కలిగివుండటం మన నైతిక బాధ్యత అని , ప్రభుత్వ పథకాలతో పాటుగా కష్టపడి పని చేసే తత్వం ప్రతి ఒక్కరికి ఉండాలని తెలిపారు . గౌరవ జాతీయ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థలు , జిల్లామరియు మండల న్యాయ సేవాధికార సంస్థల పథకాల యొక్క ముఖ్య ఉద్దేశం మహిళలకు , పిల్లలకు, మద్యం, మత్తుకు బానిసలైన వారికి , అణగారిన వర్గాల వారికి మానసికంగా , శారీరకంగా ఆరోగ్యంగా లేని వారికి న్యాయ సహాయం అందించడమని , ప్రజలకు అవహగానా లోపం వల్ల పథకాల యొక్క లబ్ధిని పొందలేకపోతున్నారని తెలిపారు . అర్హత కలిగిన వారికి ఫ్రీ గా లీగల్ ఎయిడ్ మరియు పరిష్కరించదగ్గ అన్ని కేసులలో లోక్ అదాలత్ ద్వారా రాజీ చేసుకొని సత్వరమే న్యాయం పొందవచ్చని తెలిపారు. అన్ని ప్రభుత్వ సంస్థలు కలిసి పని చేసి ప్రజలకు వారి హక్కులను తెలియచేసే ఇలాంటి అవగాహనా సదస్సులను నిర్వహించాలని తెలిపారు . ఈ కార్యక్రమంలో నాల్గవ అదనపు జిల్లా జడ్జి మరియు



స్పెషల్ ట్రయిల్ అఫ్ ఎస్. సి .ఎస్ .టి ఆక్ట్ గుంటూరు శ్రీ . ఆర్ . శరత్ బాబు మాట్లాడుతూ నల్సా పథకాలను అణగారిన వర్గాలకు చేయూతనివ్వాలని రూపొందించారని , ఉన్నతి స్కీం ద్వారా 108 మంది (ఎస్.సి ,ఎస్.టి ) సామజిక వర్గాల వారికి లబ్ధి పొందే అవకాశం ఉందని తెలిపారు . ఒకటవ అదనపు జిల్లా జడ్జి శ్రీమతి వి . ఏ . ఎల్ . సత్యవతి మాట్లాడుతూ అణగారిన సామజిక వర్గాల



వారికి నల్సా పథకాలపై అవగాహన లేక వారికి ఆర్థికపరమైన మరియు న్యాయ పరమైన సహాయం అందటం లేదని ప్రజల్లో పథకాలపట్ల సరైన అవగాహన ముఖ్యమని తెలిపారు . సూపరింటెండెంట్ అఫ్ పోలీస్ గుంటూరు ఎస్ . సతీష్ కుమార్ మాట్లాడుతూ నల్సా స్కీమ్స్ లో ముఖ్యమైనవి అయిన లీగల్ ఎయిడ్ లోక్ అదాలత్ ద్వారా సత్వర కేసుల పరిష్కారం , బాధితుల పరిహార స్కీం , వికలాంగులకు , శారీరక మానసిక లోపలున్న వారికి అందే న్యాయ సహాయాలు గురించి వివరించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సయ్యద్ జియాఉద్దీన్ మాట్లాడుతూ సామజిక న్యాయం మరియు సమానత్వం పై , బలహీన వర్గాలకు ఉచిత న్యాయ సహాయం , పేదరికాన్ని నిర్మూలించే పలు ప్రభుత్వ పథకాల గురించి వివరించారు. మరియు ఎస్ . సి , ఎస్ టి వర్గాల వారికి మరియు అర్హులైన వికలాంగులకు మరియు శారీరక మానసిక వికలాంగులకు ఎటువంటి పథకాలు ఉన్నాయో వివరంగా తెలియచేసారు . ప్రాజెక్ట్ డైరెక్టర్ డి ఆర్ .డి . ఏ టి . వి . విజయ లక్ష్మి ప్రభుత్వం తరపున మహిళలకు సామజిక బలహీన వర్గాల ప్రజలకు ఎలాంటి పథకాలు




ఉన్నాయో వివరించారు . కార్యక్రమం చివరలో అర్హులైన వారికి డి . ఆర్ . డి ఏ తరపున 71 లక్షలు 108 మందికి గాను , మెప్మా ద్వారా అర్హులైన మహిళలకు నాలుగు రాపిడో ఆటోలను , శారీరక మరియు మానసిక వికలాంగులకు గాను హియరింగ్ ఎయిడ్స్ ను టచ్ ఫోన్స్ , వీల్ చైర్స్ ను జిల్లా ప్రధాన న్యాయ మూర్తి చేతుల మీదుగా అందించారు . ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ఎన్ ఎస్ కే ఖాజావలి, జిల్లా విభిన్న ప్రతిభావంతులు శాఖ ఇన్చార్జి ఏడి దుర్గాబాయి, బార్ ప్రెసిడెంట్ వై . శివ సూర్యనారాయణ , జిల్లా అధికారులు, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ వారు ,ప్యానెల్ అడ్వొకేట్లు , పారా లీగల్ వాలంటీర్స్ , మీడియేషన్ అడ్వొకేట్లు ప్రజలు పాల్గొన్నారు కార్యదర్శి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ గుంటూరు

## విద్యార్థులకు విద్యా విధానాన్ని సులభరీతిలో బోధించాలి



పులిచెర్ల, ఆగష్టు 30,(నేటి శుభోదయ) : విద్యార్థులలో అభ్యసన సామర్థ్యాన్ని పెంపొందించాలని ఎంఈఓ లు సిద్ధరామయ్య, పోకల తాతయ్య అన్నారు. పులిచెర్ల మండలం కల్లూరు, పులిచెర్ల, మంగళంపేట లో క్లస్టర్ స్థాయి సమావేశాలు నిర్వహించారు ఈ సమావేశాల్లో ఎంఈఓలు మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాలలో అమలు చేస్తున్న విద్యా విధానాన్ని సులభరీతిలో విద్యార్థులకు బోధించాలని, విద్యలో వెనుకబడిన విద్యార్థులను గుర్తించి ప్రత్యేకంగా బోధన ఉండాలని అన్నారు అనంతరం పాఠశాల ప్రగతిగురించి చర్చించారు ఈ సమావేశాలలో హెచ్ఎం లు లక్ష్మీదేవి, ఫజురుల్లా, కల్లూరు ఉపాధ్యాయులు పోతంశెట్టి రమేష్, సి ఆర్ పి లు మునీర్ అహ్మద్, వేణుగోపాల్, మునీశ్వర,ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## కొత్త స్థానంలో నూతన ఉత్సాహంతో పని చేసి వంద శాతం లక్ష్యాలను సాధించాలి

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ

విజయవంతంగా జరిగిన 148 సెర్ప్ ఉద్యోగుల బదిలీ

సెర్ప్ ఉద్యోగుల బదిలీ కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్



ఖమ్మం, నేటి శుభోదయ ::: కొత్త స్థానంలో నూతన ఉత్సాహంతో పని చేసి వంద శాతం లక్ష్యాలను సాధించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ అన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, స్థానిక టి.టి.డి.సి. భవనంలో శనివారం జరిగిన సెర్ప్ ఉద్యోగుల బదిలీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ సెర్ప్ ముఖ్య కార్యనిర్వహణాధికారి మార్గదర్శకాలు, జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం ఖమ్మం జిల్లాలో సెర్ప్ ఉద్యోగుల బదిలీలు విజయవంతంగా పూర్తి చేసామని అన్నారు. జిల్లాలో 94 మంది యల్ 2, పది మంది యల్ 1, 44 మంది యం.యస్.సి.సి మొత్తం 148 మంది సెర్ప్ ఉద్యోగులను వారు కోరుకున్న స్థానంలో సీనియారిటీ బట్టి కౌన్సిలింగ్ ద్వారా బదిలీ చేయడం జరిగిందని అన్నారు. సెర్ప్ ఉద్యోగులు నూతన స్థానంలో ఉత్సాహంతో పనిచేసి వారికి కేటాయించిన లక్ష్యాలను వంద శాతం పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎన్. సన్యాసయ్య, అదనపు గ్రామీణ అభివృద్ధి అధికారిణి ఆర్. జయశ్రీ, డిపిఎం, ఏపీఎంలు, సెర్ప్ ఉద్యోగులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఇత్తడి తొడుగుతో ధ్వజస్తంభం ఏర్పాటు



పులిచెర్ల, ఆగష్టు 30,(నేటి శుభోదయ) :పుంగనూరు పట్టణం శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో నూతన ధ్వజస్తంభం పనులు శనివారం ఆలయ ఆవరణంలో ఘనంగా ప్రారంభమయ్యాయి. అర్చకులు బాలసుబ్రహ్మణ్యం, రాములు ప్రత్యేక పూజలు నిర్వహించగా, భక్తుల మధ్య మంగళ వాద్యాలు నడుమ ధ్వజస్తంభం మానుకి పూజలు నిర్వహించారు. అనంతరం పనులు ప్రారంభమయ్యాయి. సుమారు రూ.4 లక్షల వ్యయంతో ఇత్తడి తొడుగుతో ధ్వజస్తంభం ఏర్పాటుచేయనున్నట్టు అర్చకులు తెలిపారు. ఆలయ ఈవో కమలాకర్ పర్యవేక్షణలో పనులు వేగవంతంగా కొనసాగనున్నాయని, త్వరలో భక్తుల దర్శనార్థం కొత్త ధ్వజస్తంభం ప్రతిష్ఠించబడుతుందని వారు తెలిపారు.

## 25 ఏళ్ల విశిష్ట సేవల అనంతరం పదవీ విరమణ

- కటారపు వెంకటేశ్వరరావుకు ఘన సన్మానం




తిరుమలాయపాలెం, నేటి శుభోదయ ::: విద్యాశాఖలో 25 సంవత్సరాల పాటు నిరంతరమైన సేవలందించి జిల్లా విద్యా అభివృద్ధికి విశేష కృషి చేసిన ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ ఇన్స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ కటారపు వెంకటేశ్వరరావు పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, సహచరులు, ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానం నిర్వహించారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో 12 సంవత్సరాలపాటు తిరుమలాయపాలెం మండలంలో సేవలందించిన సమయంలో ఆయన ఎటువంటి మచ్చలేని, క్రమశిక్షణాత్మక అధికారిగా ప్రశంసలు అందుకున్నారు. ఆయన కృషితో పథక పనుల్లో పారదర్శకత నెలకొని, పేద ప్రజలకు ఉపాధి హామీ మరింత బలపడిందని పలువురు గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో షేక్ సిలార్ సాహెబ్, మండలంలోని ఫీల్డ్ అసిస్టెంట్లు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, మండల కేంద్రంలోని అధికారులు, ఎలక్ట్రానిక్ మరియు ప్రింట్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు. వారు శాలువా కప్పి వెంకటేశ్వరరావును ఘనంగా సన్మానించారు.ఆయనతో పాటు భార్య విజయలక్ష్మి కూడా కార్యక్రమానికి హాజరై అందరి శుభాకాంక్షలు అందుకున్నారు. రిటైర్మెంట్ అనంతరం కూడా ఆయన అనుభవం సమాజ సేవకు ఉపయోగపడాలన్న ఆకాంక్షను పాల్గొన్నవారు వ్యక్తం చేశారు.

# ఇండ్లు ఇండ్ల స్థలాలు పంపిణీ చేయాలని తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా

**సిపిఎం పార్టీ మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ.**

**సర్వే నంబర్ 208,209,210 లో గల భూమిని లేఅవుట్ చేసి.**

**చింతపట్ల గ్రామంలో అర్హులైన పేద ప్రజలకు ఇంటి స్థలాలు ఇవ్వాలి.**




ఇబ్రహీంపట్నం(నేటి శుభోదయ) ప్రతినిధి ఆగస్టు 30: యాచారం మండల పరిధిలో చింతపట్ల గ్రామంలో పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని,యాచారం తహసిల్దార్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి అనంతర వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ మాట్లాడుతూ, చింతపట్ల గ్రామంలో సర్వే నెంబర్ 208 209 210 లో ఉన్న 2 ఎకరాల 15 గుంటలు భూమి,పేదల ఇళ్ల స్థలాల కోసం ప్రభుత్వం 2004 సంవత్సరంలో కొనుగోలు చేసి,నేటికీ పేదల ఇళ్ల స్థలాలు ఇవ్వకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందని అన్నారు.గ్రామంలో ఒకే ఇంట్లో మూడు నాలుగు కుటుంబాలు జీవనం సాగిస్తూ ఇబ్బందులకు గురవుతున్నారు అని అన్నారు. పేదల ఇండ్ల స్థలం కోసం కేటాయించిన భూమిని వెంటనే అధికారులు స్పందించి,అర్హులైన వారందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా అర్హులైన వారందరికీ పింఛన్లు రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.లేని పక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు భీ మధుసూదన్ రెడ్డి,జిల్లా కమిటీ సభ్యులు పి అంజయ్య,మండల కార్యవర్గ సభ్యులు ఆలంపల్లి జంగయ్య,పి బ్రహ్మయ్య,చందు నాయక్,మండల కమిటీ సభ్యులు పిరాటి వెంకటయ్య,శాఖ కార్యదర్శులు సిహెచ్ సత్యం,కే గిరికాంత్ , నాయకులు అచ్చును నరసింహ,ఆర్ కృష్ణ, అర్చన రమేష్, ఎం జంగయ్య, జి ప్రభాకర్, మస్కు గణేష్, మస్కు సురేష్, కే రమేష్, కోంద్ర శీను, కే భాస్కర్, కాకులారం యాదగిరి, మస్కు శ్రీకాంత్, మస్కు సాయి, మస్కు యాదయ్య తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

# నూతన కార్డుదారులకు రేషన్ బియ్యం సరఫరా

**రెండు రోజుల్లో రేషన్ షాపులకు బియ్యం చేరాలి**

**ట్రాన్స్ ఫోర్ట్ విషయంలో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదు**

**సివిల్ సప్లయ్ జిల్లా మేనేజర్ శ్రీలత**



నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: జిల్లాలో నూతన కార్డుదారులకు కూడ ఈ నెల లో రేషన్ బియ్యంను అందించనున్నట్లు జిల్లా సివిల్ సప్లై జిల్లా మేనేజర్ జీ.శ్రీలత తెలిపారు. మండల కేంద్రంలోని మండల లెవల్ స్టాక్ పాయింట్ ను శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పలు రికార్డులను పరిశీలించారు. గోడౌన్ లోని బియ్యం నిల్వలను తనిఖీ చేశారు. బియ్యం దుకాణాలకు సరఫరా విషయం పై సివిల్ సప్లై అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా ఆమె విలేకర్ల సమావేశంలో మాట్లాడారు... జిల్లాలో నూతన కార్డుదారులకు కూడ బియ్యం ను అందించేందుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఈ నెలకు సంబంధించి 748 రేషన్ దుకాణాలకు 5,783 -మెట్రిక్ టన్నుల బియ్యం ను కేటాయించినట్లు తెలిపారు. శుక్రవారం నాటికి 3.152 మెట్రిక్ క్ టన్నుల బియ్యం చేరినట్లు తెలిపారు. మరో రెండు రోజులలో జిల్లాలోని అన్ని దుకాణాలకు బియ్యం చేరాలని ఆదేశించినట్లు తెలిపారు. అందుకు అవసరమైన రవాణా తగినట్లుగా ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. అనుకున్న సమయం కు బియ్యం దుకాణాలకు చేరాలని సూచించారు. ట్రాన్స్పోర్టు విషయంలో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. రేషన్ డీలర్లు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ చేపట్టిన ఆందోళన వచ్చే నెల 5 వ తేది నాటికి పరిష్కారం జరగవచ్చునని పేర్కొన్నారు. బియ్యం పంపిణీ కి ఎలాంటి అడ్డంకులు లేకుండా ప్రభుత్వం చూస్తుందని అన్నారు. ఈ విలేకర్ల సమావేశంలో సివిల్ సప్లై అధికారులు పాల్గొన్నారు.

# వైసీపీ డీఎన్ఏ లోనే హత్య రాజకీయాలు - రెవెన్యూ, స్టాంపులు

**– రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్**

నేటి శుభోదయ బ్యూరో గుంటూరు: వైసీపీ నేతలు శాంతిభద్రతల గురించి మాట్లాడటం హాస్యాస్పదం. జగన్ హయాంలో సొంత తల్లి, చెల్లి, కుటుంబ సభ్యులకు రక్షణ లేక రాష్ట్రం వదిలి పోయారు. సొంత పార్టీ ఎంపీ కుటుంబాన్ని కిడ్నాప్ చేసి 48 గంటలు దాచిన చరిత్ర వైసీపీది. ఇప్పుడు వైసీపీ నేతలు శాంతిభద్రతల గురించి మాట్లాడం విడ్డూరంగా ఉంది. వైసీపీ నేతల డీఎన్ఏలోనే హత్య రాజకీయాలు ఉన్నాయి. బాబాయ్ ని హత్య చేసి అధికారంలోకి వచ్చిన మీరు హత్య రాజకీయాల గురించి మాట్లాడే అర్హత లేదు. సత్య హరిచంద్రుడి కన్నా వైసీపీ నేతలే నిజాయితీపరులు అన్న విధంగా ప్రచారం చేసుకుంటున్నారు. కాకాణి గోవర్ధన్ రెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డి, పేర్ని నాని వంటి కొందరు వైసీపీ నాయకుల రాజకీయ జీవితం ఎప్పుడో ముగిసిపోయి, షెడ్‌లో పనికిరాని వాహనాల్లా మారారు. అందుకే, టీవీలు, పత్రికల్లో కనిపించేందుకు అసత్యాల స్క్రిప్ట్‌లతో నీచమైన రాజకీయ డ్రామాలు ఆడుతున్నారు. రాష్ట్రానికి ఒక్క పరిశ్రమ తీసుకురాలేని కోడిగుడ్డు వైసీపీ నేత కూడా మాట్లాడుతుంటే ప్రజలు నవ్వుకుంటున్నారు. వీరి రోజువారీ కార్యక్రమం ఒకటే తాడేపల్లి నుంచి వచ్చిన స్క్రిప్ట్‌ను అనుసరించి అసత్య ప్రచారాలు చేయడం, రాష్ట్ర ప్రభుత్వంపై బురద జల్లడం, మేము బతికే ఉన్నామని చెప్పుకోవటం. నీచ రాజకీయాలు వైసీపీ డీఎన్ఏలోనే ఉన్నాయి. బాబాయ్‌ను గొడ్డలితో నరికిన ఘటన నుంచి గులక రాయి డ్రామాల వరకు, వైసీపీ రాజకీయ నాటకాలు చూసి రాష్ట్ర ప్రజలు విసిగిపోయారు. టిడిపి ప్రభుత్వం పేదలకు ఇల్లు కట్టించి పేదల కళ్ళలో ఆనందం చూస్తే, వైసీపీ నేతలు మాత్రం రుషికొండ ప్యాలస్ కట్టి జగన్మోహన్ రెడ్డి కళ్ళలో ఆనందం చూశారు. ఇది పెత్తందారి పోకడ్లకు నిదర్శనం కాదా? రాష్ట్రంలో శాంతిభద్రతలను కాపాడటం, ప్రజలకు న్యాయం చేయడం కూటమి ప్రభుత్వ లక్ష్యం. వైసీపీ మార్క్ అరాచకాలు, అక్రమాలు, హత్య రాజకీయాలకు చరమగీతం పాడేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది. - అనగాని సత్యప్రసాద్ రెవెన్యూ, స్టాంపులు - రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి

# ఐఏఎస్,ఐపీఎస్ అధికారులు అలాగే మిగిలిన ఆఫీసర్స్ కొందరు రాష్ట్రంలో ఉన్నా అధికార పార్టీ మంత్రుల మెప్పు కోసం పనులు:సీఎం రేవంత్ రెడ్డి




రాజేంద్ర నగర్,ఆగస్టు30(నేటి శుభోదయ): ఐఏఎస్,ఐపీఎస్ అధికారులు అలాగే మిగిలిన ఆఫీసర్స్ కొందరు రాష్ట్రంలో ఉన్నా అధికార పార్టీ మంత్రుల మెప్పు కోసం పనులు చేస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలిపారు.మాజీ ఎంపీ,ప్రజల కోసం నిరంతరం పోరాటం చేసిన యోధుడు సురవరం సుధాకర్ రెడ్డి సంతాప సభ రవీంద్ర భారతిలో జరిగిన దానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రసంగించారు.రాజకీయ ఒత్తిళ్లు కు తల్లోగ్గి జిల్లా మంత్రికి తొత్తులుగా పనులు చేస్తున్నారు.అధికారంలో ఉన్నా మంత్రులకు,ఇంచార్జి మంత్రులు చెప్పినట్టు నడుచుకోవాలన్నారు.నా అటువంటి వాడు,ఇంకొక్కరు కానీ అన్యాయం,అవినీతి పైనా ఫిర్యాదు చేస్తే వాటినే ప్రక్కకు పరేస్తున్నారు.జిల్లా స్థాయి అధికారులు..రాజకీయ ముసుగులో అవినీతి పరులను అందళం ఎక్కిస్తున్నారు.అధికారులు వాళ్ళు రాత్రింబళ్ళు కష్టపడి చదివి సివిల్స్ రాసి ర్యాంక్స్ తెచ్చుకొని ఉద్యోగాలు సాధిస్తారు.కేవలం 5 ఏళ్ళు ఎవరు అధికారంలో ఉంటే వాళ్ళకి బానిసలుగా అవుతారు.వారికి లొంగిపోయి ఉద్యోగం చేస్తున్నారు.ఇంతా చదివిన చదువుకీ,భారత రాజ్యాంగం నకు ఏమి విలువ ఇచ్చినట్టు,జిల్లా స్థాయి అధికారులు..మెదవులరా,ప్రజలారా,యువత,సోకల్డ్ మేధావులు గ్రహించండి అని హుకం జారీ చేశారు.

# గుంటూరు పార్లమెంట్ పరిధిలో జరుగుతున్న, చేపట్టాల్సిన రైల్వే ప్రాజెక్టులపై సంబంధిత అధికారులతో గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ కలెక్టరేట్లోని శంకరన్ మినీ మీటింగ్ హాల్లో స్థానిక ఎమ్మెల్యే మహమ్మద్ నశీర్ అహ్మద్ తో కలిసి సమీక్ష సమావేశం శనివారం నిర్వహించారు

## పెమ్మసాని కామెంట్స్

గుంటూరు పార్లమెంటు పరిధిలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో జరుగుతున్న అభివృద్ధి పనులపై ఎప్పటికప్పుడు ప్రత్యేక సమీక్ష సమావేశాలు నిర్వహిస్తున్నాం. అందులో భాగంగా రైల్వే సంబంధిత బ్రిడ్జి పనులు అలాగే హౌసింగ్ శాఖకు సంబంధించిన పనులపై సమీక్ష నిర్వహించాము. రైల్వే వంతెనకు సంబంధించి శంకర్ విలాస్ నిర్మాణంలో పెండింగ్లో ఉన్న పనుల వివరాలు, ఎల్. సి. నెంబర్ 3 - 6, గుంటూరు - నంబూరు - నల్లపాడు - బండారుపల్లి, పలకలూరు ఆర్వో బీలు కూడా టెండర్ దశ పూర్తి చేసుకోగా శంకుస్థాపనలకు కార్యాచరణ రూపొందిస్తున్నాము. మంగళగిరి - నిడమర్రు నిర్మాణానికి సంబంధించి ఉన్న ఇబ్బందులను కూడా పరిష్కరించే దిశగా చర్యలు తీసుకున్నాము. శ్యామల నగర్, సంజీవయ్య నగర్ పనులపై అధికారులతో రివ్యూ చేసి పలు అంశాలపై స్పష్టమైన వివరాలు అడిగి తెలుసుకున్నాము. పెదకాకాని గేటు వద్ద ఆ ర్ ఓ బి ఏర్పాటుకు స్థానికంగా కొన్ని ఇబ్బందులు ఉన్నాయి. కొన్ని ప్రత్యేకమైన చర్యలు తీసుకొని ఆ నిర్మాణానికి చర్య తీసుకుంటాను. స్థానికంగా కొన్ని ఆక్రమణలను తొలగించాల్సి ఉంటుంది. అందుకు స్థానికుల నంచి అంగీకారం కూడా తీసుకోవాల్సి ఉంటుంది. ఆ ప్రయత్నాల్లో ఉన్నాము. నూతన రైల్వే స్టేషన్ ను ఆధునికరించమని అధికారులకు గతంలోనే సూచించాము. అందుకుగాను సుమారు రూ. 5 కోట్లు నిధులు మంజూరు అయ్యాయి.

### హౌసింగ్

హౌసింగ్ సంబంధించి కూడా సమీక్ష నిర్వహించాము 13వేల ఇల్లు గత ప్రభుత్వంలో నిర్మింప చేశారు కానీ, ఊరికి దూరంగా నిర్మాణాలు చేపట్టడం, రవాణా మార్గాలు, మౌలిక సదుపాయాలు లేకపోవడం వల్ల ఏ ఒక్కరు అక్కడికి వెళ్ళడానికి ఇష్టపడటం లేదు. కేవలం 300 మంది మాత్రమే వారి వారి ఇళ్లను స్వాధీనం చేసుకోగలిగారు. ప్రజలు ఎందుకు ఇష్టపడటం లేదు అనేదానిపై ఒక



ప్రత్యేకమైన చర్యలు, ప్లానింగ్ చేబోతున్నాం. అక్కడ కావలసిన సౌకర్యాలు ఏర్పాట్ల కోసం ఉన్న బడ్జెట్ నుంచి సరిపోతుందా! లేదా! మరింత అవసరమవుతాయా! వంటి అనే అంశాలపై కొన్ని చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. ఇళ్ల పట్టాలకు సంబంధించి కొన్ని అబ్జెక్షన్ బుల్, అన్ అబ్జెక్షన్ బుల్ సంబంధిత ఇళ్లకు పలు ఇబ్బందులు ఉన్నాయి. వాటి అన్నిటిని పరిష్కరించేందుకు కొన్ని ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. గుంటూరు పార్లమెంట్లు పరిధిలో ఉన్న ప్రజలకు హౌసింగ్ ఎలా ఏర్పాటు చేయాలనే అంశాలపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నాము. ఇకనుంచి ప్రతి నెల హౌసింగ్ అంశాలపై రివ్యూ చేస్తాము

### ఎమ్మెల్యే నసీర్ కామెంట్స్

రైల్వే ప్రాజెక్ట్ లపై సమీక్ష నిర్వహించాము కేంద్ర మంత్రి



సహకారంతో చర్యలు చేపట్టాము ప్రభుత్వ స్థలాన్ని ఖాళీ లేకపోతే స్థలాల్లో నివసిస్తున్న నిరుపేద కుటుంబాల ఎల్లకు సహకారం అందించేలా ఆధారం కల్పించేలా ప్రభుత్వం అండగా ఉంటూ పట్టాలు అందించే విధంగా పెమ్మసాని ఆధ్వర్యంలో చర్యలు తీసుకోబోతున్నాం. అభివృద్ధిపై దృష్టి సారిస్తూ ప్రతి అంశం లోను సంక్షేమాన్ని అందించేలా సహకరిస్తున్న కేంద్రమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాము. ఈ కార్యక్రమంలో మేయర్ కోవెలమూడి రవీంద్రబాబు (నాని) , కలెక్టర్ ఎస్. నాగలక్ష్మి గారు, డీ ఆర్ వో కాజావలి , ఎమ్మెల్సీ ఏసు రత్నం , డీసీసీబీ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు , రైల్వే డిఆర్ఎం సుదేశ్న సేన్ , గతి - శక్తి డిప్యూటీ సీ ఈ నోయల్ , అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారం చెల్లించాలి

**తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ దెబ్బతిన్న పంటలను పరిశీలించిన రైతు సంఘం బృందం**

ఖమ్మం, కొణిజర్ల, నేటి శుభోదయ ::: గత నాలుగు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిన్న అన్ని రకాల పంటలకు ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలి అని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ డిమాండ్ చేశారు. శనివారం కొనిజర్ల మండలం చిన్న మునగాల గ్రామంలో రైతులతో కలిసి భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలను రైతు సంఘం బృందం పరిశీలించింది ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ మాట్లాడుతూ భారీ వర్షాల ప్రభావం పెసర పంటను పూర్తిగా దెబ్బతీసింది అన్నారు. ఎకరాకు 4 నుంచి 5 కింటాలు దిగుబడి వచ్చే పెసర ఎందుకు పనికిరాని విధంగా పంట పొలంలోనే మొలకలు ఎత్తి బూజు పట్టి పోయిందని అన్నారు పత్తి వరి ఇతర పంటలు ముంపుకు గురి అయ్యాయని కొన్ని ప్రాంతాల్లో ఇసుక మేటలు పడటంతో రైతులకు భారీ నష్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు వర్షాల కారణంగా దెబ్బతిన్న అన్ని పంటలకు నష్టపరిహారం అందించాలని పోతినేని సుదర్శన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కౌలు రైతులు ఎకరాకి 20 నుంచి 30 వేలు ముందస్తు చెల్లింపులు చేసి పంటలు సాగు చేస్తే భారీ వర్షాలు మూలంగా దెబ్బతిని దిక్కుతోచని పరిస్థితుల్లో కౌలు రైతులు ఉన్నారని ప్రభుత్వం వెంటనే కౌలు రైతులకు ఎకరాకు 30 వేల రూపాయలు పరిహారం అందించాలని పంట నష్టం పై సమగ్ర సర్వే చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రం కు అవసరమైన యూరియా సకాలంలో సరఫరా చేయుటంలో కేంద్ర ప్రభుత్వం వివక్షత చూపుతుంది అని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విమర్శ ప్రతి విమర్శలు చేసుకోవటంతో సమస్య పక్కదారి పడుతుందని రాష్ట్ర అవసరాలకు తగిన విధంగా యూరియా సరఫరా చేసే బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉందని అందుకు తెలంగాణ నుంచి ఉన్న కేంద్ర మంత్రులు కూడా బాధ్యత వహించాలని అన్నారు.జిల్లాలో యూరియా కొరత లేకుండా తగిన చర్యలు తీసుకుని సకాలంలో రైతులకు యూరియా



అందించాలని కోరారు.

### పరిహారం అందించే బాధ్యత ముగ్గురు మంత్రులు పై ఉంది : రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు

ఖమ్మం జిల్లాలో వర్షాలకు పంటలు దెబ్బతిన్న రైతులకు పరిహారం అందించే బాధ్యత ముగ్గురు మంత్రులపై ఉందని అన్నారు. ఆగస్టు 15 నుంచి కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పంటలపై వ్యవసాయ అధికారులకు రెవెన్యూ అధికారులకు సమాచారం ఇస్తే ఖమ్మం జిల్లాలో తగిన స్పందన లేదని పంట నమోదుపై రాష్ట్ర ప్రభుత్వం నుంచి సమాచారం లేదని దాటవేత వైఖరి అధికారుల అనుసరిస్తున్నారు అని అన్నారు.ఆగస్టు 15 నుంచి రెండు వారాల్లో రెండు తపాలుగా వచ్చిన భారీ వర్షాలకు దెబ్బతిన్న పంటలకు పరిహారం అందించే బాధ్యత ఖమ్మం జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులు వహించాలని రైతులకు పరిహారం అందించకుండా ఉంటే రైతుల నుంచి ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు తాళ్ళపల్లి కృష్ణ, రైతు సంఘం జిల్లా నాయకులు చెరకు మల్లి కుటుంబరావు, రైతు సంఘం నాయకులు చింత నిప్పు నరసింహారావు, చెరకు మల్లి పురుషోత్తం, కరుణాకర్, పులి నరసింహారావు, ఐనాల రాజేష్, దమ్మలపాటి మురళి, ఐనాల నాగయ్య , చింత నిప్పు నరసింహారావు,నరసింహారావు కొప్పుల ప్రసాద్, కొప్పుల నరసింహారావు, కొప్పుల మధు, ఇల్లందుల శ్రీను, ఇలారపు శేషయ్య ,సత్తి లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



తెలంగాణ రైతు సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు

# స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు సహకరించాలి



నేలకొండపల్లి, నేటి శుభోదయ ::: ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు సహకరించాలని నేలకొండపల్లి ఎంపీడీఓ యం.యర్రయ్య కోరారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం జరిగిన రాజకీయ నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. త్వరలో జరగనున్న ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు నాయకులు సహకారం చాలా అవసరం అన్నారు. ఎన్నికల సంఘం నిబంధనలు ఖచ్చితంగా పాటించాలని సూచించారు. జిల్లాలోనే మండలం ఆదర్శంగా ఎన్నికలు నిర్వహించిన ఘనత ను సమన్వయంతో సాధించేందుకు సహకరించాలని కోరారు. ఓటర్ల జాబితా పై అభ్యంతరాలు పరిశీలన చేస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో తహశీల్దార్ వి.వెంకటేశ్వర్లు, మండల పంచాయతీ అధికారి శివ, ఎస్సై పి. సంతోష్, మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు వివిధ రాజకీయ పార్టీల నాయకులు కె.వీ.రెడి, ఏటుకూరి రామారావు, నెల్లూరి భద్రయ్య,కర్నాటి భానుప్రసాద్, బచ్చలకూరి నాగరాజు, గరిడేపల్లి రామారావు, ఆరెకట్ల కొండలరావు, మల్లెబోయిన గోవిందరావు, షేక్ హుస్సేన్, మాదాసు ఆదాం, బొడ్డు బొందయ్య, సూరేపల్లి జ్ఞానరత్నం, బోయిన బలరాం, మోర మల్లయ్య, సోడేపొంగు ప్రశాంత్, కడియాల నరేష్, చిర్రా బిక్షం తదితరులు పాల్గొన్నారు.

# బాల్యవివాహాల గర్భధారణ దుష్ప్రభావాలపై అవగాహన సదస్సు

**జాతీయ మరియు రాష్ట్ర సేవా సంస్థల ఆదేశాల మేరకు గురజాల మండల న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ శ్రీమతి గంటా ప్రియదర్శిని సూచనల మేరకు వారి ఆధ్వర్యంలో**



(నేటి శుభోదయ): స్థానిక కారంపూడి ట్రైబల్ రెసిడెన్షియల్ స్కూల్ నందు బాల్య వివాహాలు ముందస్తు గర్భధారణ వాటి దుష్ప్రభావాలపై న్యాయ అవగాహన సదస్సు జరిగినది ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న గురజాల సీనియర్ సివిల్ జడ్జి శ్రీ వై శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ చిన్న వయసులో పిల్లలకు పెళ్లిళ్లు చేయడం వలన తల్లులు రక్తహీనత తోటి పిల్లలు శారీరక మానసిక వైకల్యాలతో పుడతారని తెలియజేశారు వారిని చదివించడం ద్వారా వారికి మంచి భవిష్యత్తు కలుగజేయవచ్చునని వివరించారు పోక్సో చట్టం నిర్బంధ విద్యా హక్కు చట్టం ప్రోనోట్ల గురించి వివరించారు జనరల్ సెక్రటరీ శ్రీ కే చలమరాజు ఎస్సీ ఎస్టీ ఆక్ట్ గురించి వివరించారు పానెల్ లాయర జానీ భాష బాల్య వివాహ చట్టం గురించి వివరించారు. అలాగే బాల్య వివాహాలు జరుగుతున్నప్పుడు వారికి సమాచారం అందించినట్లయితే వివాహాన్ని నిలుపుదల చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమం లో అడ్వకేట్ సాల్మన్ రాజు మరియు స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.



**మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు**

# రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం చర్యలు



నేలకొండపల్లి, అక్షిత మీడియా ::: రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు పేర్కోన్నారు. స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటి కార్యాలయంలో డ్రైయర్ మరియు ఆటోమేటిక్ ఫ్యాడీ క్లీనర్స్ వినియోగం పై అవగాహాన సదస్సు ను నిర్వహించార. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. రైతులు ధాన్యం ఎండబెట్టటం కోసం ఇబ్బందులను తొలిగించేందుకు మిషన్ ద్వారా త్వరగా డ్రై చేసుకోవచ్చునని అన్నారు. మంత్రి శ్రీనివాసరెడ్డి చోరవ తో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి కి డ్రయ్యర్, ఫ్యాటీ క్లీనర్స్ న్ మంజూరు చేసినట్లు తెలిపారు. యంత్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులకు మద్దతు ధర ను అందించేందుకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రైతుల ప్రయోజనమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కోన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ డీయం యం.ఏ.ఆలీం, సివిల్ సప్లై డియం జీ.శ్రీలత, ఎంఏవో యం.రాధ, రైతులు నెల్లూరి భద్రయ్య, బచ్చలకూరి నాగరాజు, బెల్లం శ్రీనివాసరావు, కుక్కల హనుమంతరావు, గరిడేపల్లి రామారావు, బొందయ్య, వెంకన్న, ఈవూరి శ్రీనివాసరెడ్డి, కాశయ్య, కడియాల నరేష్, కొమ్మినేని విజయ్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## కేశంపేట మండలంలో ఓటర్ల జాబితా సవరణలపై సమావేశం



కేశంపేట ప్రతినిధి (నేటి శుభోదయ): తెలంగాణ రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు కేశంపేట మండల పరిషత్ కార్యాలయంలో శనివారం ఓటర్ల జాబితా సవరణలపై సమావేశం జరిగింది. మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీ కిష్టయ్య అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో గ్రామపంచాయతీల వారీగా ఓటర్ల జాబితా ముసాయిదా, పోలింగ్ స్టేషన్ల పబ్లికేషన్ వివరాలు వివరిస్తూ సంబంధిత రాజకీయ పార్టీ ప్రతినిధులకు తెలియజేశారు. ప్రస్తుతం మండలంలో 29 గ్రామపంచాయతీలు, 260 వార్డులు, కలిపి 36,967 మంది ఓటర్లు ఉన్నారని అధికారుల వివరాలు వెల్లడించాయి. ఈ సందర్భంగా ఓటర్ల జాబితా సవరణలపై ఎవరైనా అభ్యంతరాలు ఉంటే వాటిని తక్షణమే తెలియజేయాలని కోరారు. ఈ సమావేశానికి తహసిల్దార్ ఆజం అలీ, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రతినిధులు హాజరయ్యారు.

## పదవి విరమణ పొందిన ఉద్యోగులకు వీడ్కోలు సన్మానం

### రిజిస్ట్రార్ డాక్టర్ జి.ఈ.సిఎచ్ విద్యాసాగర్.




రాజేంద్ర నగర్,ఆగస్టు30(నేటి శుభోదయ): ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో అసిస్టెంట్ కంప్ట్రోలర్ (ఆడిట్)గా విధులు నిర్వర్తిస్తున్న ఎం.సుజాత,అసిస్టెంట్ కంప్ట్రోలర్ (పెన్షన్)గా



విధులు నిర్వర్తిస్తున్న ఎచ్.రాజశ్రీ శనివారం ఉద్యోగ విరమణ చేశారు.రాజేంద్రనగర్ లోని విశ్వవిద్యాలయం పరిపాలన భవనంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వీరిరువురిని రిజిస్ట్రార్ డాక్టర్ జి.ఈ.సిఎచ్ విద్యాసాగర్ ఘనంగా సన్మానించారు.వీరు చేసిన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు.వీరు తమ ఉద్యోగ జీవితంలో అంకితభావంతో విశ్వవిద్యాలయానికి సేవలు అందించారన్నారు.నిబద్ధతతో కష్టపడి పనిచేసే వారికి ఎప్పుడు గుర్తింపు లభిస్తుందని రిజిస్ట్రార్ డాక్టర్ జి.ఈ.సిఎచ్ విద్యాసాగర్ అన్నారు.ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ జాయింట్ రిజిస్ట్రార్ డి.శివాజి,విశ్వవిద్యాలయం అధికారులు,బోధన,బోధనేతర సిబ్బంది,ఔట్సోర్సింగ్ ఉద్యోగులు,సుజాత,రాజశ్రీల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## శాసనమండలి సభ్యునిగా మంత్రివర్గం సిఫారస్ చేయడం పట్ల హర్షం పాండురంగారెడ్డి

### తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ప్రొ. కోదండరాంకు తరిగి శాసనమండలి సభ్యునిగా గవర్నర్ కోటాకు మంత్రి వర్గం సిపారస్ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేసిన - కప్పాటి పాండురంగా రెడ్డి



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 30:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలో... పాండురంగారెడ్డి ఒక ప్రకటనలో... తెలియజేస్తూ....తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ఒక సందర్భంలో కెసిఆర్ కంటే మిన్నగా సబ్బండ వర్గాల ఉద్యమ నాయకుడిగా అభిమానం పొందిన ప్రొ. కోదండరాం పై బిఆర్ఎస్ ఎన్నికుట్రలు,కుతంత్రాలు చేసిన న్యాయవాదులకు కోట్లరూపాయలు ఖర్చు చేసి సుప్రీం కోర్టు తీర్పుతో తాత్కాలిక పైచాసిక అనందం పొందినా కాంగ్రెస్ ప్రభుత్వం శాసనమండలి సభ్యునిగా ప్రోపెసర్ కోదండ రామ్ సార్ ని ప్రతిపాదిస్తూ తిరిగి గవర్నర్ ని కోరడం హర్షంచ దగ్గ విషయం అని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్నయం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వివిధ వర్గాలను, ముఖ్యంగా మేధావులకు నమ్మకాన్ని కలించే ప్రయత్నంలో భాగంగానే ముఖ్యమ రేవంత్ రెడ్డి నిర్ణయం తీసుకున్నారని పాండురంగా రెడ్డి అన్నారు. కప్పాటి పాండురంగా రెడ్డి రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్

## ఆర్చరీ క్రీడాకారిణి చికితను సన్మానించిన జిల్లా కలెక్టర్

### విలువిద్య క్రీడలో బంగారు పతకం సాధించడం అభినందనీయం

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



మంథని /పెద్దపల్లి, ఆగస్టు-30 (నేటి శుభోదయ): విలువిద్య క్రీడలో అంతర్జాతీయ స్థాయిలో జరిగిన పోటీలలో బంగారు పతకం సాధించడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆర్చరీ క్రీడాకారిణి తానిపర్తి చికితను ప్రశంసించారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో తన చాంబర్ లో ఆర్చరీ క్రీడాకారిణి తానిపర్తి చికితను సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ... ఎలిగేడు మండలం సుల్తాన్ పూర్ గ్రామానికి చెందిన తానిపర్తి చికిత కెనడా వేదికగా జరిగిన విన్ని పెగ్ 2025 వరల్డ్ యూత్ ఛాంపియన్ షిప్ ఆర్చరీ పోటీల్లో అండర్ 21 మహిళల కాంపౌండ్ విభాగంలో 20 వయసు గల తానిపర్తి చికిత అగ్రశ్రేణి క్రీడాకారులను మట్టి కరిపించి స్వర్ణ విజేతగా నిలిచి భారతదేశ మొదటి మహిళా కాంపౌండ్ ఆర్చర్ గా సరికొత్త చరిత్ర సృష్టించడం మనందరికీ గర్వ కారణమని అన్నారు. తానిపర్తి చికిత సాధించిన విజయం జిల్లాలోని యువ క్రీడాకారులకు స్ఫూర్తిగా నిలిచి మరింత ఎత్తు అయిన శిఖరాలను అధిరోహించేందుకు ప్రేరణగా నిలుస్తుందని అన్నారు. క్రీడాకారిణి భవిష్యత్తులో ఆర్చరీ లో ఒలంపిక్స్ లో కూడా రాణించి భారత దేశానికి, పెద్దపల్లి జిల్లాకు మంచి పేరు తీసుకుని రావాలని అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలు తోడ్పాటు జిల్లా యంత్రాంగం తరపున అందిస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి సురేష్,ఆర్చరీ అసోసియేషన్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా సెక్రటరీ కొమురోజు శ్రీనివాస్ , పెద్దపల్లి జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ముస్త్యాల రవీందర్ సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ సెక్రటరీ అమెరిశెట్టి తిరుపతి, కుమార్ , సుల్తాన్పూర్ గ్రామస్తులు పాల్గొన్నారు.

## జాతీయ క్రీడా దినోత్సవంలో విజేతలకు బహుమతులు ప్రధానం

### రాజేంద్రనగర్ జోన్ డీసీపీ శ్రీనివాస్.




రాజేంద్ర నగర్,ఆగస్టు30(నేటి శుభోదయ): రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాలలో జాతీయ క్రీడా దినోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాజేంద్రనగర్ జోన్ డీసీపీ చి.శ్రీనివాస్ (ఐపీఎస్) హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు.తన ప్రసంగంలో ఆయన క్రీడల ప్రాముఖ్యత, శారీరక ఆరోగ్యం, క్రమశిక్షణ,జట్టు భావన,విద్యార్థి జీవనంలో క్రీడలు కలిగించే విలువల గురించి వివరించారు. చదువుతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యం ఇవ్వాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా వివిధ క్రీడా పోటీలు,ఆటలు నిర్వహించగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ పోటీల్లో విజేతలు,రన్నరప్‌లకు బహుమతులను శ్రీనివాస్ అందజేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ డా.గోవర్ధన్,ఓఎస్ఏ రామ్ రెడ్డి, క్రీడల ఇన్‌ఛార్జ్ సైదా నాయక్, ఫిజికల్ డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. కళాశాల విద్యార్థులు ఉత్సాహంగా ఈ కార్యక్రమంలో పాల్గొని క్రీడల ప్రాముఖ్యతపై అవగాహన పొందారు.




# మత సామరస్యానికి ప్రతీక - వినాయక చవితి వేడుక

## ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి

నేటి శుభోదయ బ్యూరో గుంటూరు: “భక్తి ప్రపత్తులు, సంస్కృతి సంప్రదాయాలకు మాత్రమే కాక సామాజిక చైతన్యానికి ప్రతీక వినాయక చవితి వేడుక” అని శాసనమండలి సభ్యులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి స్పష్టం చేశారు. అందుకే కులమతాలకు అతీతంగా అన్ని సామాజిక వర్గాల ప్రజలు ఈ పర్వ దినాన్ని సంతోషంగా జరుపుకుంటారని ఆయన వివరించారు. గుంటూరులో వినాయక చవితి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి.





ఈ సందర్భంగా నగరంలోని పలు ప్రాంతాల్లో కొనసాగుతున్న వినాయక చవితి వేడుకలకు ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి హాజరై వినాయకుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పలు చవితి పందిళ్ళ వద్ద అన్న ప్రసాద వితరణను ప్రారంభించారు. తొలుత మత సామరస్యానికి అసలు సిసలు నిర్వచనం చాటి చెప్పేలా గుంటూరు కంకరగుంట ఫ్లై ఓవర్ బ్రిడ్జి సమీపంలోని గాజుల వారి వీధిలో ముస్లిం సామాజిక వర్గానికి చెందిన కరీం లాలా అనే వైయస్సార్ స్టూడెంట్స్ యూనియన్ నేత ఏర్పాటు చేసిన వినాయకుడి విగ్రహాన్ని లేళ్ళ అప్పిరెడ్డి సందర్శించారు. అనంతరం బృందావన్ గార్డెన్స్, హౌసింగ్ బోర్డు కాలనీ, హనుమాన్ నగర్ 2వ లైన్, ఏటీ అగ్రహారం 12, 17 లైన్లు, రామిరెడ్డి నగర్ తదితర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక చవితి పందిళ్ళలో కొలువుదీరిన గణనాధులను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ, వినాయక చవితి వేడుకల నేపథ్యంలో వాడవాడల్లో మత సామరస్యం వెల్లి విరుస్తోందని తెలిపారు. ఎక్కడ చూసినా అన్ని వర్గాల ప్రజలు సమిష్టిగా ఈ వేడుకలు జరుపుకుంటున్నట్లు ఆయన చెప్పారు. ఇది సమాజానికి ఎంతో శ్రేయస్కరమని ఆయన అభిప్రాయపడ్డారు. అసలు అందరినీ ఒక్కటి చేసేవే పండుగలని ఆయన పేర్కొన్నారు. ప్రత్యేకించి వినాయక చవితి వేడుకలు తరతమ బేధాలు, చిన్నా పెద్దా తారతమ్యాలతో పాటు కుల మతాల అడ్డుగోడలను సైతం బద్దలు కొడుతుందన్నారు. ప్రతి ఒక్కరిలో సమిష్టి తత్వంతో పాటు సామాజిక చైతన్యాన్ని పెంపొందిస్తాయని ఎమ్మెల్సీ లేళ్ళ అప్పిరెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు షేక్ రోషన్, అచ్చాల వెంకటరెడ్డి, పడాల సుబ్బారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ ఛైర్మన్ బత్తుల దేవానంద్, ఆయా మండపాల నిర్వాహకులు యడ్లపల్లి సాంబశివరావు, సాయి, మోహన్, వంగా తరుణ్‌కుమార్ రెడ్డి, నాగండ్ల ఓంకారేశ్వరరావు, పసుపులేటి రామకృష్ణ, అరవింద్, లక్ష్మీ, అన్వేష్, రామకృష్ణారెడ్డి, సుబ్బారెడ్డి, రమణయ్య, బొమ్మల నాగరాజు, నూకరాజు, కోటేశ్వరరావు, స్థానిక నేతలు సురసాని వెంకటరెడ్డి, వనజాక్షి, సీతారామిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, యర్రం కృష్ణారెడ్డి, పార్టీ నేతలు ఓర్చు శ్రీనివాసరావు, పరిశపోగు శ్రీనివాసరావు, పానుగంటి చైతన్య, షేక్ రబ్బానీ, కౌండిన్య తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 2, 3 తేదీలలో ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల కోసం ప్రత్యేక శిబిరం నిర్వహణ....

### జిల్లా విద్యాశాఖ అధికారి బి.మాధవి



మంథని /పెద్దపల్లి, ఆగస్టు -30 , నేటిశుభోదయ : సెప్టెంబర్ 2, 3 తేదీలలో ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల కోసం ప్రత్యేక శిబిరం నిర్వహిస్తున్నామని జిల్లా విద్యాశాఖ అధికారి బి.మాధవి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పెద్దపల్లి జిల్లాలో ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల (సి.డబ్ల్యూ.ఎస్.ఎన్) కోసం సెప్టెంబర్ 2, 3 తేదీలలో అమర్ చంద్ కళ్యాణ మండపంలో శిబిరం నిర్వహిస్తున్నామని, దీనిని అందరూ వినియోగించుకోవాలని అవసరమైన పిల్లలు తమ తల్లిదండ్రులు నాయకులతో హాజరుకావాలని తెలిపారు. ప్రత్యేక శిబిరానికి వికలాంగత స్పష్టంగా కనిపించే రెండు పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలు, రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన వికలాంగుల ధ్రువీకరణ పత్రం, ధ్రువీకరణ పత్రం లేని వారు ప్రభుత్వ వైద్యుడు ఇచ్చిన సర్టిఫికెట్ ను సంబంధిత హెడ్మాస్టర్ ధ్రువీకరించి తీసుకొని రావచ్చు, ఆదాయ ధ్రువీకరణ పత్రం లేదా రేషన్ కార్డు, ఆధార్ కార్డు తీసుకొని రావాలని అన్నారు. సెప్టెంబర్ 2న ధర్మారం ,జూలపల్లి ,ఎలిగేడు సుల్తానాబాద్, ఓదెల, శ్రీరాంపూర్ ,పెద్దపల్లి సెప్టెంబర్ 3న రామగుండం, అంతర్గాం,పాలకుర్తి ,రామగిరి కమాన్ పూర్ ,మంథని, ముత్తారం మండలాల విద్యార్థులు హాజరు కావాలని విద్యాశాఖ అధికారి ప్రకటనలో పేర్కొన్నారు.

## గంగమ్మ ఒడికి... చిన్నారుల గణనాథుడు

### పోతురాజ్ హనీష్ అయాన్ష్ బ్రదర్స్ ఆధ్వర్యంలో... గంగమ్మ వడికి గణనాథుడు



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 30:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ కందుకూరు మండల కేంద్రంలోని కోలాన్ గూడా గ్రామంలో.... పోతురాజు అనీష్ అయాన్ష్ ఆధ్వర్యంలో.. గంగమ్మ ఒడికి గణనాథుని.. చిన్నారులతో.. అంగరంగ వైభవంగా గణనాథుని తన తల్లి అయినటువంటి.. గంగమ్మ తల్లి వడికి.. చేర్చడం కోసం పిల్లలు పెద్ద ఎత్తున తరలివచ్చి గణనాథుని నిమజ్జనానికి తీసుకెళ్లడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో... చిన్నారులు మరియు చిన్నారుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది

## ఒకే రోజు రెండు అంత్యక్రియలు పూర్తి చేసిన యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్



యాడికి ఆగస్టు 30 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ ( నేటి శుభోదయ తెలుగు దినపత్రిక ): మండల కేంద్రంలో గత ఐదు సంవత్సరాలుగా తమ సేవలు కొనసాగిస్తున్న యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ వారు శనివారం ఇద్దరి అంత్యక్రియల కార్యక్రమాలు పూర్తిచేసి చివరి మజిలీకి చేర్చడం జరిగిందని మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ప్రెసిడెంట్ బండారు బాలకృష్ణ తెలియజేశారు. వివరాల మేరకు... మెయిన్ బజార్ తేరు మిద్దె వద్ద యాడికిలో భిక్షాటన చేస్తూ బతుకుతున్న ఒక వ్యక్తి అనారోగ్యంతో మరణించడం జరిగింది. మరణించిన వ్యక్తి ఎవరో ఏమిటో కూడా ఎటువంటి ఆనవాళ్లు లేవు. అక్కడ ఉన్న స్థానికులు పోలీసు వారికి సమాచారం ఇవ్వడంతో, పోలీస్ వారు యాడికి మే హెల్ప్ యు ఫౌండేషన్ వారికి సమాచారం ఇవ్వడం జరిగింది . యాడికిలో వినాయక నిమజ్జనం ఉండడం చేత వెంటనే ఫౌండేషన్ సభ్యులు అక్కడికి వెళ్లి అనాధ అంత్యక్రియలు పూర్తి చేయడం జరిగింది.అంత్యక్రియల ఖర్చులకు గాను దడియాల ఆదినారాయణ 500 రూపాయలు, మరొక పేరు చెప్పని దాత 400 రూపాయలు అందజేయడం జరిగింది. యాడికి పంచాయతీ సిబ్బంది గుంత తవ్వడం జరిగింది. ఈ అంత్యక్రియల కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, రైటర్ శివ పాల్గొన్నారు. మరొక కార్యక్రమంలో యాడికి పాత పోలీస్ స్టేషన్ వద్ద నివాసం ఉంటున్న కరణం సుబ్బారావు, అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఇతనికి ఒక కూతురు ఉన్న ఆమె కెనడాలో ఉండడం చేత ఇక్కడికి రావడం వీలుకాక అంత్యక్రియలు ఎవరో ఒకరి చేత పూర్తి చేయాలని తెలపడం జరిగింది. సుబ్బారావు అన్న యాడికి మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ వారికి సమాచారం ఇవ్వడంతో అక్కడికి వెళ్లి సుబ్బారావు అంత్యక్రియలను పూర్తి చేయడం జరిగింది. ఈ అంతిమయాత్ర కార్యక్రమాలలో బండారు బాలకృష్ణ, ఆలూరు చంద్రశేఖర్ రెడ్డి, సాయివరపు నాగరాజు, కావలి సుధాకర్ (వెంకటాం పల్లి) , బడిగించల వేణు,బోయ అశోక్ కుమార్, పాల్గొనడం జరిగింది.







## రోడ్డుకు ఇరు వైపులా ఎత్తైన మొక్కలను నాటాలి

### 7 రోజులలో 40 వేల మొక్కల అవెన్యూ ప్లాంటేషన్ పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



మంథని /పెద్దపల్లి, ఆగస్టు-30, నేటిశుభోదయ : పెద్దపల్లి జిల్లాలోని రోడ్లకు ఇరు వైపులా ఎత్తైన మొక్కలు నాటి గ్రీనరీ పెంచాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ వన మహోత్సవం కార్యక్రమం పై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... వన మహోత్సవ కార్యక్రమం క్రింద జిల్లాలో గ్రీనరీ పెంచేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. రాబోయే 7 రోజులలో జిల్లా వ్యాప్తంగా ఉన్న రోడ్లకు ఇరు వైపులా 40 వేల వరకు ఎత్తయిన మొక్కలు నాటాలని కలెక్టర్ సూచించారు. మొక్కల సంరక్షణ కోసం సహాయ కర్ర, టీ గార్డ్ తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని అన్నారు. అవెన్యూ ప్లాంటేషన్ లో మొక్కలకు రెగ్యులర్ గా నీటి సరఫరా జరిగేలా చూడాలని అన్నారు. అవెన్యూ ప్లాంటేషన్ లో మొక్కలు ఎండి పోతే వెంటనే రిప్లేస్ చేయాలని అన్నారు. మొక్కల సంరక్షణ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే అధికారులపై చర్యలు తీసుకుంటానని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ నరేందర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎం.కాళిందిని, జిల్లా అటవీ అధికారి శివయ్య, డిపిఓ వీర బుచ్చయ్య , ఎంపీడీవోలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## కోతుల బెడద తో... జనం అవస్థలు



ఏన్కూర్, నేటి శుభోదయం::: ఏన్కూర్ మండలంలోని పలు గ్రామాలలో కోతుల బెడదతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. విధులలో గుంపులు గుంపులుగా సంచరిస్తూ ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ గాయపరుస్తున్నాయి. దీంతో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. ప్రజలు పని మీద వెళ్లాలంటే అరి చేతిలో ప్రాణాలు పెట్టుకొని వెళ్లాల్సిన దుస్థితి ఏర్పడిందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కోతులు కరిచిన, గాయపరిచిన మూడు వ్యాక్సిన్ లు తీసుకోవాల్సిందే. కిరాణా సామాన్ల కు వెళ్లి వచ్చే లోపే ఇల్లంతా ఆగమాగం చేస్తున్నాయి. చివరికి ఇంటిలోకి చొరబడి అన్నం కూరలతో సహా అన్ని తింటున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు . అడ్డుకోబోయిన ఇంటి యజమానల మీద కోతులు దాడులు చేస్తున్నాయి. గత సంవత్సరం కాలం నుండి కోతుల జనాభా గణనీయంగా పెరిగింది. దీనికి కారణం అడవులు నరికి వేయటం వల్ల పల్లె దారులు పట్టి వీధుల్లో తిరుగుతూ జనాలను ఇబ్బందులకు గురవుతున్నారని దీంతో విధులలో తిరగలేక పోతున్నామంటూ మహిళలు ,పిల్లలు,పెద్దలు ఆందోళన చెందుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కోతులను పట్టి అడవిలో వదలాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## అసెంబ్లీ సమావేశాలు సిపిఎం పార్టీ నేతల అక్రమ అరెస్టులు

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సామెల్.

### అక్రమ అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరు.




ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ) ప్రతినిధి ఆగస్టు 30: అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ముందస్తు అరెస్టులు చేయడం సరికాదని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సామెల్ మాట్లాడుతూ, వర్షాకాలం అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో శనివారం ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లో సిపిఎం నాయకులను ముందస్తు అరెస్టు చేసి ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ కు తరలించారు. అదేవిధంగా యాచారం మండల పోలీస్ స్టేషన్, గ్రీన్ ఫార్మా సిటీ పోలీస్ స్టేషన్ మంచాల మండల పోలీస్ స్టేషన్ మా నాయకులను కార్యకర్తలను అక్రమంగా అరెస్టులు చేశారని అన్నారు.ప్రజా సమస్యల పరిష్కరించడంలో రేవంత్ రెడ్డి సర్కార్ తన చిత్తశుద్ధి చూపిస్తుందని ఎద్దేవ చేశారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడతారని ఇలాంటి అక్రమ అక్రమ అరెస్టులకు పాల్పడుతున్నారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోవడం లేదు. రైతు భరోసా కింద ఇచ్చే పెట్టుబడి సాయం రైతులకు పూర్తి స్థాయిలో ఇవ్వడం లేదు. గ్యాస్ సబ్సిడీ, మహిళ సాధికారిత పథకాలు అమలుకు నోచుకోవడం లేదు. గ్రామాల్లో సర్పంచులు లేక సమస్యలు పేరుకుపోతున్నాయి. ప్రత్యేక అధికారులు గ్రామాలను పర్యవేక్షించడం లేదు. రామోజీ ఫిలిం సిటీ ఆధీనంలో ఉన్న ఇళ్ల స్థలాల సమస్యను త్వరగా తేల్చాలని డిమాండ్ చేశారు. 2007లో దండు మైలారం సర్వే నెంబర్ 174 లో 106 మంది పేద ప్రజలకు ఇంటి పట్టాలు ఇచ్చిన వారికి ఇంటి స్థలం కేటాయించాలని డిమాండ్ చేశారు. కప్పపహాడ్ గ్రామంలో 98 ఎకరాలు మిగులు భూమిని సాగు చేసుకున్న ప్రజలకు పట్టాలివ్వాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే మల్రెడ్డి రంగారెడ్డి ప్రజా సమస్యలు పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సమస్యలు పరిష్కరించాలని లేనిపక్షంలో ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ముందస్తు అరెస్ట్ అయిన వారిలో సిపిఎం మండల కార్యదర్శి బుగ్గరాములు, యాచారం మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ, జిల్లా కమిటీ సభ్యులు పి అంజయ్య పి బ్రహ్మయ్య చందు నాయక్ , పెద్దలు,సిపిఎం నాయకులు స్వప్న, అరుణ, యాదగిరి, దశరథ,రామోజీ ఫిలిం సిటీ ఇళ్ల స్థలాల బాధితులు బాలరాజ్, పుష్ప, కాంతమ్మ, బాలమణి, మణెమ్మ, భారతమ్మ తదితరులు ఉన్నారు.



## రెగ్యులరైజ్ చేయించుకోకపోతే, వాటికి ప్రభుత్వ సేవలను మరియు రిజిస్ట్రేషన్ నిలిపివేయుతంతో పాటు చట్టపరమైన చర్యలు కూడా తీసుకుంటామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు



నేటి శుభోదయ బ్యూరో గుంటూరు: గుంటూరు నగరంలో అనధికారిక లే అవుట్లు, ప్లాట్లు యజమానులు, ప్లాట్ల క్రమబద్ధీకరణ పథకం 2020 లో రెగ్యులరైజ్ చేయించుకోకపోతే, వాటికి ప్రభుత్వ సేవలను మరియు రిజిస్ట్రేషన్ నిలిపివేయుతంతో పాటు చట్టపరమైన చర్యలు కూడా తీసుకుంటామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు శనివారం ఒక ప్రకటనలో తెలియచేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, నగరంలో అనధికార లే అవుట్లు మరియు ప్లాట్ల యజమానులు విధిగా యల్.ఆర్.యస్ నందు క్రమబద్ధీకరించుకోవాలని, లేకుంటే నగర పాలక సంస్థ అందించే మౌలిక సదుపాయాలైన త్రాగు నీటి సరఫరా, బిల్డింగ్ ప్లాన్ల మంజూరు, భూగర్భ డ్రైన్లు, స్ట్రీట్ లైటింగ్, విద్యుత్ సరఫరా తదితర సేవలు నిలుపుదల చేయుట జరుగుతుందన్నారు. అంతేకాక లే అవుట్ల రిజిస్ట్రేషన్ చేయని భూములను, నిషేదిత భూముల జాబితాలో చేర్చి, రిజిస్ట్రేషన్లు కూడా నిలుపుదల చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికే సదరు ప్లాట్లలో అనుమతులు లేని నిర్మాణాలు చేసియున్న యెడల అపరాధరుసుముతో పాటు నిర్మాణాలు తొలగించుటకు చర్యలుంటాయన్నారు. కావున ప్రతి ఒక్కరు యల్.ఆర్.యస్ క్రింద అక్టోబర్ 24 లోపు భూములను క్రమబద్ధీకరించుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## చిన్న- సన్న కారు రైతులందరికీ యూరియా అందేలా పటిష్ట కార్యాచరణ....

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**గత వానాకాలం కంటే అధికంగా యూరియా సరఫరా**

**పెద్ద రైతులు ప్రత్యామ్నాయంగా నానో యూరియా ను వినియోగించాలి**

**ప్రస్తుత అవసరం మేరకు మాత్రమే యూరియా కొనుగోలు చేయాలి**

**యూరియా పంపిణీ, లభ్యత పై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్**



మంథని /రామగుండం, ఆగస్టు - 30, నేటిశుభోదయ : రామగుండం ప్రాంతం పరిధిలోని చిన్న - సన్న కారు రైతులందరికీ అవసరమైన మేర యూరియా అందుబాటులో ఉండేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శనివారం రామగుండం మున్సిపల్ కార్యాలయంలో యూరియా లభ్యత, పంపిణీ పై జిల్లా కలెక్టర్ రామగుండం, అంతర్గాం, పాలకుర్తి మండలాల వ్యవసాయ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మాట్లాడుతూ..... రామగుండం ప్రాంతంలో గత సంవత్సరం కంటే ప్రస్తుతం అధికంగా యూరియా సరఫరా చేసినప్పటికీ రైతుల వద్ద కొరత ఉండటానికి గల కారణాలు పరిశీలించాలని కలెక్టర్ తెలిపారు. ప్రతి గ్రామం పరిధిలో చిన్న సన్నకారు రైతులందరికీ యూరియా తప్పనిసరిగా అందేలా వ్యవసాయ అధికారులు పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. జిల్లాలోని పెద్ద రైతులు యూరియా కు ప్రత్యామ్నాయంగా నానో యూరియా వాడాలని కలెక్టర్ సూచించారు. రైతుల అవసరాల మేరకు యూరియా అందుబాటులో ఉందని, రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదిస్తూ జిల్లాకు అవసరమైన యూరియాను ఎప్పటికప్పుడు స్టాక్ తెప్పిస్తున్నామని, రైతులు ఎవరు అనవసర ఆందోళన చెందాల్సిన అవసరం లేదని అన్నారు. రైతులు యూరియా స్టాక్ పెట్టుకోకుండా ప్రస్తుత అవసరం మేరకు మాత్రమే కొనుగోలు చేయాలని, ముందుగా స్టాక్ పెట్టుకోవడం వల్ల యూరియా లోని శక్తి తగ్గిపోయి పంట దిగుబడి తగ్గుతుందని అన్నారు. ఈ సమావేశంలో మండలాల వ్యవసాయ అధికారులు బండి ప్రమోద్ కుమార్, కల్వల సతీష్, కొప్పుల ప్రకాష్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరు రిజిస్టర్ ఆఫీస్ ఎదుట నిరసన తెలియజేస్తున్న డాక్యుమెంట్ రైటర్స్...




నేటి శుభోదయ బ్యూరో గుంటూరు: గుంటూరు రిజిస్టర్ ఆఫీస్ ఎదుట దాదాపు 30 మందికి పైగా రోడ్డు బయట ఫుట్ పాత్ పై దాదాపు 10 సంవత్సరాల నుండి డాక్యుమెంటరీ చేస్తూ ప్రజలకి వారి పనులు త్వరగతి నా పూర్తిచేస్తూ వారి జీవనాధారాన్ని గడుపుతున్నారు అయితే గత వారం నుంచి జిఎంసి గుంటూరు మున్సిపల్ అధికారులు ఫుట్ పాత్ పై ఎవరు ఉండొద్దు ఖాళీ చేయండి అని చెప్పి వారిని పనిచేసుకోనివ్వకుండా ఇబ్బందులు పెడుతున్నారు అంటూ ఇక్కడ నుంచి ఖాళీ చేయండి అని మున్సిపల్ అధికారులు చెబుతున్నారు అయ్యా మాకు ఇదే జీవనాధారం ఏదో రోజుకి ఒకటి రెండు డాక్యుమెంటరీ చేసుకుంటే పూట గడుస్తుంది రోజుకు ఒక 500.. 600.. చొప్పున మేము సంపాదించుకుంటూ ఉంటాము ఈ రోడ్డు బయటే గొడుగు పెట్టుకొని వానకి ఎండకి ఎండుతూ మా జీవనాన్ని తాగిస్తూ ఉంటాము మాకు కమిషనర్ మా యందు దయ ఉంచి మాకు న్యాయం చేయండి సార్.. అంటున్న డాక్యుమెంట్ రైటర్స్. మా ఇటువంటి పరిస్థితిలో చాలామంది డాక్యుమెంట్ రైటర్స్ చెట్టు కింద పని చేస్తూ కాలం వెళ్లదేస్తూ ఉన్నారు.దయచేసి నాయకులు గాని మున్సిపల్ కమిషనర్ గాని మా యందు దయ ఉంచి మాకు రిజిస్టర్ ఆఫీస్ లో చాలా ఖాళీ స్థలం ఉన్నది అక్కడ మాకు ఒక షెల్టర్ లాగా ఏర్పాటు చేయవలసిందిగా గుంటూరు జిఎంసి కమిషనర్ కోరుతున్నాము.

## ఉద్యోగాలు ఇప్పిస్తామని జరిగే మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ప్రస్తుతం ఎటువంటి ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ ఉద్యోగాల భర్తీ చేయడం లేదు**

**దళారులను నమ్మి ఎవరు డబ్బులు చెల్లించ వద్దు**



**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

మంథని / పెద్దపల్లి, ఆగస్టు-30, నేటిశుభోదయ : ఉద్యోగాలు ఇప్పిస్తామని జరిగే మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం జిల్లాలోని ఏ ప్రభుత్వ శాఖ పరిధిలో ఔట్ సోర్సింగ్ కాంట్రాక్ట్ పద్ధతులలో నియామకాలు జరగడం లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వం ఒకవేళ వివిధ అవసరాల పై తాత్కాలిక ప్రాతిపదికన ఔట్ సోర్సింగ్ లేదా కాంట్రాక్ట్ పద్ధతులలో నియామకాలు చేపడితే కలెక్టర్ ఆధ్వర్యంలో అర్హతలు పరిశీలించి, పారదర్శకంగా ఎంపిక ప్రక్రియ జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ పద్ధతులలో ప్రభుత్వ ఉద్యోగాలు ఇప్పిస్తామని కొంతమంది దళారులు అమాయకుల వద్ద నుంచి డబ్బులు వసూలు చేస్తున్నట్లు తమకు సమాచారం అందిందని, నియామక ప్రక్రియలో డబ్బుకు, సిఫార్సులకు ఎక్కడ ఆస్కారం ఉండదని, ప్రజలు ఎవరు అనవసరంగా దళారులను నమ్మి మోసపోవద్దని, అనవసరంగా డబ్బును కోల్పోవద్దని కలెక్టర్ ప్రకటనలో పేర్కొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డులు పరిశీలించిన ఎమ్మెల్యే నసీర్

### గుంటూరు తూర్పులో 99 వేల కార్డులు



నేటి శుభోదయ బ్యూరో గుంటూరు: నిరుపేదలకు స్మార్ట్ కార్డుల ద్వారా పారదర్శకంగా నిత్యావసర సరుకులు పంపిణీ చేయబోతున్నామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనార్టీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గానికి మంజూరైన స్మార్ట్ రేషన్ కార్డులను శనివారం స్థానిక తూర్పు శాసనసభ్యుల వారి కార్యాలయంలో ఎమ్మెల్యే నసీర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గుంటూరు తూర్పు నియోజకవర్గానికి 99, 061 స్మార్ట్ కార్డులు మంజూరయ్యాయని తెలిపారు. వీటిని రేషన్ దుకాణాల వద్ద డీలర్లు, సచివాల సిబ్బంది ఆధ్వర్యంలో పంపిణీ చేయబోతున్నామని వెల్లడించారు.సంక్షేమ పథకాలకు రేషన్ కార్డులు తప్పనిసరైన నేపథ్యంలో ఈ కార్డుల పంపిణీ ద్వారా నిరుపేదలకు మేలు జరగబోతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో గుంటూరు ఈస్ట్ తహసీల్దార్ సుభాని, సివిల్ సప్లై డీటీ భాస్కర్ పాల్గొన్నారు.

## గణేష్ మండపాలను సందర్శించి ప్రత్యేక పూజలు

**గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్.**



రాజేంద్ర నగర్,ఆగస్టు 30(నేటి శుభోదయ):మణికొండ మున్సిపాలిటీలోని భక్తులుఏర్పాటుచేసిన గణేష్ మండపాల ను సందర్శించి వినాయకుని ఆశీస్సులు పొందడం జరిగిందని గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్ తెలిపారు. మణికొండ మున్సిపాలిటీలోని ఏర్పాటు చేసిన వినాయకులను దర్శించుకొని భక్తులందరూ సుఖ సంతోషాలతో ఆనందంగా ఉండాలని వేడుకోవడం జరిగిందన్నారు.గణేష్ నవరాత్రులలో భక్తులందరూ పాల్గొనడం ఎంతో శుభసూచకమని సనాతన ధర్మానికి ఆదర్శమని హిందువులందరూ చిన్న పెద్ద అని భేదం లేకుండా ఎంతో సంతోషంగా జరుపుకునే పండుగ కనుక సమాజంలో అందరూ కలిసిమెలిసి ఉండేందుకు ఐకమత్యంగా ఉండాలని మణికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కొండకళ్ళ నరేందర్ రెడ్డి కోరడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్,మాజీ కోఆప్షన్ మెంబర్ జ సిద్ధప్ప రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ మెంబర్ చిలుకూరి బీరప్ప,మణికొండ మున్సిపాలిటీ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు బి రవి కాంత్ రెడ్డి,వైస్ ప్రెసిడెంట్ వెంకటాచారి,మాజీ ఎంపీటీసీ ఎం రాఘవరెడ్డి,పోచమ్మ కాలనీ అధ్యక్షులు,రామకృష్ణారెడ్డి,మాజీ కౌన్సిలర్ కావ్య శ్రీరాములు,శైలజ,శ్రావణ్,గంగాధర్,మాజీ కో ఆప్షన్ మెంబర్ జయలక్ష్మి,కాలనీ కమిటీ మెంబర్స్ భక్తులు,తదితరులు పాల్గొన్నారు.



## లంబాడీలను,బంజారాలను ఎస్టీ జాబితా నుండి తొలగిస్తామనటం దారుణం

## గిరిజన సంఘాల రాష్ట్ర నాయకులు డా.పత్య నాయక్



ఆమనగల్లు,ఆగస్ట్ 30(నేటి శుభోదయ):లంబాడీలను, బంజారాలను ఎస్టీ జాబితాల నుండి తొలగించాలనడం తెలివితక్కువతనం అవుతుంది.కాంగ్రెస్ ఎమ్మెల్యే తెల్లం వెంకట రావు.మాజీ ఎంపీ సోయం బాపూరావు లాంటి వారి తాతలు దిగివచ్చిన ఎస్టీల నుంచి బంజారాలను,లంబాడిలను తీయలేరు ఎవరిన్ని కుట్రలు చేసినా ఏ ప్రభుత్వాలు వచ్చినా ప్రభుత్వం ఇచ్చిన హామీలను పక్క దారి పట్టించడానికి రాష్ట్రంలో ఏదో అలజడి సృష్టించడానికి చేసిన నాటకం బరాబర్ బంజారాలు, లంబాడీలు కష్టపడి పైకొచ్చే మనస్తత్వం ఉన్న వాళ్ళం ప్రభుత్వం ఇచ్చిన రిజర్వేషన్లను వినియోగించుకుంటూ చదువుకుంటూ వచ్చిన అవకాశాన్ని వినియోగించుకుంటూ అభివృద్ధి చెందుతున్నాం. ఇంకా తాండలలో చదువుకోడానికి స్కూలు లేక ఉండడానికి ఇల్లు లేక,తినడానికి తిండి లేక అమ్మాయిలు పుడితే అమ్ముకునే పరిస్థితి ఇంకా గిరిజన లంబాడి తాండలో ఉంది దీన్ని గుర్తించాలి.కానీ ప్రభుత్వ పెద్దలు కావాలని వారి వారి పార్టీలో ఉన్న ప్రజా ప్రతినిధులతో సుప్రీం కోర్టులో కేసు వేయించడం సమంజసం కాదు.లంబాడ బిడ్డలు,బంజారా బిడ్డలు తిరగబడితే ఆయా పార్టీలకు రాష్ట్రాలలో పుట్టగతులు ఉండవని గిరిజన సంఘాల రాష్ట్ర నాయకుడు ప్రత్యా నాయక్ హెచ్చరించడం జరిగింది.లంబాడీలు సారా ప్యాకెట్లకి,బిర్యానీ పొట్లాలకి అమ్ముడు పోయే జాతి కాదని స్వయం బాబురావు, తెల్లం వెంకటరావు లాంటి వారు ఆయా పార్టీల అధినేతలు ఆడిస్తున్న నాటకంలో భాగం కావద్దని పత్య నాయక్ హెచ్చరించడం జరిగింది.

## నూతన ఎంపీడీవో గా రంజిత్ కుమార్ బాధ్యతల స్వీకరణ



ఏన్కూర్ ,నేటి శుభోదయం:: ఏన్కూరు మండల ఎంపీడీవో గా బి. రంజిత్ కుమార్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది శాలువా తో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. వేంసూరు నుండిఎంపీఓ ఉన్న రిడి ప్లాయిమెంట్ ఏన్కూర్ మండల ఎంపీడీవో గా బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరు నగరంలో వాయు కాలుష్య నియంత్రణకు నగరపాలక సంస్థ ప్రణాళికాబద్ధంగా ఎండ్ టు ఎండ్ రోడ్ల నిర్మాణం, మిషన్ గ్రీన్ గుంటూరు ద్వారా పచ్చదనం పెంపు వంటి చర్యలు తీసుకుంటుందని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు



నేటి శుభోదయ బ్యూరో గుంటూరు: శనివారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో నేషనల్ ఎయిర్ క్లీన్ ప్రోగ్రాం (ఎన్.క్యాప్)లో భాగంగా నగరంలో చేపట్టాల్సిన అంశాలపై వివిధ శాఖల అధికారులతో కమిషనర్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో వాయు కాలుష్యం తగ్గించి, ఆహ్లాదకరమైన వాతావరణంను ప్రజలకు అందించేందుకు మిషన గ్రీన్ గుంటూరులో భాగంగ దశల వారీగా 5 లక్షల మొక్కలు నాటేలా కార్యాచరణ సిద్ధం చేశామన్నారు. నగరంలో నూతనంగా చేపట్టే రోడ్లను ఎండ్ టు ఎండ్ ఏర్పాటు చేస్తున్నామని, నగర పరిధిలోని ఆర్%డ%బి రోడ్లను కూడా జిఎంసికి కేటాయించాలని కౌన్సిల్ ల్లో తీర్మానం చేసి ప్రభుత్వానికి పంపామన్నారు. తద్వారా ప్రధాన రోడ్లలో కాలుష్య నియంత్రణ చర్యలు పటిష్టంగా చేపట్టడానికి వీలు కల్గుతుందన్నారు. ఇప్పటికే రోడ్ల పై పడిన వర్షం నేరుగా డ్రైన్ ల్లోకి వెళ్లకుండా అడ్డుగా ఉన్న ఆక్రమణల తొలగింపు చేపట్టామని తెలిపారు. ప్రొఫెసర్ బాల ప్రసాద్ సూచనల మేరకు రానున్న కాలంలో గుంటూరు నగరాన్ని కాలుష్య రహిత వాతావరణ నగరంగా తీర్చిదిద్దుకోవడానికి అధికారులు, ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో కలిసి కృషి చేస్తామని తెలిపారు.సమావేశంలో జిఎంసి ఇంచార్జి ఎస్ఈ సుందర్రామిరెడ్డి, ప్రొఫెసర్ బాలప్రసాద్(ఆంధ్రా యూనివర్సిటీ),డిఎఫ్ఓ హిమశైలజ,జిల్లా పరిశ్రమల శాఖ డిడి మధుసూధన్ రెడ్డి, ఇంచార్జి డిఎస్ఓ కె.శ్రీనివాస్, ఆర్టీఓ కే.శ్రీహరి, ఏఓ సునీల్ కుమార్,ఏపిపిసిబి అనలిస్ట్ వెంకటేశ్వరరావు, కన్సల్టెంట్ కోమలి తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిలోనుండి బిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు

**పెద్దపులి నాగారం గ్రామ యువకులు బిజెపి పార్టీ నుండి**

**మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో... బిఆర్ఎస్ పార్టీలో చేరారు**



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 30:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల బీజేపీ పార్టీకి షాక్ ఇచ్చి సబితమ్మ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరిన బీజేపీ నాయకులు పెద్దపులినాగారం గ్రామానికి చెందిన బీజేపీ యూత్ అధ్యక్షులనితో సహా బీజేపీ నాయకులు కార్యకర్తలు పిఎసిఎస్ చైర్మన్ మంచే పాండు యాదవ్ మాజీ సర్పంచ్ బండారు లావణ్య లింగంఆధ్వర్యంలో మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి బిఆర్ఎస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..



## మండల స్థాయి క్విజ్ క్లబ్ పోటీలు

### మండల విద్యాధికారి పోతు ప్రభాకర్




మంథని / ధర్మారం, ఆగస్టు-30, నేటి శుభోదయ : పెద్దపల్లి జిల్లా విద్యాశాఖ ఆదేశాల మేరకు మండల స్థాయి గణిత , సైన్స్ క్విజ్ క్లబ్ పోటీలను మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో శుక్రవారం నిర్వహించారు. ఈ పరీక్షల ప్రశ్న పత్రాన్ని ఎంఈఓ విడుదల చేసి విద్యార్థులంతా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించినప్పుడు ఆసక్తికరంగా పాల్గొనాలనీ ఉపాధ్యాయులు అందించిన విషయ పరిజ్ఞానాన్ని అందుకొని ఇలాంటి కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొనాలని సూచించారు. మండలంలోని వివిధ ప్రాథమికోన్నత స్థాయి నుండి 28 మంది విద్యార్థులు, ఉన్నత స్థాయి నుండి 22 మంది విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొన్నారు. జిల్లా విద్యాశాఖ, గణిత భౌతిక శాస్త్ర, జీవశాస్త్ర ఫోరముల నుండి రిసోర్స్ పర్సన్లు పరీక్షలు నిర్వహించాగా సెకండరీ స్థాయి నుండి ఏంపల్లి జోషిత ప్రథమ స్థానం, ద్వితీయ స్థానంలో పస్పూనూటి జశ్విత, కె.వి సుభాషిని, ఎన్. సాయికుమార్, కె. ప్రణయ్ లు ఎలిమెంటరీ విభాగం నుండి టీ.వర్షిని, బి. అనిల్ కుమార్, కే .శ్రీ నిత్య ,ఎం. రిషిక, ఎన్. ఇంద్ర ప్రియదర్శిని. మండల స్థాయి పోటీలలో ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా విజేతలకు ఎంఈవో సర్టిఫికెట్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఏ.శీల , రిసోర్స్ పర్సన్ లు కృష్ణమోహన్, విజయ్, రఘురాం రెడ్డి వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు,సిఆర్పి బట్టు కుమారస్వామి పాల్గొన్నారు.



## వీర్లంకపల్లి అభయాంజనేయ స్వామి ఆలయానికి "కంబాల" లక్ష రూపాయలు విరాళం



గోకవరం నేటి శుభోదయ: గోకవరం మండలం వీర్లంక పల్లి గ్రామంలోని 54 అడుగుల అభయాంజనేయ స్వామి విగ్రహానికి విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు లక్ష రూపాయలు విరాళం అందజేశారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ వీర్లంక పల్లి గ్రామంలో 54 అడుగుల అభయాంజనేయ స్వామి విగ్రహం ఏర్పాటుకు 10 లక్షలు రూపాయలు భారీ విరాళం ప్రకటించడం జరిగిందన్నారు. దీనిలో భాగంగా ఇది వరకే మూడు లక్షల రూపాయలు విరాళం అందజేయడం జరిగిందన్నారు. ఇపుడు మరో లక్ష రూపాయలు విరాళం చెక్కును శనివారం తంటి కొండ రోడ్డులోని సీఎండీ కార్యాలయం వద్ద కమిటీ సభ్యులకు అందజేశారు. అలాగే పర్యావరణ పరిరక్షణ కృషి చేయాలనే సంకల్పంతో మన ప్రధాని నరేంద్ర మోడీ స్ఫూర్తితో రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, రాజమండ్రి ఎంపీ దగ్గుపాటి పురందేశ్వరి కాకినాడ, తూర్పుగోదావరి జిల్లాల అధ్యక్షులు బిక్కిన విశ్వేశ్వరరావు పిక్కి నాగేంద్ర ఆదేశాల మేరకు పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని కోరుతూ తన వద్దకు సహాయ కోసం వచ్చే వారికి మొక్కలు పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కంబాల యువసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు ఉంగరాల మణిరత్నం, ప్రగఢ ప్రభ, మండే గౌతమ్, అభయాంజనేయ స్వామి ఆలయ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు...

## నాలుగో రోజుకు చేరుకున్న గణపతి నవరాత్ర మహోత్సవాలు

### శ్రీ వీర గణపతిగా దర్శనమిచ్చిన స్వామివారు



గుడివాడ, ఆగష్టు 30 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ) పట్టణంలో ప్రాముఖ్యత కలిగిన మెయిన్ రోడ్డులోని శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానంలో గణపతి నవరాత్ర మహోత్సవాలు నాలుగో రోజుకు చేరుకున్నాయి. శనివారం శ్రీ వీర గణపతి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చిన స్వామివారికి వేద పండితులు విశేష పూజా కార్యక్రమాలు నిర్వహించారు. వేడుకల్లో భాగంగా శివ జ్యోతి నృత్యాలయం కళాకారులు నిర్వహించిన కూచిపూడి, జానపద నృత్య ప్రదర్శనలు భక్తులను ఆకట్టుకున్నాయి. కళాకారులకు దేవస్థానం చైర్మన్ సాయన రాజేష్, ఈవో యార్లగడ్డ వాసు దేవదాయ శాఖ సర్టిఫికెట్లను అందించారు. ఉత్సవాల ఐదో రోజు ఆదివారం శ్రీ పంచముఖ అలంకారంలో స్వామివారు భక్తులకు దర్శనమిస్తారని కమిటీ చైర్మన్ సాయన రాజేష్, ఈవో యార్లగడ్డ వాసు తెలియజేశారు. ప్రతిరోజు సాయంత్రం వేళల్లో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉత్సవ వేడుకల్లో కమిటీ సభ్యులు , లోయ వాసు, పంచమర్తి శ్రీనివాసరావు, రమణమూర్తి, పోతురాజు, వీరమాచినేని శైలజ, విజయలక్ష్మి, శారద, దుర్గ భవాని, గణపతి శాస్త్రి, పెద్ద సంఖ్యలో భక్తులు స్వామివారిని దర్శించుకుని పూజలు చేశారు.

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి



### సీఎంకు నిజామాబాద్ జిల్లాలో,రూరల్ నియోజకవర్గంలో వరద నష్టం గురించి వివరణ

### వరద నష్టం ఎంత జరిగిందో అంచనా వేయాలని కలెక్టర్ కు సిఎం ఆదేశాలు

నిజామాబాద్‌జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్: ఆగష్టు 30(నేటి శుభోదయ): హైదరాబాదులో శాసనసభ సమావేశం అనంతరం సీఎం రేవంత్ రెడ్డిని నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతి రెడ్డి కలవడం జరిగింది.నిజామాబాద్ జిల్లాలో జరిగిన వరద నష్టం గురించి సీఎం రేవంత్ రెడ్డికి వివరించడం జరిగింది.సీఎం రేవంత్ రెడ్డితో నిజామాబాద్ జిల్లాలో,నిజామాబాద్ రూరల్ నియోజవర్గంలో గత రెండు రోజులుగా కురిసిన వర్షం వల్ల పంటలు,రోడ్లు,విద్యుత్,కరెంటు స్తంభాలు,బ్రిడ్జ్ లు ఎంత నష్టం జరిగిందో సీఎంకు వివరించడం జరిగిందని తెలిపారు.అలాగే పంచాయతీరాజ్ శాఖ,వ్యవసాయ శాఖ,ఇరిగేషన్ శాఖ,విద్యుత్ శాఖ,రోడ్ల భవనాలు శాఖలు సమన్వయంతో పనిచేసి నిజామాబాద్ జిల్లాలో,నిజామాబాద్ రూరల్ నియోజవర్గంలో ఎంత వరద నష్టం జరిగిందో అంచనా వేసి సీఎంకు పంపాలని ఇప్పటికే కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారని అన్నారు.నిజామాబాద్ రూరల్ నియోజకవర్గంలో జరిగిన ఆస్తి నష్టం,పంట నష్టం,రోడ్లు కరెంటు స్తంభాలు ట్రాన్స్ఫార్లు ధ్వంసం గురించి సీఎంకు వివరించారు.సిఎం సానుకూలంగా స్పందించి నిజామాబాద్ జిల్లా కలెక్టర్ కు అన్ని శాఖల సమన్వయంతో వరద వల్ల పూర్తి నష్టాన్ని అంచనాలు వేసి నివేదిక ఇవ్వాలని ఆదేశాలు జారీ చేశారని ఆయన అన్నారు.హైదరాబాదులో సోమవారం రోజు సీఎం జిల్లాలో జరిగిన వరద నష్టం పై కలెక్టర్లతో రివ్యూ చేస్తున్నారని రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి తెలిపారు.

# పోలీసు శాఖలో చేసిన సేవలు మరువలేనివి

### ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పదు

### పోలీసు కమిషనర్ పి.సాయిచైతన్య




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:ఆగస్టు 30(నేటి శుభోదయ): పోలీస్ శాఖలో ఎంతో పనివత్తిడితో విధులు నిర్వహించి ఎలాంటి రిమార్కు లేకుండా పదవి విరమణ చేయడం ఎంతో గోప్ప విషయమని, ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పదని పోలీసు కమిషనర్ పి.సాయిచైతన్య అన్నారు.నిజామాబాద్ పోలీసు కమిషనరేట్ లో శనివారం వీఆర్ లో ఉన్న సర్కిల్ ఇన్స్ పెక్టర్ డి.ఎల్లయ్య గౌడ్,సి.సి.ఆర్.బిలో ఉన్న ఎస్సై తాళ్ళ నర్సింలు,టాస్క్ ఫోర్స్ హెడ్ కానిస్టేబుల్ ఎల్.యాకుబ్ రెడ్డి శనివారం పదవి విరమణ " పొందారు.వీరికి పోలీసు కమిషనర్ శాలువలతో సత్కరించి" పదవి విరమణ శుభాకాంక్షలు సర్టిఫికేటు (జ్ఞాపికలతో) " ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా సీపీ సాయి చైతన్య మాట్లాడుతూ ప్రతీ ప్రభుత్వ ఉద్యోగికి పదవి విరమణ తప్పక ఉంటుందని,మీరు డిపార్టుమెంట్ కు చేసిన సేవలు ఎంతో ఘనసీయమన్నారు.పదవి విరమణ అనంతరం మీకు ఎలాంటి అవసరం వచ్చిన మీకు ఎల్లవేళల సహాయపడుతామని మీరు మీ కుటుంబ సభ్యులు అయురారోగ్యాలతో ఉండాలని,మీ పిల్లల భవిష్యత్తు భాగుండాలని ఆకాంక్షించారు.ఈ వీడ్కోళ్లు కార్యక్రమంలో అదనపు పోలీస్ కమిషనర్ (అడ్మిన్) బస్వారెడ్డి,రిజర్వు ఇన్స్పెక్టర్స్ శ్రీనివాస్,తిరుపతి,ఆఫీస్ సూపరింటెండెంట్ లు శంకర్, బషీర్ అహ్మద్,షకీల్ పాషా, పదవి విరమణ వారి కుటుంబ సభ్యులు హజరయ్యారు.

# వేద పాఠశాల అభివృద్ధి కి సుంకిరెడ్డి కృషి

### ఆధ్యాత్మిక వారసత్వాన్ని కాపాడుకోవాలి

### చుక్కాపూర్,శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి,వేద పాఠశాల అభివృద్ధికి హామీ..



నేటిశుభోదయ/తలకొండపల్లి : రంగారెడ్డి జిల్లా,కల్వకుర్తి నియోజకవర్గ పర్యటనలో బాగంగా తలకొండపల్లి మండలం,చుక్కాపూర్ గ్రామం శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజా కార్యక్రమానికి హాజరైన..ఐక్యత ఫౌండేషన్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి దేవాలయంలో ఏర్పాటు చేసిన పూజా కార్యక్రమంలో పాల్గొని,తదనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించి,స్వామి వారి ఆశీస్సులతో ప్రజలందరు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకోవడం జరిగింది.ఈ సందర్భంగా..ఆలయ ప్రాంగణంలో నిర్మిస్తున్న వేద పాఠశాలను సందర్శించిన సుంకిరెడ్డి మాట్లాడుతూ..మన ఆధ్యాత్మిక వారసత్వ పరిరక్షణలో బాగంగా వేద విద్య పాఠశాలలు చాలా అవసరమని,వాటి పునర్నిర్మాణాలు మన బాధ్యత,చుక్కాపూర్ శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయ ప్రాంగణంలో నిర్మిస్తున్న వేద పాఠశాల అభివృద్ధికి తన వంతు సహకారంగారూ.3,00,000/-(మూడు లక్షలతో) గ్రానైట్ వర్క్ పూర్తి చేస్తామని తెలియజేశారు..ఈ సందర్భంగా..వేద పాఠశాల ఫౌండర్ వెంకటేశ్వర శర్మ గారు మాట్లాడుతూ..నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్నో గొప్ప దేవాలయాల పునర్నిర్మాణాలకు పెద్ద ఎత్తున సహాయ సహకారాలు అందిస్తూ,ధర్మ రక్షణకు కృషిచేస్తున్న సుంకిరెడ్డి మా వేద పాఠశాలను సందర్శించి అభివృద్ధికి అభివృద్ధికి తోడ్పాటును అందిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలుపుతూ,వారు శ్రీ లక్ష్మీ చెన్నకేశవస్వామి ఆశీస్సులతో ఇంకా ఉన్నత శిఖరాలను చేరుకోవాలని కోరుకుంటున్నామని తెలియజేశారు..గ్రామస్తుల కోరిక మేరకు గ్రామంలోని రేణుక ఎల్లమ్మ దేవాలయాన్ని సందర్శించి ఆలయ అభివృద్ధికి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు..ఈ కార్యక్రమంలో..ఆలయ ఫౌండర్ వెంకటేశ్వర శర్మ,గ్రామస్తులు పోచయ్య,కృష్ణయ్య, నరసింహా, మల్లయ్య,వెంకటయ్య,యాదయ్య,జంగయ్య,కృష్ణయ్య,అశోక్,శ్రీను,సిద్దు,వీరయ్య,మల్లయ్య, శ్రీనివాస్, బాలయ్య, చంద్రయ్య,నవీన్,శివ,రాజేష్,లక్ష్మయ్య,దశరథం తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు



మంథని రూరల్, ఆగష్టు-30, నేటిశుభోదయ : మంథని మండలం గోపాల్ పూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దాసరి చంద్రమౌళి ఇటీవల అనారోగ్యంతో చనిపోగా వారి కుటుంబ సభ్యులను, రౌతు నారాయణ ఇటీవలే చనిపోగా వారి కుటుంబ సభ్యులని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు.

# ఘనంగా కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు మందాడి రాఘవరెడ్డి జన్మదిన వేడుకలు

### శుభాకాంక్షలు తెలిపిన మొయినాబాద్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ నాయకులు



చేవేళ్ల నేటి శుభోదయ ప్రతినిధి ఆగస్టు 30: మొయినాబాద్ మున్సిపాలిటీ పెద్ద మంగళారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మందాడి రాఘవరెడ్డి జన్మదిన వేడుకలు శనివారం నాడు మొయినాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని ఘనంగా జన్మదిన వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ అమ్మ నాన్నలు జన్మనిస్తే సమాజం మనల్ని గౌరవిస్తుందని సేవకుడే నాయకుడిగా ఎదగాలని ప్రతి ఒక్కరు మందాడి రాఘవరెడ్డిని ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బొడ్డ జంగయ్య,ఎత్ బార్ పల్లి గ్రామ మాజీ ఉప సర్పంచ్ మేకగూడెం బిక్షపతి, సురంగల్ పిఎసిఎస్ డైరెక్టర్ ఉప్పరి శ్రీనివాస్, అలిండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బేగరి రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మందాడి చంద్రారెడ్డి, పెద్ద మంగళార మాజీ ఎంపీటీసీ నాగరాజు, నక్కలపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు చాకలి అంజి, షాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మహేందర్ రెడ్డి, సురంగల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కమ్మరి యాదగిరి చారి, హిమత్ నగర్ మాల రాజు, ఎత్ బార్ పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాలని దాసు, తదితరులు పాల్గొన్నారు

# గణపతి మండపాలు, అన్న సమారాధన కార్యక్రమాలకు కంబాల విరాళాలు...

గోకవరం నేటి శుభోదయ: వినాయక చవితి సందర్భంగా జగ్గంపేట, రాజానగరం, రంపచోడవరం మూడు నియోజకవర్గాల్లో ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన గణపతి మండపాలకు, వినాయక చవితి మహోత్సవాలు పురస్కరించుకొని నిర్వహించే అన్న సమారాధన కార్యక్రమాలకు విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు శనివారం





విరాళాలు అందజేశారు. స్థానిక ట్రాక్టర్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో యూనియన్ కార్యాలయంలో ఏర్పాటు చేసి గణపతి మండపం వద్ద నిర్వహించే అన్న సమారాధన కార్యక్రమానికి 25,000 వేలు రూపాయలు విరాళం అందజేశారు. అలాగే స్థానిక కేర్ హాస్పటల్ సమీపంలో ఆచంట బాబీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వినాయక మండపానికి 5,000 వేలు రూపాయలు, గోకవరం మండలం కృష్ణుని పాలెం గ్రామంలోని గణపతి మండపాలకు 10,000 వేలు రూపాయలు, కోరుకొండ మండలం దోసకాయలపల్లి గ్రామంలో చిన్నారులు ఏర్పాటు చేసిన మండపానికి 3,000 వేలు రూపాయలు, దేవిపట్నం మండలం నాగులపల్లి గ్రామంలోని వినాయక మండపానికి 5,000 వేలు రూపాయలు, రాజానగరం మండలం కొత్త వెలుగు బంధ గ్రామంలోని వినాయక చవితి మహోత్సవాలు సందర్భంగా నిర్వహిస్తున్న అన్న సమారాధన కార్యక్రమానికి 10,000 వేలు రూపాయలు, మండలంలోని రంప యర్రంపాలెం గ్రామంలో వచ్చే నెల 9వ తేదీన నిర్వహించే అన్న సమారాధన కార్యక్రమానికి 350 కిలోలు బియ్యం, కొత్తపల్లి గ్రామంలో నిర్వహించే అన్న సమారాధన కార్యక్రమానికి 300 కిలోలు బియ్యం, వెదురుపాక నిర్వహించే అన్న సమారాధనకు 200 కిలోల బియ్యం, స్థానిక రామన్న దొర వీధిలోని వినాయక మండపానికి 10,000 వేలు రూపాయలు అలాగే మండలంలోని గంగంపాలెం గ్రామం కాలనీలో ఏర్పాటు చేసిన మండపానికి 5,000 వేలు రూపాయలు, అల్లూరి సీతారామరాజు జిల్లా రాజోమంగి మండలం చెరుకుపాలెం గ్రామంలోని వినాయక మండపానికి 3,000 వేలు రూపాయలు విరాళం అందజేశారు. అలాగే పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సంకల్పంతో తన వద్దకు సహాయ కోసం వచ్చే వారికి కంబాల శ్రీనివాసరావు మొక్కలు పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు వరసాల ప్రసాద్, దాసరి ధర్మరాజు, బత్తుల నానాజీ, కంబాల





యువసేన అధ్యక్షులు ఉంగరాల మణిరత్నం, పసల గణేష్, దేశాల నరేష్, ప్రగఢ ప్రభ, పద్ద రాజు, మళ్ల అది శేషు, దోసపాటి సుబ్బారావు, మండే గౌతమ్, మదపాటి సతీష్, పోతుల బుల్లబ్బాయి, ఆయా వినాయక మండపాల కమిటీ సభ్యులు, మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు...

# ఎస్సారెస్పీని సందర్శించిన కలెక్టర్

### వరద ఉధృతిపై ప్రాజెక్టు అధికారులతో సమీక్ష

### దిగువ ప్రాంతాల ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:ఆగస్టు 30(నేటి శుభోదయ) : నిజామాబాద్ జిల్లా మెండోరా మండలం పోచంపాడ్ లో గల శ్రీరాంసాగర్ రిజర్వాయర్ ను శనివారం జిల్లా కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి సందర్శించారు.ఏకధాటిగా కురుస్తున్న భారీ వర్షాలకు పెద్ద ఎత్తున ప్రాజెక్టులోకి వచ్చి చేరుతున్న వరద ప్రవాహాన్ని పరిశీలించారు.రిజర్వాయర్లో నీటిమట్టాన్ని పరిశీలించి ప్రాజెక్టుకు చెందిన అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.



ఎగువన గల గైక్వాడ్,విష్ణుపురి ప్రాజెక్టులు,బాలేగాం, బాబ్లీ బ్యారేజీలతో పాటు నిజాంసాగర్,గడ్డెన్నవాగు, కౌలాస్ నాల,లెండి ప్రాజెక్టుల మిగులు జలాలు గోదావరి,మంజీర ద్వారా వచ్చి చేరుతుండటంతో ఎస్సారెస్పీకి వరద ప్రవాహం పోటెత్తుతోందని అన్నారు.ఎస్సారెస్పీ బ్యాక్ వాటర్ ఏరియాలతో పాటు దిగువన గల లోతట్టు గ్రామాల పరిస్థితి గురించి కలెక్టర్ ఆరా తీశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎస్సారెస్పీ పూర్తి స్థాయి నీటి మట్టం 1091.00 అడుగులు,80.5 టీఎంసిలకు గాను,ప్రస్తుతం 1084.5 అడుగులు,58.357 టీఎంసిల వద్ద నీరు నిలువ ఉందని తెలిపారు.పరీవాహక ప్రాంతాల్లో భారీ వర్షాలు కురుస్తుండడంతో ఎగువ ప్రాంతాల నుండి శనివారం మధ్యాహ్నం సమయానికి 4.90 లక్షల క్యూసెక్కుల ఇన్ ఫ్లో వస్తోందన్నారు.దీంతో 39 ఫ్లడ్ గేట్లతో పాటు వరద కాలువ,కాకతీయ,సరస్వతీ,లక్ష్మి మెయిన్ కెనాల్స్ ద్వారా దిగువకు 6 లక్షల క్యూసెక్కుల నీటిని వదులుతున్నామని కలెక్టర్ వివరించారు.వరద ఉధృతి వల్ల రిజర్వాయర్ ఎగువ భాగంలోని కందకుర్తి,హున్సా,కొప్పర్గా, హంగర్గా తదితర గ్రామాలను వరద నీరు చుట్టుముట్టిన నేపథ్యంలో బ్యాక్ వాటర్ను తగ్గించేందుకు ఎస్సారెస్పీ ద్వారా పెద్ద ఎత్తున 6 లక్షల క్యూసెక్కుల పైచిలుకు నీటిని దిగువ గోదావరిలోకి విడుదల చేయడం జరుగుతోందని కలెక్టర్ వెల్లడించారు.అయితే ప్రస్తుతం పరిస్థితి పూర్తిగా అదుపులోనే ఉందని,ఆయా శాఖల అధికారులను అప్రమత్తం చేసి క్షేత్ర స్థాయిలో ఎప్పటికప్పుడు వరద తీవ్రతను సమీక్షిస్తున్నామని అన్నారు.ప్రస్తుత లెవెల్ వద్ద నీటి నిల్వలను మెయింటైన్ చేస్తూ,ఎగువ నుండి వస్తున్న ఇన్ ఫ్లోకు అనుగుణంగా వరద జలాలను దిగువకు విడుదల చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఎస్సారెస్పీ దిగువ ప్రాంతాల ప్రజలు,రైతులు అప్రమత్తంగా ఉండాలని,చేపల వేట,ఈత సరదా కోసం ఎవరు కూడా గోదావరి పరీవాహక ప్రాంతం వైపు వెళ్లకూడదని కలెక్టర్ అన్నారు.ముఖ్యంగా కొడిచెర్ల,చాకిరియాల్, సావెల్,తడపాకల్,దొంచంద,గుమ్మిర్యాల్ గ్రామాల వద్ద ఎవరు కూడా గోదావరి వైపు వెళ్లకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. అధికారులు, సిబ్బంది అందరూ అంకితభావంతో పనిచేయాలని,ప్రాణ నష్టం వంటి అవాంఛనీయ ఘటనలు సంభవించకుండా అవసరమైన అన్ని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని హితవు పలికారు.భారీ వర్షాల నేపథ్యంలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో అప్రమత్తతతో కూడిన చర్యలు చేపడుతోందని,పరిస్థితి పూర్తిగా అదుపులోనే ఉందని, ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని కలెక్టర్ భరోసా కల్పించారు.లో లెవల్ వంతెనలు,కాజ్ వేల మీదుగా,రోడ్ల పై నుండి వరద జలాలు ప్రవహిస్తున్న మార్గాలలో ప్రతి చోట అధికారులు, సిబ్బందిని అందుబాటులో ఉంచి,పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని అన్నారు.వరద ప్రభావిత గ్రామాలు,లోతట్టు ప్రాంతాల ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించామన్నారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని చర్యలు చేపడుతున్నామని, ప్రజలు కూడా అప్రమత్తంగా ఉంటూ అధికార యంత్రాంగానికి సహకరించాలని కలెక్టర్ కోరారు.కలెక్టర్ వెంట ఆర్మూర్ సబ్ కలెక్టర్ ప్రజ్ఞాన్ మాల్వియా,ఎస్సారెస్పీ,ఇరిగేషన్ అధికారులు శ్రీనివాస్, రామారావు,ప్రవీణ్ తదితరులు ఉన్నారు.

# పాలేరు నియోజకవర్గంలో ప్యాక్స్ కేంద్రాల ద్వారా నేరుగా రైతులకు యూరియా పంపిణీ

### - అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

### పాలేరు నియోజకవర్గంలో పైలెట్ ప్రాజెక్టు క్రింద ప్యాక్స్ సెంటర్ లు, సబ్ సెంటర్ ల ద్వారా మాత్రమే యూరియా పంపిణీకి ఏర్పాట్లు

### పాలేరు నియోజకవర్గంలో ప్యాక్స్ ద్వారా యూరియా పంపిణీ పైలెట్ ప్రాజెక్టుపై సమీక్షించిన అదనపు కలెక్టర్




ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్యాక్స్ కేంద్రాలు, ఉప కేంద్రాల ద్వారా నేరుగా రైతులకు యూరియా పంపిణీకి చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్, పాలేరు నియోజకవర్గంలో ప్యాక్స్ ద్వారా యూరియా పంపిణీ పైలెట్ ప్రాజెక్టుపై సంబంధిత అధికారులతో శనివారం సాయంత్రం సమీక్షించారు. ఈ సందర్భంగా



అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ రెవెన్యూ శాఖ మంత్రివర్యుల ఆదేశాల మేరకు పైలట్ ప్రాజెక్ట్ క్రింద పాలేరు నియోజకవర్గం పరిధిలో ఉన్న ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా మాత్రమే ఈ సీజన్ లో రైతులకు యూరియా పంపిణీ చేయాలని, ప్రైవేట్ డీలర్లకు కేటాయింపులు ఉండవని అదనపు కలెక్టర్ తెలిపారు. రాబోయే మంగళవారం నుంచి ప్యాక్స్ కేంద్రాలు, ప్యాక్స్ ఉప కేంద్రాల ద్వారా యూరియా పంపిణీ ప్రారంభించాలని అదనపు కలెక్టర్ అన్నారు. పాలేరు నియోజకవర్గం పరిధిలో ప్రతి 2500 ఎకరాల భూ విస్తీర్ణానికి ప్యాక్స్ ద్వారా రైతులకు యూరియా అందించడం జరుగుతుందని, పాలేరు నియోజకవర్గం పరిధిలో ఇప్పటికే వున్న ప్యాక్స్ కేంద్రాలకు అదనంగా 34 ఉప కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, వీటికి వ్యవసాయ విస్తరణ అధికారులను ఇంచార్జి లుగా నియమించామని అన్నారు. ఉప కేంద్రాల నిర్వహణకు అవసరమైన ఈ పాస్ యంత్రాలు, లైసెన్సులు త్వరగా అందేలా జిల్లా వ్యవసాయ అధికారి చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి సబ్ సెంటర్ కు అవసరం మేరకు యూరియా స్టాక్ ప్రత్యేక వాహనాల్లో చేరేలా మార్క్ ఫెడ్ మేనేజర్ చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రతి ప్యాక్స్ పరిధిలో కేటాయించిన రూట్ అధికారి స్టాక్ సంబంధిత సెంటర్ కు చేరేలా పర్యవేక్షించాలని అన్నారు. యూరియా విక్రయాల సమయంలో స్టాక్ రిజిస్టర్, సేల్ రిజిస్టర్ నిర్వహణ, ఈ పాస్ యంత్రాల వినియోగంపై అవగాహన కలిగి ఉండాలని అన్నారు. రైతుల ఆధార్ కార్డు, పట్టాదారు పాసు పుస్తకం పరిశీలించి యూరియా ఇవ్వాలని అదనపు కలెక్టర్ తెలిపారు.



యూరియా బ్యాగ్ అమ్మిన తర్వాత వచ్చిన డబ్బును సంబంధిత ప్యాక్స్ సీఈఓ కు అందించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. పంచాయతీరాజ్ , రెవెన్యూ, వ్యవసాయ, ఇతర శాఖల నుంచి ఉప కేంద్రాల నిర్వహణ కు అవసరమైన సిబ్బందిని డిప్యూటేషన్ పై తీసుకున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. యూరియా పంపిణీ చేసే ప్యాక్స్ సెంటర్ ల వద్ద, యూరియా తరలింపు ప్రక్రియలో అవసరమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని అదనపు కలెక్టర్ అన్నారు. రైతులకు యూరియా పంపిణీ చేసేందుకు వీలుగా ఉప కేంద్రాలకు తాత్కాలిక ప్రాతిపదికన లైసెన్స్ లను జారీ చేశామని అన్నారు. సబ్ సెంటర్ కు వచ్చే యూరియా స్టాక్ వచ్చిన రోజే రైతులకు పంపిణీ చేయాల్సి ఉంటుందని అన్నారు. యూరియా స్టాక్ వచ్చిన రోజు సిబ్బంది మొత్తం అందుబాటులో ఉంటూ రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. యూరియా పంపిణీ అంశం ప్రభుత్వం చాలా ప్రతిష్టాత్మకంగా తీసుకుందని, పాలేరు నియోజకవర్గం పరిధిలో యూరియా పంపిణీ అంశం ప్రత్యక్షంగా రెవెన్యూ శాఖ మంత్రివర్యులు, జిల్లా కలెక్టర్ లు పర్యవేక్షిస్తారని, ఎటువంటి అక్రమాలు, అవకతవకలకు పాల్పడిన కఠిన చర్యలు తీసుకుంటామని అదనపు కలెక్టర్ హెచ్చరించారు. యూరియా పంపిణీ ఉపకేంద్రాల ఏర్పాటు పై రైతులకు సమాచారం అందించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. భారీ క్యూ లైన్ ల అవసరం లేకుండా ఏ సమయంలో వచ్చి ఎరువులు తీసుకోవాలో రైతులకు నిర్దిష్ట సమాచారం తెలియజేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి పుల్లయ్య, పాలేరు నియోజక వర్గ ప్రత్యేక అధికారి రమేష్, అసిస్టెంట్ కో ఆపరేటివ్ రిజిస్ట్రార్ అన్వర్, కూసుమంచి ఏడిఏ ఎం. సతీష్, ఏ ఓ టెక్నికల్ ఎస్. పవన్ కుమార్, ఎంపిఈఓలు, ఎంపిడిఓలు, ఎంఏఓలు, డిటిలు, ఆర్ఐలు, ఎంపిఓలు., ఇరిగేషన్ ఏఈ లు, ఏఈఓ., వీఏఓ., పంచాయతీ సెక్రటరీలు, సొసైటీ సీఈఓలు, సొసైటీ సిబ్బంది, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# యాడికి లో ఘనంగా ముగిసిన వినాయక నిమజ్జన కార్యక్రమం







యాడికి ఆగస్టు 30 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ ( నేటి శుభోదయ తెలుగు దినపత్రిక ): మండలంలో శనివారం వినాయక నిమజ్జన కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది. గత ఐదు రోజులుగా వినాయక మండపాల దగ్గర పూజలు అందుకుంటున్న గణనాథులు శనివారం వివిధ చోట్ల నిమజ్జనం చేయడం జరిగింది. మండపాల దగ్గర ఉదయం నుంచి సందడి వాతావరణం లో రంగులు చల్లుకుంటూ, బాణసంచా పేలుస్తూ, జై బోలో గణేష్ మహరాజ్, గణపతి బప్పా మోరియా అనే నినాదాలతో వినాయక విగ్రహాలను నిమజ్జనం కోసం తరలించారు. మండల కేంద్రంలో ఉన్న మోడల్ స్కూల్ వద్ద మరియు చీమల వాగు పల్లి వద్ద ఉన్న గుంతలలో మరియు ఉప్పలపాడు కోన వద్ద ఉన్న చెరువులో వినాయక విగ్రహాలను నిమజ్జనం చేయడం జరిగింది. యాడికి సీఐ ఈరన్న , ఎస్సై వెంకట రమణయ్య మరియు పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో వినాయక నిమజ్జనం కోసం ప్రత్యేక భద్రత కల్పించి ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిమజ్జన కార్యక్రమం దగ్గరుండి పర్యవేక్షించారు. విజన్ హై స్కూల్ అధినేత విశ్వనాథ్ మరియు జనసేన అధ్యక్షుడు సునీల్ కుమార్ నిమజ్జనం కోసం క్రేన్ మరియు ప్రొక్లైన్ ను ఏర్పాటు చేయడం జరిగింది. పలు మండపాల దగ్గర జరిగిన లడ్డు మరియు కలశం వేలం పాటలలో చాలామంది ఉత్సాహంగా పాల్గొని అత్యధిక ధరలకు స్వామివారి ప్రసాదాలను దక్కించుకోనడం జరిగింది.

## చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:ఆగస్టు 30(నేటి శుభోదయ): ఎస్సారెస్పీ ప్రాజెక్టుకు ఆనుకుని దిగువన గల పోచంపాడ్ చేప పిల్లల ఉత్పత్తి కేంద్రాన్ని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి శనివారం పరిశీలించారు.ఈ కేంద్రంలో చేప పిల్లల ఉత్పత్తి కోసం చేపడుతున్న చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి,అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు.గంబూషియా చేప పిల్లలను పెంచుతున్న ఫిష్ పాండ్స్ ను సందర్శించారు.గంబూషియా చేప పిల్లలను పెద్ద సంఖ్యలో పెంచాలని,దోమలు వృద్ధి చెందకుండా మురుగు నీటి కాల్వలు,నిలువ నీటి గుంతలలో ఈ చేప పిల్లలను వదలాలని కలెక్టర్ సూచించారు.ముఖ్యంగా నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని అన్ని వార్డులలో మురుగు కాలువలలో గంబూషియా చేప పిల్లలను వదలాలని,అనంతరం బోధన్, భీమ్ గల్ మున్సిపాలిటీలలో కూడా వదిలేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.కాగా,పూర్తి లక్ష్యం మేరకు నాణ్యమైన చేప పిల్లల ఉత్పత్తి జరిగేలా చూడాలని,ఉత్పత్తి కేంద్రంలో పైప్ లైన్ లు,ఇతర మరమ్మత్తు పనులను వెంటనే చేయించాలని జిల్లా మత్స్య శాఖ అధికారి ఆంజనేయ ప్రసాద్ కు కలెక్టర్ సూచించారు.

## మల్కాజిగిరి డివిజన్ డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ శోభారాణి రిటైర్మెంట్

### 25 ఏళ్ల ప్రజా సేవకు ఘన వీడ్కోలు



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, ఆగస్టు 30:నేటి శుభోదయ: మల్కాజిగిరి డివిజన్ డిప్యూటీ డిస్ట్రిక్ట్ మెడికల్ - హెల్త్ ఆఫీసర్‌గా విశేష సేవలు అందించిన డాక్టర్ గోపిరెడ్డి శోభారాణి శనివారం ప్రభుత్వ సేవ నుండి విరమణ అయ్యారు. ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా సమగ్ర కార్యాలయ సముదాయంలోని జిల్లా వైద్య ఆరోగ్య కార్యాలయం సమావేశ మందిరంలో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం జరిగింది.



జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సి. ఉమా గౌరి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది పాల్గొని డాక్టర్ శోభారాణి దంపతులను పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడిన డాక్టర్ ఉమా గౌరి - "సివిల్ అసిస్టెంట్ సర్జన్‌గా ప్రారంభమైన శోభారాణి గారి వైద్యప్రయాణం, క్రమశిక్షణతో కూడిన సేవా ధోరణి వల్ల డిప్యూటీ డీఎంహెచ్ఓ హోదా వరకు చేరింది. మల్కాజిగిరి డివిజన్‌లో తెలంగాణ ప్రభుత్వ ఆరోగ్య సంక్షేమ పథకాలను విజయవంతంగా అమలు చేయడంలో ఆమె పాత్ర అపూర్వం" అని పేర్కొన్నారు. దాదాపు 25 ఏళ్ల సేవలో అనేకమంది వైద్యులు, నర్సింగ్ సిబ్బందికి శిక్షణనిచ్చి, సేవా ప్రమాణాల పెంపుకు విశేష కృషి చేసిన వారసత్వాన్ని వదిలిపెడుతున్నారని అన్నారు. డాక్టర్ శోభారాణి సేవలకు గుర్తింపుగా తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలలో ఉత్తమ వైద్య అధికారి అవార్డు, రూ.50 వేల నగదు బహుమతి అందుకున్న విషయం గుర్తుచేశారు. అంతేకాకుండా ఉత్తమ డిప్యూటీ డీఎంహెచ్ఓ అవార్డును రెండు సార్లు అందుకున్న ఘనత ఆమెకే దక్కిందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ (కీసరా డివిజన్) డాక్టర్ సత్యవతి, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ మల్లేశ్వరి, డాక్టర్ గీత, డాక్టర్ చంద్రకళ, డాక్టర్ వినోద్, డాక్టర్ కౌశిక్, ఆఫీస్ సూపరింటెండెంట్ మొహమ్మద్ సలీమ్, శ్రీమతి మంజులారెడ్డి (ఎన్‌హెచ్‌ఎం) తదితరులు పాల్గొని శోభారాణి రిటైర్మెంట్ అనంతర జీవితం సుఖసంతోషాలతో నిండిపోవాలని శుభాకాంక్షలు తెలిపారు.

## బిజెపిలో నుంచి ఎవరు వెళ్లలేదు... కుండే కుమార్

### ఓట్ల కోసమే తప్పుడు ప్రచారాలు

### రంగారెడ్డి జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి కుండే కుమార్

### బిజెపి పార్టీలో... యూత్ ప్రెసిడెంట్ లో అనే పదవులు ఉండవు



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 30:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామంలో.. జరుగుతున్న బిఆర్ఎస్ పార్టీల నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాలు ఎవరు కూడా నమ్మొద్దని తెలియజేశారు.. బిజెపి పార్టీలో.. యూత్ అధ్యక్ష పదవులే ఉండవు.. రాజకీయ లబ్ది కోసమే... నందిపల్లి గ్రామస్తులను.. పడమటి తండా గ్రామస్తులను.. మరియు పెద్దపులి నాగారం యువకులందర్నీ తీసుకెళ్లి.. పార్టీలో ఉన్న వాళ్లే ఎక్కువమందిగా కనిపించి బిజెపిలో నుండి.. బిఆర్ఎస్ పార్టీలోకి చేరినట్టుగా.. తప్పుడు ప్రచారాన్ని ఖండిస్తున్నటువంటి ఓబీసీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి కుండే కుమార్ తీవ్రంగా ఖండించారు ప్రజలు అందరూ గమనిస్తున్నారు.. స్థానిక ఎన్నికలలో తగిన గుణపాఠం ప్రజలే నిర్ణయిస్తారు అని కుండే కుమార్ తెలియజేశారు

## ఆదిదేవుడికి మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పూజలు





మంథని, ఆగష్టు-30, నేటిశుభోదయ : మంథని మున్సిపల్ పరిధిలో గణపతి నవరాత్రోత్సవాల నాలుగోవరోజు సందర్భంగా వినాయక మండపాల్లో ప్రతిష్టించిన ఆదిదేవుడిని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. శనివారం రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణనాథుడిని, విశ్వబ్రాహ్మణ వీధిలోని హనుమాన్ ఆలయంలో ప్రతిష్టించిన వినాయకుడిని ఆయన దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు.ఆయన వెంట పుప్పాల తిరుపతి, కామ తిరుపతి,పిల్లి, సత్తయ్య తదితరులు ఉన్నారు.

## బాలాపూర్ గణనాథుడి సేవలో లక్ష్మారెడ్డి



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం ఆగస్టు 30:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం బాలాపూర్ లో.. మాజీ ఎమ్మెల్యే కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ..ప్రసిద్ధి గాంచిన వరసిద్ది వినాయకుడిని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి దర్శించుకున్నారు. బాలాపూర్ గణపయ్యకు ప్రత్యేక పూజలు చేసి ఆశీస్సులు తీసుకున్న కేఎల్ఆర్... తెలుగు ప్రజలందరూ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యములతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు. తెలంగాణ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలు అన్నీ పేదలకు అందాలని... రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలని కిచ్చెన్నగారు కోరుకున్నారు. సర్వేజన సుఖీనోభవంతు

# ఎన్.డీ.ఆర్.ఎఫ్,ఎస్.డీ.ఆర్.ఎఫ్ సేవలు భేష్

### ప్రశంసించిన కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:ఆగస్టు 30(నేటి శుభోదయ): ఏకధాటిగా కురిసిన భారీ వర్షాలతో నిజామాబాద్ జిల్లాలో వరద ప్రభావానికి లోనైన ప్రాంతాలలో ఎన్.డీ.ఆర్.ఎఫ్,ఎస్.డీ.ఆర్.ఎఫ్ బృందాలు అందించిన సేవలు ప్రశంసనీయమని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అభినందించారు. జాతీయ,రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళాలు కనబరచిన తెగువ,కృషి కారణంగా జిల్లాలో ఎక్కడ కూడా ప్రాణనష్టం వంటి సంఘటనలు చోటుచేసుకోకుండా నివారించగలిగామని అన్నారు.వరదల వల్ల జల దిగ్బంధంలో చిక్కుకుపోయిన ఆయా గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడంలో విపత్తు ప్రతిస్పందన దళాలు సాహసోపేతమైన కృషిని కనబర్చాయని అన్నారు.ఎప్పటికప్పుడు జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకుంటూ ఎన్.డీ.ఆర్.ఎఫ్, ఎస్.డీ.ఆర్.ఎఫ్ బృందాలు ఆధునిక పరికరాలతో రక్షణ చర్యలు చేపట్టాయని తెలిపారు.వరద ప్రభావిత ప్రాంతాల్లో బోట్ల సహాయంతో పాటు ట్రాక్టర్లు,జేసీబీల ద్వారా ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడంలో విపత్తు ప్రతిస్పందన దళాలు ఎంతో గొప్పగా సేవలు అందించాయని అన్నారు.ఎగువ ప్రాంతాల నుండి వరద పోటెత్తడంతో నిజామాబాద్ జిల్లాలోని మంజీరా పరీవాహక ప్రాంతాలు జల



దిగ్బంధంలో చిక్కుకున్నాయని గుర్తు చేశారు.ఇతర ప్రాంతాల నుండి రాకపోకలు తెగిపోయి వరద నీరు గ్రామాలలోకి వచ్చి చేరుతున్న క్రమంలో జిల్లా యంత్రాంగం తక్షణమే అప్రమత్తమై విపత్తు ప్రతిస్పందన దళాల సేవలను వినియోగించుకుందని కలెక్టర్ తెలిపారు.సమాచారం అందించిన వెంటనే విపత్తు ప్రతిస్పందన దళాలు వరద ప్రభావిత ప్రాంతాలకు చేరుకొని తక్షణ సహాయక చర్యల్లో నిమగ్నమయ్యాయని అన్నారు.బోధన్ మండలం హంగర్గ గ్రామంలో వరదల్లో చిక్కుకున్న సుమారు 480 మందిని ఎన్.డీ.ఆర్.ఎఫ్ బృందాలు రెస్క్యూ చేశాయని అన్నారు.అదేవిధంగా రెంజల్ మండలం కందకుర్తి వద్ద సీతారాం త్యాగి మహారాజ్ ఆశ్రమంలో వరదలలో చిక్కుకున్న 8 మందిని విపత్తు సహాయక బృందాలు ప్రాణాలకు తెగించి కాపాడారని,ఆశ్రమంలోని మూగ జీవాలకు కూడా అవసరమైన మేత,నీటి వసతిని సమకూర్చారని కలెక్టర్ వివరించారు.సాలూర మండలంలోని మందర్న,హున్సా ఖాజాపూర్ గ్రామాలలో జలదిగ్బంధంలో చిక్కుకున్న 120 మందిని బోట్ల ద్వారా ఎస్.డీ.ఆర్.ఎఫ్,7వ బెటాలియన్ పోలీస్ బృందాలు రక్షించాయని తెలిపారు.సుమారు12 అడుగుల ఎత్తుతో కొనసాగిన వరద ప్రవాహ ఉద్ధృతిని దాటుకుని ప్రజలను సురక్షిత ప్రదేశాలకు చేర్చారని అన్నారు.ముత్యాల చెరువు తెగడంతో దర్పల్లి మండలం వాడి గ్రామాన్ని వరద నీరు చుట్టుముట్టగా,ఎస్.డీ.ఆర్.ఎఫ్ బృందం హుటాహుటిన చేరుకొని సహాయక చర్యలు కొనసాగించిందని తెలిపారు.ఇదే రీతిలో జిల్లాలోని వివిధ ప్రాంతాలలో వరదలలో చిక్కుకున్న వారిని సురక్షిత ప్రాంతాలకు చేరవేసేందుకు ఎన్.డీ.ఆర్. ఎఫ్, ఎస్.డీ.ఆర్.ఎఫ్ బృందాలు సాహసోపేతమైన కృషిని కొనసాగించాయని కలెక్టర్ అభినందించారు.

# రైతుల గోస పట్టించుకోని మంథని ఎమ్మెల్యే

### 40బస్తాల లెక్క చెప్పని అధికారిపై చీటింగ్ కేసు పెట్టాలి

### పోలీసులు రైతుల పక్షాన నిలబడి న్యాయం చేయాలే

### మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్



మంథని, ఆగష్టు-30, నేటిశుభోదయ : ఒక్క బస్తా యూరియా కోసం రైతులు నానా తంటాలు పడుతుంటే రైతుల గోస పట్టించుకోకుండా మంథని ఎమ్మెల్యే మీటింగ్ పెట్టి వెళ్లిపోయాడని



మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. శనివారం మంథని పాత పెట్రోల్ బంక్ సమీపంలోని రైతు సేవా కేంద్రాన్ని ఆయన సందర్శించి రైతుల ఇబ్బందులను తెలుసుకున్నాడు. కేంద్రం నిర్వాహకుడితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నాడు. అయితే సదరు వ్యాపారి బాబురావు గోదాంలో 110బస్తాలు ఉన్నాయని, ఇప్పటికే 40మంది టోకెన్లు తీసుకున్నారని వివరించారు. ఈ క్రమంలో మిగిలిన వాటి గురించి అడుగగా సరైన సమాధానం చెప్పలేదు. దీంతో ఆయనపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సదరు వ్యాపారి, వ్యవసాయ అధికారులు, పోలీసుల వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తూ చౌరస్తాలో రైతులతో కలిసి రాస్తారోకో, ధర్నా నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మంథని ఎమ్మెల్యే శుక్రవారం మంథనికి వస్తున్నాడంటే యూరియా బస్తాలు వస్తాయని అనుకున్నామని, కానీ ఆయన వేల మంది పోలీస్ పహారాలో వచ్చి రైతులను కలువకుండా వారి గోస వినకుండా మీటింగ్‌లు పెట్టుకుని వెళ్లిపోయాడని అన్నారు. మానిఫెస్టో కమిటి చైర్మన్‌గా, మంత్రిగా ఈ ప్రాంత ఎమ్మెల్యేగా రైతులను పట్టించుకోకపోవడంతో రైతులకు దిక్కుగా ఉన్న ప్రతిపక్ష పార్టీ బీఆర్ఎస్ పార్టీ పక్షాన రైతులకు అండగా నిలిచామన్నారు. రాజ్యాంగాన్ని అనుసరించి తాము సామరస్యంగా రైతు సేవా కేంద్రం నిర్వాహకుడు తో మాట్లాడితే పొంతన లేని సమాధానాలు చెప్తున్నాడని, 110బస్తాలను 40మంది రైతులకు రెండు చొప్పున ఇస్తామని చెప్తుండగా వ్యవసాయ అధికారి మాత్రం రైతులకు 70బస్తాలు ఇస్తామని చెప్తున్నారని తెలిపారు. అయితే మిగిలిన 40బస్తాల మాటేమిటని ప్రశ్నిస్తే సమాధానం చెప్పడం లేదన్నారు. మిగిలిన బస్తాలను రాత్రికి రాత్రి కాంగ్రెస్ నాయకులకు ఇస్తే వాళ్లు బ్లాక్ మార్కెట్‌లో అమ్ముకుంటున్నారని ఆయన ఆరోపించారు. మంథని ఎమ్మెల్యే నాయకత్వంలోనే యూరియా బ్లాక్ మార్కెట్‌కు తరలిపోతుందని, కల్వచర్లలో అక్రమంగా తరలిస్తున్న వంద బస్తాలను పట్టుకున్నారని ఆయన తెలిపారు. 40బస్తాలపై సమాధానం చెప్పని వ్యవసాయ అధికారిపై చీటింగ్ కేసు పెట్టాలని, సదరు వ్యాపారిపై కేసు పెట్టి విచారణ చేసి అసలు దోషులను బయటకు తీయాలని ఆయన డిమాండ్ చేశారు. రైతు సేవా కేంద్రంలో జరిగిన వ్యవహారానికి మంథని ఎస్ఐ ప్రత్యక్ష సాక్షి అని ఆయన ముందే నిర్ధారణ అయిందన్నారు. పోలీసులు సైతం అత్యుత్సాహం చూపుతున్నారని, పోలీసులు రైతుల పక్షాన నిలబడి రైతులకు న్యాయం చేయాలే తప్ప కాంగ్రెస్ పార్టీకి వత్తాసు పలుకవద్దని ఆయన హితవు పలికారు. ఇప్పటికైనా ఈ విషయంలో మానిఫెస్టో కమిటి, 420కమిటి చైర్మన్ స్పందించాలని, ఈ ప్రాంతల ప్రజల ఓట్లతో 40ఏండ్లుగా అధికారం వచ్చిందనే విషయాన్ని గుర్తించాలన్నారు. రైతుల ఉసురు తాకినోళ్లు ఎవరూ బాగుపడులేదని, ఈ గోస వట్టిగనే పోదన్నారు.

### గణపతి బప్పా మోరియా... కావాలయ్య యూరియా!

గణపతిబప్పా మోరియా కావాలయా యూరియా అంటూ పాత పెట్రోల్ బంక్ చౌరస్తా మార్మోగింది. రైతు సేవా కేంద్రం నిర్వాహకుడు, వ్యవసాయ అధికారుల వైఖరిని నిరసిస్తూ పెద్దపల్లి - కాటారం ప్రధాన రహదారి పాత పెట్రోల్ బంకు చౌరస్తా లో ప్రభుత్వం సరిపడ యూరియా సరఫరా చేయాలనే డిమాండ్‌తో రైతులతో కలిసి మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా గణనాథుడి విగ్రహంతో ధర్నా నిర్వహించారు. గణపతి బప్పా మోరియా...కావాలయ్య యూరియా అనే నినాదం తో విఘ్నేశ్వర స్వామికి భజన చేసి యూరియా బాధలను తీర్చాలంటూ స్వామివారిని వేడుకున్నారు. ఎరువుల దుకాణాల్లో దళారులకు లింకు పెట్టి అక్రమంగా యూరియా విక్రయిస్తున్నారని రైతులు ఆరోపించారు.చివరకు రైతులకు యూరియా బస్తాలు ఇస్తామంటూ చెప్పడంతో ఆందోళణ విరమించారు. అనంతరం రైతు సేవా కేంద్రం ఎదుట యూరియా కోసం క్యూలైన్‌లో నిలబడిన రైతులకు మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ వాటర్ బాటిల్స్ , బిస్కెట్ ప్యాకెట్స్ అందజేశారు.గంటల తరబడి క్యూలైన్ నిలబడిన రైతుల దాహార్తి తీర్చి మానవత్వం చాటుకున్నారు.ఈ కార్యక్రమం లో శ్రీనివాస్ యాదవ్, తగరం శంకర్ లాల్, సమ్మయ్య, పుట్ట రామయ్య, పుప్పాల తిరుపతి,వంశీ కృష్ణ,బి ఆర్ ఎస్పార్టీ నాయకులు,మహిళారైతులు,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలు,వరదల వల్ల నష్టపోయిన పేద కుటుంబాలని యుద్ధ ప్రతిపాదికన ప్రభుత్వం ఆదుకోవాలి

### ముంపుకు గురైన గ్రామాల్లో ప్రజలను తక్షణమే ఆదుకోవాలి

### నిత్యావసర సామాగ్రి,ఆహార పదార్థాలను వెంటనే అందించాలి

### సిపిఐ(ఎంఎల్)మాస్ లైన్ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు వి.ప్రభాకర్ డిమాండ్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:ఆగస్టు 30(నేటి శుభోదయ) : అతివృష్టితో కురిసిన వర్షాలు,వరదల వల్ల నష్టపోయిన ప్రతి పేద కుటుంబాన్ని యుద్ధ ప్రతిపాదికన ప్రభుత్వం ఆదుకోవాలని,ముంపుకు గురైన గ్రామాల్లో ప్రజలను తక్షణమేఆదుకోవాలని,నిత్యావసర సామాగ్రి,ఆహార పదార్థాలను వెంటనే అందించాలని,సిపిఐ(ఎంఎల్)మాస్ లైన్ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు వి.ప్రభాకర్ డిమాండ్ చేశారు.ఇటీవల కురిసిన భారీ వర్షాలు,వరదలలో ముంపుకు గురైన గ్రామాలు,పంట పొలాలను పరిశీంచారు.భాదితులను శనివారం సిపి(ఎంఎల్) మాస్ లైన్ స్థానిక నేతలతో బృందంగా పరామర్శించారు.సిరికొండ మండలం లోని గడ్కోల్,ధర్పల్లి మండలంలోని వాడి గ్రామాల్లో సందర్శించారు.ఈ సందర్భంగా సిపిఐ(ఎంఎల్)మాస్ లైన్ రాష్ట్ర సెక్రటేరియట్ సభ్యులు వి.ప్రభాకర్ మాట్లాడుతు భారీవరదల వల్ల సిరికొండ మండలంలోని కప్పలవాగు పరివాహక గ్రామాలు,పంట పొలాలు నీట మునిగి ప్రజలను ఆర్థికంగా ఇండ్లు,ఎలక్ట్రికల్ వస్తువులను కూడా కోల్పోయేలా వర్షాలు కురిశాయని,తక్షణమే ప్రభుత్వం మానవతా దృక్పథంతో ఆలోచించి అన్ని గ్రామాల్లోని బాధిత కుటుంబాలకు నిత్యవసర వస్తువులతో పాటు ఆర్థిక సాయం అందించాలన్నారు. వానలు వరదల వల్ల ప్రజలు ఇల్లు కూలిపోయి,పొలాలకు సంబంధించిన యూరియా బ్యాగులు నిలువ ఉంచుకున్నవి కోల్పోయి,కట్టుబట్టలతో మాత్రమే బయటపడ్డరన్నారు.సర్వం కోల్పోయిన ప్రజలను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వందేనన్నారు.ఇండ్లు కోల్పోయినవారికి 1లక్ష,పంటకోల్పోయిన రైతంగానికి ఎకరానా 50వేలు ఇండ్లు నీటమునిగిన వారికి 50వేలు,యూరియా బస్తాలు,బియ్యం సంచులు కోల్పోయిన వారికీ 50వేలు,తక్షణమే ఆర్థిక సహాయం ప్రకటించి అందజేయాలనీ ఆయన డిమాండ్ చేశారు.పరిశీలిన బృందంలో సిపిఐ(ఎంఎల్)మాస్ లైన్ రాష్ట్ర నాయకులు పి.రామకృష్ణ,జిల్లా నాయకులు బి.దేవారం,ఎస్.సురేష్,ఆర్.రమేష్,డివిజన్ నాయకులు జి.సాయిరెడ్డి,మండల నాయకులు ఎం.లింబాద్రి,బి.కిశోర్,ఇ.రమేష్,కే.రాంజీ,ఎస్.కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆదివారం జరిగే సదస్సును విజయవంతం చేయండి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:ఆగస్టు 30(నేటి శుభోదయ): సెప్టెంబర్ 7వ తేదీ ఆదివారం జరిగే సదస్సును విజయవంతం చేయాలని శనివారం ఐ ఎఫ్ టి యు నగర కమిటీ ఆధ్వర్యంలో ఐఎఫ్టియు కార్యాలయం ద్వారక నగర్ లో పోస్టర్లను ఆవిష్కరించారు.ఔట్సోర్సింగ్ కాంట్రాక్ట్ కార్మికుల్ని పర్మినెంట్ చేయాలని హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో ఏడవ తేదీన జరగబోయే సదస్సును విజయవంతం చేయాలని కార్మికుల సమావేశం నిర్వహించి వారిని పెద్ద ఎత్తున హైదరాబాద్ లో జరిగే సదస్సును విజయవంతం చేయాలని ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు భూమన్న కోరారు.సుప్రీం కోర్టు తీర్పు ప్రకారం నెలకు కనీస వేతనం రూ 26000 ఇవ్వాలని,అలాగే సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని,కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఇఫ్టూ జిల్లా ఉపాధ్యక్షులు డి.మల్లికార్జున్,హమాలి వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు ఎం.మోహన్,హమాలీ వర్కర్స్ యూనియన్ స్థానిక అధ్యక్షులు రాజు,నాయకులు ఇమ్రాన్,సురేష్,నతానీయల్ తదితరులు పాల్గొన్నారు.

## అధ్యాపకునిగా,ప్రిన్సిపల్ గా సేవలు మరువలేనివి

### ఇంటర్ విద్యా అధికారి



నిజామాబాద్ జిల్లా ప్రతి నిధి:చిలుక విజయ కుమార్: ఆగస్టు 30(నేటి శుభోదయ): ముప్పైఏళ్లుగా అధ్యాపకునిగా, ప్రిన్సిపాల్ గా విజయానంద్ రెడ్డి సేవలు మరువలేనివని జిల్లా ఇంటర్ విద్యా అధికారి తిరుమలపుడి రవికుమార్ అన్నారు.ఆర్మూర్ ప్రిన్సిపాల్ గా పని చేస్తున్న విజయానంద్ రెడ్డి పదవీ విరమణ సందర్భంగా జిల్లా ఇంటర్ విద్యా అధికారి కార్యాలయంలో శనివారం సాయంత్రం ప్రిన్సిపల్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పదవి విరమణ సన్మానం చేశారు.జిల్లా ఇంటర్ విద్యా అధికారి మాట్లాడుతూ విజయానంద్ రెడ్డి అధ్యాపకునిగా,ప్రిన్సిపాల్ గా ప్రత్యేక గుర్తింపును సాధించారని అన్నారు.శేష జీవితం కుటుంబ సభ్యులకు కేటాయించాలని, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆయన ఆకాంక్షించారు.ఈ సందర్భంగా జిల్లా ఇంటర్ విద్యా అధికారి రవి కుమార్ తో పాటు ప్రిన్సిపల్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు చిన్నయ్య,ఉపాధ్యక్షులు బుద్ధిరాజ్,ప్రధాన కార్యదర్శి చంద్ర విఠల్ లు విజయానంద్ రెడ్డి నీ సన్మానించారు.ఈ కార్యక్రమంలో కార్యాలయ సూపరింటెండెంట్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అర్వింద్ ధర్మపురి ఫౌండేషన్ ద్వారా వరద బాధితులకు నిత్యావసర కిట్ల పంపిణీ

## ధన్యవాదాలు తెలిపిన ప్రజలు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి:చిలుక విజయకుమార్:ఆగస్టు 30(నేటి శుభోదయ): నిజామాబాద్ జిల్లాలో



గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా సిరికొండ,ధర్పల్లి,ఇందల్ వాయి మండలాల్లో వర్షాలు,వరదల కారణంగా తీవ్ర నష్టం జరిగింది.అయితే నిరాశ్రయులైన ప్రజలకు నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అర్వింద్ ధర్మపురి తన ఫౌండేషన్ ద్వారా అండగా నిలిచారు.వర్షాలు,వరదలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలకు అర్వింద్ ధర్మపురి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం 500 నిత్యావసర కిట్లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి,మండలాల అధ్యక్షులు,పార్టీ కార్యకర్తల చేతుల మీదుగా నిరాశ్రయులైన ప్రజలకు నిత్యావసర కిట్లను అందించారు.ఇలాంటి కష్టకాలంలో అండగా నిలిచిన ఎంపీ అర్వింద్ ధర్మపురి కి ప్రజలు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.

# మంత్రుల అడ్డాలో మైనింగ్ డాన్ " సన్" దీప్ వెలుగులు

## మైనింగ్ అధికారులను అరచేతిలో పెట్టుకొని యదేచ్ఛగా తవ్వకాలు

## అజయ్ పాలనలో షఫీ అయితే, మంత్రుల పాలనలో "సన్" దీప్?



ఖమ్మం, నేటి శుభోదయ ::: గత ప్రభుత్వంలో కన్నా, ఇప్పుడే అత్యధికంగా అక్రమ మైనింగ్ చేశారన్న వాదన అడుగు అడుగున వినపడుతోంది. గతంలో బిఆర్ ఎస్ ప్రభుత్వ హయాంలో అప్పటి మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అనుచరులను వెంటబెట్టుకొని అక్రమ మైనింగ్ చేసిన "సన్" దీప్ , ఇప్పుడు మంత్రి



అనుచరులను కలుపుకొని అక్రమ మట్టి తవ్వకాలకు సహకరిస్తున్నారని, ఇప్పటికే అక్రమ మైనింగ్ చేస్తున్న "సన్" దీప్ టిప్పర్లు ఎన్నోసార్లు పోలీస్ అధికారులు పట్టుకుంటే మంత్రి అనుచరులే విడిపించారు అనేది తెలుసుకోవలసిన విషయం బహిరంగ రహస్యమే. ఇల్లందు రోడ్డు డెవలప్మెంట్ కోసం మైనింగ్ పర్మిషన్ తీసుకున్నది ఒక్కచోట, మట్టి తీసేది మరోచోట, రోడ్డుకు పోయేది తక్కువ, అక్రమంగా మట్టి బయటకు పోయేది ఎక్కువ. అధికార అండదండలతోనే, కోట్ల రూపాయల మట్టిని బయటికి తోలారు అనేది వాస్తవ కాదా అనేది, పర్మిషన్ ఇచ్చిన దగ్గర సర్వే చేసి తవ్విన ప్రదేశాన్ని కొలతలు ద్వారా బయట పెడితే ఎంత అక్రమంగా తోలారో వాస్తవాలు బయటకు వస్తాయని, ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ నాయకులతో తొత్తులుగా మారి అక్రమ మైనింగ్ చేస్తున్న వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకుంటేనే కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచి గుర్తింపు ఉంటుంది అనేది నగ్నసత్యం. ఇలాంటి వారికి ఎప్పుడూ కూడా పర్మిషన్ ఇయ్యకుండా నాయకులు, అధికారులు జాగ్రత్త పడితే బాగుంటదేమోనని , రేపు జరగబోయే



ఎలక్షన్లో ఇలాంటి వారి వలన నష్టం జరిగే ప్రభావం ఎక్కువ ఉందని, ఇలాంటి వారిని గుర్తించి పర్మిషన్ క్యాన్సిల్ చేపిస్తేనే ప్రభుత్వానికి, నాయకులకు మంచి గుర్తింపు ఉంటది అనేది ఇప్పుడు ఖమ్మం నియోజకవర్గ ప్రజలంతా గుస గుస లాడుతున్నారు. గతంలో ఉన్న మంత్రి లాగే ఇప్పుడు ఉన్న మంత్రి మనుషులు కూడా వ్యవహరిస్తారనే విమర్శలు చోటు చేసుకున్నాయి. దోపిడి టైప్ మారింది గాని విధానం మాత్రం అలాగే ఉందినే విమర్శలు చోటు చేసుకున్నాయి. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, మంత్రులు, ఉన్నతాధికారులు స్పందించి క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసి తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# పాఠశాలలలో క్రీడలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి

## క్రీడలు మానసిక ఆరోగ్యాన్ని ఇవ్వడమే కాకుండా విద్యార్థులను చైతన్యవంతం లను చేస్తాయి

## సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ గంగ ప్రసాద్




తిరుమలాయపాలెం, నేటి శుభోదయ ::: తిరుమలాయపాలెం మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం జరిగిన సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ గంగా ప్రసాద్ రిటైర్మెంట్ వేడుకలలో భాగంగా క్రీడలు శారీరక మానసిక ఆరోగ్యాన్ని ఇవ్వటం ఇవ్వటమే కాక ఐక్యతను పెంచుతాయి సీనియర్ ఫిజికల్ డైరెక్టర్ గంగా ప్రసాద్ రిటైర్మెంట్ వేడుకలలో ప్రధానోపాధ్యాయురాలు విజయ కుమారి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తిరుమలాయపాలెంలో ఫిజికల్ డైరెక్టర్గా విధులు నిర్వహిస్తున్న దోనవాన్ గంగా ప్రసాద్ పదవి విరమణ వేడుకలు ఘనంగా జరిగినాయి. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రధానోపాధ్యాయురాలు విజయ కుమారి మాట్లాడుతూ క్రీడలు శారీరక మానసిక ఆరోగ్యాన్ని పెంపొందిస్తాయని పేర్కొన్నారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో పాల్గొన్న జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పెసర ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు ఐక్యతను చాటి చెబుతాయని కుల, మత ,లింగ ,వర్ణ వివక్షత లేకుండా విద్యార్థులలో ఐకమత్యాన్ని పెంపొందించడానికి క్రీడలు తోడ్పడతాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ పాఠశాలల్లో పనిచేస్తున్న ఫిజికల్ డైరెక్టర్లు సైదులు, చంద్రకళ, షబానా, సుజాత ,కవిత, పాపారావు, రాజేశ్వరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఏవి నాగేశ్వరరావు, నరేందర్, కట్టా శ్రీనివాస్, హమీద్, శ్యామ్ కుమార్, శోభన, గోపమ్మ, కృష్ణ కళ, విజయలక్ష్మి, శ్రీదేవి, శేషఫని, హను మంతు రఘుబాబు, ప్రసాద్, తదితర ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# మైలర్ దేవ్ పల్లిలో పలు ప్రాంతాల్లో వినాయక్ నవరాత్రు ఉత్సవాలలో కార్పొరేటర్ శ్రీనివాస్ రెడ్డి







రాజేంద్రనగర్,ఆగస్టు30(నేటి శుభోదయ): రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో వినాయక్ నవరాత్రు ఉత్సవాలలో భాగంగా విఘ్నేశ్వరుడి ప్రత్యేక పూజ,అన్నదానం కార్యక్రమం లో రాజేంద్ర నగర్ నియోజక వర్గ ఇంచార్జ్,డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి పాల్గొనడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...విఘ్నేశ్వరుని చల్లని ఆశీస్సులు ప్రజలందరిపై ఎల్లవేళలా ఉండాలని ప్రజలందరూ జీవితాంతం సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించడం జరిగిందన్నారు.

# అపర భగీరథుడు చంద్రబాబు: యాగంటి మల్లికార్జున రావు



మాచర్ల నేటి శుభోదయం ఆగస్టు 30: రాష్ట్ర అభివృద్ధికి సాగునీటి ప్రాజెక్టుల పురోగతికి సీఎం చంద్రబాబు నాయుడు అపర భగీరథుడని యాగంటి మల్లికార్జున అన్నారు. ఎన్టీఆర్ హయాంలో తెలుగు గంగ, చంద్రబాబు హయాంలో పట్టిసీమ ప్రాజెక్టు ద్వారా రాయలసీమకు నీళ్లు చేరాయని గుర్తు చేశారు. వైసిపి పాలనలో నిలిచిపోయిన పనులు కూటమి ప్రభుత్వం 3 890 కోట్లు కేటాయించి హంద్రీనీవా ప్రాజెక్టును పూర్తి చేసిందని, కుప్పం వరకు నీరు అందిందని ఆయన తెలిపారు

# మాచర్ల మునిసిపల్ కౌన్సిల్ సమావేశం



మాచర్ల నేటి శుభోదయ ఆగస్టు 30: మాచర్ల పురపాలక సంఘం ఇంజనీరింగ్ విభాగమునకు సంబంధించి వినాయక చవితి సందర్భంగా పురపాలక సంఘం పరిధిలో గల ప్రజలందరూ వినాయకుని నిమజ్జనం కొరకు బొంబాయి కంపెనీ బ్రిడ్జి వద్ద పెద్ద కాలువలో నిమజ్జనం చెయుటకు వచ్చు ప్రజలకు ఎటువంటి ప్రమాదము జరగకుండా కావాల్సిన బారీ కేడ్లు, హైమాస్టు లైట్లు మరియు రాకపోకలకు ఇబ్బందులు లేకుండా పెరిగిన పిచ్చి చెట్లను జె.సి.బి సహాయం తో తీయించవలసిందిగా ఎగ్జిక్యూటివ్ ఆథారిటీ వారు మునిసిపల్ ఇంజనీర్ వారిని ఆదేశించియున్నారు మరియు పోలీస్ డిపార్టుమెంట్ వారు 24/7 పెద్ద కాలువ నందు ఎటువంటి ప్రమాదాలు జరగకుండా



చూసుకొనుటకు అమసరమైన మైక్ సెట్, టెంట్లు, కుర్చీలు, టేబుల్స్ మరియు నిఘా కొరకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయవలసినదిగా ఎగ్జిక్యూటివ్ ఆథారిటీ వారిని కొరియున్నారు. ఎందు పై నిమజ్జనం చేయుటకు వచ్చే పుర ప్రజలకు ఎటువంటి ప్రమాదాలు జరగకుండా అవసరమైన ఏర్పాట్లు చేయుటకు ఖర్చు సుమారు రూ.1,00,000/- లు అవుతుంది. ఇంకా అనేక కాంట్రాక్టు లను ఆమోదించడం జరిగింది

# ఆడపడుచులకు కృతజ్ఞతలు..!



## ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి..!

మాచర్ల నేటి శుభోదయం ఆర్సి ఇంచార్జ్ ఆగస్టు 30: " సూపర్ సిక్స్ - సూపర్ హిట్ " కార్యక్రమంలో భాగంగా కారంపూడి మండల కేంద్రంలో నిర్వహించిన "స్త్రీ శక్తి పథకాల అమలు విజయోత్సవ సభ " ను జయప్రదం చేసిన మాచర్ల నియోజకవర్గ మహిళలందరికీ ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి శనివారం ఓ ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. మహిళల ఆర్థిక చేయూత కోసం తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం వంటి బృహత్తర పథకాలను తీసుకొచ్చి, మహిళల ఆర్థిక ప్రగతికి దోహదపడుతున్న కూటమి ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు మహిళా లోకం రుణపడి ఉంటుందని హర్షం వ్యక్తం చేశారు. విజయోత్సవ సభకు మండలాలు గ్రామాల నుంచి వేలాదిగా తరలివచ్చి, భాగస్వాములైన మహిళలకు, స్వచ్ఛంద సేవ సంఘాల ఆడపడుచులకు, కూటమి పార్టీల మహిళా నాయకురాళ్లకు, కార్యకర్తలకు ఈ సందర్భంగా ఎమ్మెల్యే జూలకంటి మరోసారి కృతజ్ఞతలు తెలియజేశారు.

# మోదీ ప్రభుత్వం రైతు వ్యతిరేకి -ప్రియాంక దండి



విశాఖపట్నం జిల్లా ( నేటి శుభోదయ ప్రతినిధి ఆగస్టు : 31) మోదీ ప్రభుత్వం రైతుల మీద పక్షపాతం చూపిస్తుందని, గతంలో మూడు నల్ల వ్యవసాయ చట్టాలు తీసుకువచ్చి దేశంలో వ్యవసాయం కార్పొరేట్ల చేతిలో పెట్టాలనుకుందని కాంగ్రెస్ పార్టీ విశాఖ తూర్పు నియోజకవర్గ ఇంచార్జ్ ప్రియాంక దండి ఆరోపించారు. ఆగస్టు 18 న మోదీ ప్రభుత్వం అమెరికా నుండి దిగుమతి చేసుకొనే పత్తికి డ్యూటీని రద్దు చేసింది ఇది సెప్టెంబర్ 30 వరకు అమల్లో ఉంటుంది, సహజంగా పత్తి మీద మన దేశం 11% డ్యూటీ విధిస్తుంది. ట్రంప్ ఇప్పటికే చాలా దేశాల మీద 50% డ్యూటీ విధించాడు, ఇతర దేశాలు కూడ అమెరికా పై 50% వరకు డ్యూటీ విధించారు, ట్రంప్ కి చాలా దేశాలు భయపడలేదు, కాని మోదీ ప్రభుత్వం ట్రంప్ కి భయపడుతోంది. మోదీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వల్ల పత్తి అధికంగా పండే తెలంగాణ, పంజాబ్, విదర్భ, మోదీ సొంత రాష్ట్రం గుజరాత్ రైతులు నష్టపోతారు. అక్టోబర్ మాసంలో ఈ రాష్ట్రాలలో రైతులు పత్తి మార్కెట్ లోకి తెస్తారు, అమెరికా నుండి దిగుమతి అయ్యే పత్తి మీద డ్యూటీ తొలగించడం వల్ల మన దేశంలో పత్తి వినియోగదారులు అమెరికా నుండి వచ్చే పత్తి తక్కువకు దొరకడం వల్ల ముందుగానే పెద్ద కొనుకొని పెట్టుకుంటారు, మన దేశంలో పండే పత్తి కొనుగోలు చేయరు, మన దేశ రైతులు తీవ్రంగా నష్టపోతారు. మోదీ ప్రభుత్వం ఎప్పటికప్పుడు రైతు వ్యతిరేకి అని నిరూపించుకుంటోందని ప్రియాంక ఒక ప్రకటనలో తెలియజేసారు.

# వినాయక నామస్మరణతో ఎస్ఆర్ హోమ్స్‌లో భక్తి తరంగాలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: బోనకల్ రోడ్డులోని ఎస్ఆర్ హోమ్స్‌లో ప్రతిష్ఠించిన గణపతి విగ్రహం వద్ద శనివారం నాలుగో రోజు ఉత్సవాలు ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా జరిగాయి. గృహ సముదాయంలో నివసించే కుటుంబాలు సకల శ్రద్ధాభక్తులతో పాల్గొనగా హారతుల జ్యోతులు, మంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాలతో అక్కడి వాతావరణం మరింత పావనమైంది. భక్తి పారవశ్యం పెంపొందింది. ఈ వేడుకల్లో తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్‌చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి, విజయ దంపతులు పాల్గొని వినాయకుని ఆశీస్సులు అందుకున్నారు.

# ఘనంగా జనసేన రాజుపాలెం ఉపాధ్యక్షులు బత్తుల హనుమంతరావు జన్మదిన వేడుకలు... నమస్తే



**(నేటి శుభోదయ):** పల్నాడు ఆగస్టు 30 రాజుపాలెం జనసేన పార్టీ ఉపాధ్యక్షులు బత్తుల హనుమంతరావు పుట్టినరోజు పురస్కరించుకొని రాజుపాలెం మండలం కొండమోడు పరిధిలోని వీరమ్మ కాలనీలో దీనమ్మ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో నడుస్తున్న అనాధ పిల్లల వృద్ధుల ఆశ్రమంలో వారి మధ్య కేక చేసి వారి చేతుల మీదగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో హనుమంతరావు సతీమణి బత్తుల హర్ష కుమార్తెలు పూజ శాలి, వేదప్రియ, అన్నయ్య బత్తల శ్రీనివాసరావు, యశ్వంత్, జస్వంత్,రామ్ శ్రీకాంత్, బండారు తేజ, తరుణ్ తదితరులు పాల్గొన్నారు



# కౌన్సిల్ సమావేశంలో 14 అంశాలు ఆమోదం

## మున్సిపల్ చైర్మన్ షేక్ మదార్ సాహెబ్

## మాచర్ల పట్టణ అభివృద్ధే ధ్యేయం

మాచర్ల, ఆగస్ట్30 (నేటి శుభోదయ): మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి ఆదేశాల మేరకు మున్సిపల్ చైర్మన్ షేక్ మదార్ సాహెబ్ అధ్యక్షతన శనివారం కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. కౌన్సిల్ సమావేశానికి కౌన్సిలర్లు పలువురు హాజరయ్యారు. ఈ సమావేశంలో 14 అంశాలను మున్సిపల్ కౌన్సిలర్లు ఆమోదంనకు మద్దతు తెలపడంతో చైర్మన్ షేక్ మదార్ సాహెబ్ ఆమోదించారు. ఈ సందర్భంగా చైర్మన్ మదార్ సాహెబ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే జూలకంటి నేతృత్వంలో పట్టణ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా పట్టణాభివృద్ధిలో కూటమి ప్రభుత్వం ముందడుగు వేసిందన్నారు. ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డితోనే పట్టణ అభివృద్ధి సాధ్యమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వేణుబాబు, డిఈ సుభాని, ఆర్ఐ వెంగయ్య, పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.కౌన్సిల్ సమావేశంలో 14 అంశాలు ఆమోదం: మున్సిపల్ చైర్మన్ షేక్ మదార్ సాహెబ్

# మాచర్ల పట్టణ అభివృద్ధే ధ్యేయం

మాచర్ల, ఆగస్ట్30 (నేటి శుభోదయ): మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డి ఆదేశాల మేరకు మున్సిపల్ చైర్మన్ షేక్ మదార్ సాహెబ్ అధ్యక్షతన శనివారం కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. కౌన్సిల్ సమావేశానికి కౌన్సిలర్లు పలువురు హాజరయ్యారు. ఈ సమావేశంలో 14 అంశాలను మున్సిపల్ కౌన్సిలర్లు ఆమోదంనకు మద్దతు తెలపడంతో చైర్మన్ షేక్ మదార్ సాహెబ్ ఆమోదించారు. ఈ సందర్భంగా చైర్మన్ మదార్ సాహెబ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే జూలకంటి నేతృత్వంలో పట్టణ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా పట్టణాభివృద్ధిలో కూటమి ప్రభుత్వం ముందడుగు వేసిందన్నారు. ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మారెడ్డితోనే పట్టణ అభివృద్ధి సాధ్యమన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వేణుబాబు, డిఈ సుభాని, ఆర్ఐ వెంగయ్య, పలువురు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# రాజేంద్రనగర్ సిఐ క్యాస్ట్రో రెడ్డి జన్మ దిన వేడుకలు వినాయక నిమజ్జనా విధులో



రాజేంద్రనగర్,ఆగస్టు30(నేటి శుభోదయ): రాజేంద్రనగర్ సిఐ క్యాస్ట్రో రెడ్డి పుట్టినరోజు సందర్భంగా వారు విధులు నిర్వహిస్తుండగా రాజేంద్రనగర్ గణేష్ ఉత్సవ సమితి నిమజ్జన ప్రదేశమైనటువంటి పత్తి కుంట దగ్గర సన్మానం చేయడం జరిగింది.పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందన్నారు.వారి సేవలో రాజేంద్రనగర్లో ప్రజలకు అందించాలని వారి ఆరోగ్యం సహకరించి ఉన్నత పదవిలను అధిరోహించాలని ఆ భగవంతుని కోరడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లాబిజెపి ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్,రాజేంద్రనగర్ జిల్లా కౌన్సిల్ సభ్యులు బందారి బాలకృష్ణ,పవన్,రాజు,వేణుగోపాల్, నరసింహ, రఘుమారెడ్డి,సూరి,కవిత తదితరులు పాల్గొన్నారు.

## జి. ఎస్. ఆర్ .టి క్వాటర్స్ వెల్ఫేర్ యూత్ ఆధ్వర్యంలో

# 3వ గణపతి మహోత్సవములు



నేటి శుభోదయ బ్యూరో గుంటూరు : గుంటూరు: వల్లూరివారి తోట 6 లైన్ లోని జి. ఎస్. ఆర్ .టి క్వాటర్స్ వెల్ఫేర్ యూత్ ఆధ్వర్యంలో 3వ గణపతి ఉత్సవములు ఘనంగా నిర్వహించారు. ఉత్సవంలో భాగంగా భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో సరస్వతీ పూజ,ఉట్టి కొట్టే కార్యక్రమం మరియు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ సభ్యులు నిర్వాహకులు మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా ఈ ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని ఉత్సవంలో భాగంగా ఆదివారం భారీ ఊరేగింపు కార్యక్రమం మరియు లడ్డు వేలంపాట జరుగుతుందని ఈ కార్యక్రమానికి భక్తులు పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ యూత్ సభ్యులు నిర్వాహకులు , భక్తులు పాల్గొన్నారు.

# రుషికొండ భవనాలపై కూటమి ప్రభుత్వం దుష్ప్రచారం చేస్తుంది..

## సుగాలి ప్రీతి అంశం నుంచి ప్రజలను డైవర్షన్ చేయడం కోసం పవన్ కళ్యాణ్ ఋషికొండ భవనాలను పరిశీలన..

## విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ విషయంలో మీచిత్తశుద్ధిని నిరూపించుకోండి..

## వై.యస్.ఆర్.సి.పి విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు శ్రీ కె.కె రాజు ..



విశాఖపట్నం జిల్లా ( నేటి శుభోదయ ప్రతినిధి ఆగస్టు : 30 ) : విశాఖపట్నం జిల్లా వైసీపీ కార్యాలయంలో జరిగిన పత్రికాసమావేశంలో శ్రీ కె.కె రాజు మాట్లాడుతూ.. గతంలో రుషికొండపై టూరిజం హోటల్ ఉండేది అందులో రెండు బార్లు ఉండేవి వాటిలో అసాంఘిక కార్యక్రమాలు జరిగేవి.. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నాటి ముఖ్యమంత్రి శ్రీ వై.యస్ జగన్మోహన్ రెడ్డి టూరిజం హోటల్ తీసేసి విశాఖపట్నంకు వన్నె తెచ్చే విధముగా ఆంధ్రప్రదేశంలో ఐకానిక్ భవనాలను నిర్మాణం చేస్తే నాడు తెలుగుదేశంపార్టీ ,జనసేన, ఎల్లో మీడియా, ఐ-టీడీపీ సోషల్ మీడియా లో వైసీపీ ప్రభుత్వంపై విష ప్రచారం చేశారు. మీమంత్రులు,ఎమ్మెల్యేలు రుషికొండ భవనాలు అద్భుతంగా ఉన్నాయని చెప్పారు. అమరావతి సచివాలయ భవనాలు కంటే తక్కువ రేటుకు ఋషికొండ భవనాలను జగన్ నిర్మించారు అని అన్నారు.

# శంషాబాద్ మండలంలో బోగస్ ఓట్లు ఉంటే వెంటనే తొలగించండి

## శంషాబాద్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంచర్ల మోహన్ రావు.



రాజేంద్ర నగర్,ఆగస్టు30(నేటి శుభోదయ):స్థానిక గ్రామపంచాయతీలలో ఉన్న ప్రజల ఓట్లను పరిశీలించి బోగస్ ఓట్లు ఉంటే వెంటనే తొలగించాలని శంషాబాద్ మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మంచర్ల మోహన్ రావు తెలిపారు.శనివారం శంషాబాద్ మండలంలోని ప్రతి గ్రామంలో క్షేత్రస్థాయి పరిశీలన పారదర్శకంగా జరిపి బోగస్ ఓట్లను తొలగించవలసిందిగా శంషాబాద్ తాసిల్దార్ ను కోరడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డిసిసిబి డైరెక్టర్ మల్కారం పిఏసిఎస్ చైర్మన్ బుర్కుంట సతీష్,వివిధ రాజకీయ పార్టీల అధ్యక్షులు,నాయకులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ కి వైజాగ్ వచ్చినప్పుడే
# రుషికొండ ప్యాలేస్ గుర్తొస్తుంది



విశాఖపట్నం జిల్లా ( నేటి శుభోదయ ప్రతినిధి ఆగస్టు : 30 ) ఎన్నికల ముందు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ రుషికొండ ప్యాలేస్ మీద గగ్గోలు పెట్టారు, కాని అధికారంలోకి వచ్చాక నిరూపయోగంగా ఉంచారు, విశాఖ వచ్చినప్పుడే పవన్ కళ్యాణ్ కి రుషికొండ ప్యాలేస్ గుర్తు వస్తుందని కాంగ్రెస్ పార్టీ విశాఖ తూర్పు నియోజకవర్గ ఇంచార్జ్ ప్రియాంక దండి అన్నారు. చంద్రబాబు దర్శనికుడని పవన్ కళ్యాణ్ పొగుడుతాడు, ఈ భవనాన్ని ఎలా ఉపయోగించాలో ఆయనకి బాగా తెలుసంటాడు, అంటే మీకు ఏది తెలియదని ఒప్పుకుంటున్నారా? మీ పార్టీ నుండే కందుల దుర్గేష్ పర్యాటక శాఖ మంత్రిగా ఉన్నారు, అంతా చంద్రబాబు చెప్పినట్టే చేస్తే మీకు ఇంక మంత్రి పదవులు ఎందుకని ఆమె ప్రశ్నించారు. పవన్ కళ్యాణ్ మాటలు వింటుంటే జనసైనికులు సిగ్గు పడుతున్నారని, ఇది జనసేననా లేక చంద్రబాబు భజన సేననా అని వాళ్లు మాట్లాడుకుంటున్నారని ప్రియాంక అన్నారు. రుషికొండ ప్యాలేస్ ని హైదరాబాద్ లో తాజ్ ఫాలక్ నామలా ఉపయోగించడం ద్వారా ప్రభుత్వానికి ఆదాయం వస్తుందని లేదా ఇంటర్నేషనల్ హోటల్స్ కి లీజ్ కి ఇవ్వచ్చుని,జగన్ మీద, వైసీపీ మీద విమర్శలు ఆపి ముందు ప్యాలేస్ వినియోగంలోకి తీసుకురావాలని ప్రియాంక సూచన చేసారు. అధికారంలోకి వచ్చి ఏడాది దాటిన ఇంతవరకు ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడం దారుణమని, ఆ భవంతి నిరూపయోగంగా ఉంచి పాడైతే జగన్ నాసిరకం నిర్మాణం చేసాడని జగన్ మీద, వైసీపీ మీద నిందలు వేసే రాజకీయ కుట్ర చేస్తున్నారా అని ప్రియాంక ప్రశ్నించారు.

## హానికరమైన ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో కోటిలింగాల వినాయకుడిని
### ఏర్పాటు చేసిన లంబోదర ట్రస్ట్‌పై - చిన్నారి సాహితి న్యాయ పోరాటం



విశాఖపట్నం జిల్లా ( నేటి శుభోదయ ప్రతినిధి ఆగస్టు : 30 ): గాజువాకకు చెందిన చిన్నారి గోంప సాహితి పర్యావరణ పరిరక్షణ కోసం గాజువాక డిపో కొత్త నక్కవానిపాలెంలో కోటిలింగాల వినాయకుడు పేరుతో ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ కోటిలింగాలను తయారుచేసి వినాయకుడిగా అమర్చి దర్శనం, పార్కింగ్, చెప్పులు స్టాండ్, ఎగ్జిబిషన్, పేరుతో డబ్బును వసూలు చేస్తున్నారు. దీనికోసం లొంబోదర ట్రస్ట్ నిర్వాహకుడును ఎన్నిసార్లు పర్యావరణం కోసం ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ వాడొద్దని ఈ చిన్నారి సాహితి ప్రాధేయపడిన స్పందించలేదు దీనితో ఈ చిన్నారి తన తండ్రి సహ కారంతో న్యాయపోరాటాన్ని ప్రారంభించింది ఆమె అనుమతులు ఇచ్చిన సంబంధిత శాఖలకు ప్లాస్టర్ అఫ్ పారిస్ (పాప్) విగ్రహాలు, కోట్లింగాలు వాడటం వల్ల తీవ్రమైన పర్యావరణ కాలుష్యం కలుగుతోందని ఆక్షేపించారు. లంబోదర ట్రస్ట్ అనధికారంగా దర్శనం, పార్కింగ్, ఎగ్జిబిషన్, చప్పళ్ళ స్టాండ్ పేర్లతో భక్తుల నుండి భారీ మొత్తాలు వసూలు చేస్తోందని పేర్కొన్నారు ఇలాంటి కార్య క్రమాలకు సంబంధిత శాఖలు ఎలా అనుమతులు ఇచ్చాయి? ఏ పత్రాలు తీసుకున్నారు? అనే అంశాలపై ర్ టీ ఐ దరఖాస్తులు కూడా వేశారు దీనితోపాటు పాప్ వ్యర్థాలను తొలగించి శాస్త్రీయంగా నిర్వర్తించాలి. అనధికారిక డబ్బు వసూళ్లను తక్షణం ఆపాలి పర్యావరణ నష్టానికి పరిహారంగా లంబోదర ట్రస్ట్ 1 కోటి చెట్లు నాటే బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు 15 రోజుల్లో చర్యలు తీసుకోకపోతే ఈ అంశంపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టు లో పబ్లిక్ ఇంటరెస్ట్ లిటిగేషన్ (పైల్) వేయనున్నట్లు ప్రముఖ న్యాయవాది కాంద్రేగుల లీలా హరిప్రసాద్ నోటీసులో హెచ్చ రించారు.

## అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎస్సై కూచిపూడి జగదీష్
### ప్రతి ఒక్కరూ భక్తిశ్రద్ధలతో గణపతినవరాత్రులను జరుపుకోవాలి
### అన్నదాన కార్యక్రమ అనేది ఒక మహత్తర కార్యక్రమం
### అన్ని దానాల కంటే అన్నదానం గొప్పది



తిరుమలాయపాలెం, నేటి శుభోదయ ::: తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామంలో రైస్ మిల్ బజార్ నందు శనివారం యువ విగ్నేశ్వర యూత్ ఆధ్వర్యంలో గణపతి నవరాత్రి ఉత్సవాలలో భాగంగా రైస్ మిల్ బజార్లో ఎంతో ప్రతిష్టాత్మకంగా పూజలందుకుంటున్న గణపతి మండపం వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎస్సై కూచిపూడి జగదీష్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో ఎంతో ఆనందోత్సవాల నడుమ జరుపుకునే ఈ వినాయక నవరాత్రి ఉత్సవాలను ప్రతి ఒక్కరు భక్తి భావంతో భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని కోరినారు గ్రామాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తొమ్మిది రోజులు వినాయక నవరాత్రి ఉత్సవాలను జరుపుకోవాలని సూచించారు. యువకులు పెద్దవారు ఈ సాంప్రదాయ బద్ధంగా జరుపుకునే గణపతి నవరాత్రి ఉత్సవాల ద్వారా సమాజంలోభక్తి భావాలు పెరిగి చెడు దురాలవాటులకు దూరంగా ఉండటానికి ఒక వేదికగా ఉండాలని సూచించినారు. వినాయక మండపాల వద్ద జరిపే అన్నదాన కార్యక్రమం ఎంతో పవిత్రమైనదని దానిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆ వినాయకుడి కృపకు అందరూ పాత్రులు కావాలని ఈ సందర్భంగా కోరినారు ఈ కార్యక్రమంలో యువ విగ్నేశ్వర యూత్ సభ్యులు జాల మల్లేశ్వరరావు ప్రవీణ్ రామారావు హరీష్ నరేష్ రమేష్ కృష్ణ రాజేష్ తదితరులు పాల్గొన్నారు

## ఆల్ ఇండియా నీట్ ర్యాంకు సాధించిన
# మిట్టపల్లి ఐశ్వర్యా కి సన్మానం




వైరా,నేటి శుభోదయ ::: వైరా కి చెందిన మిట్టపల్లి నాగేశ్వరావు అనురాధ దంపతుల కూతురు మిట్టపల్లి ఐశ్వర్య నీట్ ఆల్ ఇండియా 21685 ర్యాంకు సాధించింది. ఈ సందర్భంగా శనివారం వైరాలో పలువురు మిట్టపల్లి నాగేశ్వరావు గోల్డ్ షాప్ నివాసం నందు ఐశ్వర్యా ను శాలువా కప్పి స్వీట్స్ తినిపించి సన్మానించారు. సన్మానించిన వారిలో వజినేపల్లి చక్రవర్తి, వజినేపల్లి రవి తదితరులు ఉన్నారు.

## చత్తీస్గడ్ లో మరో టీచర్ను హతమార్చిన మావోయిస్టులు



ఖమ్మం, చింతూరు, నేటి శుభోదయ ::: రెండు రోజుల వ్యవధి లో మావోయిస్టులు ఇద్దరు టీచర్లను ఇన్ఫార్మర్ నేపంతో హత్య గావించారు. తాజాగా సుకుమా జిల్లాలోని జేగురుగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో సిల్గేర్ ప్రాంతంలోని మండే మార్క గ్రామంలో జరిగింది. లక్ష్మణ్ బార్సే(27) అనే టీచర్ను మొదట మావోయిస్టులు కిడ్నాప్ చేశారు. అన్న అడవులకు తీసుకెళ్లి హత్య చేశారు. ఇతను మొదట బీజాపూర్ లోని పెగడపల్లి గ్రామనివాసి, లక్ష్మణ్ సిల్గేరులో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాడు. ఇప్పటివరకు బీజాపూర్ జిల్లాలో ఆరుగురు టీచర్లను, సుకుమా జిల్లాలో ఐదుగురు టీచర్లను మావోయిస్టులో హత మార్చారు.

# టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో యూనియన్ కీలక నిర్ణయాలు

### పెన్షన్ హక్కుల కోసం ఉద్యోగుల ఐక్య పోరాటం

ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రభుత్వ ఉద్యోగుల పెన్షన్ హక్కుల కోసం జరుగుతున్న పోరాటంలో భాగంగా టీఎన్జీవోస్ యూనియన్ ఖమ్మం జిల్లా శాఖ శనివారం నిర్వహించిన కార్యవర్గ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. యూనియన్ అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను ప్రెస్ నోట్ రూపంలో విడుదల చేశారు.



### పెన్షన్ విద్రోహ దినం - సెప్టెంబర్ 1

రాష్ట్ర తెలంగాణ ఉద్యోగ సంఘం జేఏసీ కార్యాచరణలో భాగంగా సెప్టెంబర్ 1న 'పెన్షన్ విద్రోహ దినం'గా పాటించాలని



యూనియన్ నిర్ణయించింది. ఈ సందర్భంగా ఖమ్మంలోని ఐడిఓసి కార్యాలయం వద్ద ఉదయం 10 గంటలకు ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు, నల్ల దుస్తులు ధరించి నిరసన తెలియజేయనున్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులంతా పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని యూనియన్ పిలుపునిచ్చింది.

### బస్సు యాత్ర, చలో హైదరాబాద్

ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సెప్టెంబర్ 18న రాష్ట్ర తెలంగాణ ఉద్యోగ సంఘం జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించే బస్సు యాత్రలో, అలాగే అక్టోబర్ 12న జరిగే 'చలో హైదరాబాద్' కార్యక్రమంలో ఉద్యోగులు భారీ సంఖ్యలో పాల్గొనాలని కార్యవర్గం తీర్మానించింది. ఈ కార్యక్రమాల ద్వారా పెన్షన్ హక్కుల కోసం ఉద్యోగుల ఐక్యతను చాటాలని యూనియన్ లక్ష్యంగా పెట్టుకుంది.

### పదవీ విరమణ నాయకులకు ఘన సన్మానం




సమావేశంలో ఆగస్టు 31న పదవీ విరమణ చేస్తున్న టీజీవో ఖమ్మం జిల్లా అధ్యక్షులు కస్తాల సత్యనారాయణ, టీఎన్జీవోస్ యూనియన్ ఉపాధ్యక్షుడు ఆయుష్ ప్రకాష్‌లను ఘనంగా సత్కరించారు. సేవలను కార్యవర్గం కొనియాడింది.

### తెలంగాణ ఉద్యోగ సంఘంలో భాగస్వామ్యం

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులందరికీ టిజిఈ హైట్స్ లో భాగస్వామ్యం కల్పించేందుకు కృషి చేయాలని కార్యవర్గం నిర్ణయించింది. ఈ దిశగా ఉద్యోగులకు అవసరమైన మార్గదర్శనం, సమాచారం అందించేందుకు యూనియన్ కట్టుబడి ఉంది. ఈ సమావేశంలో యూనియన్ కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్, కేంద్ర సంఘం కార్యదర్శులు జెడ్ ఎస్ జైపాల్, విజయ్ కుమార్, గంగవరపు బాలకృష్ణ, అసోసియేట్ ప్రెసిడెంట్ దుర్గాప్రసాద్, కోశాధికారి వల్లపు వెంకన్న, జిల్లా కార్యవర్గ సభ్యులు, యూనిట్ అధ్యక్ష, కార్యదర్శులు, ఫోరం అధ్యక్ష, కార్యదర్శులు, మహిళా విభాగం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు. ఉద్యోగులంతా ఐక్యంగా పోరాడి, రాబోయే కార్యక్రమాలను జయవంతం చేయాలని టీఎన్జీవోస్ యూనియన్ ఖమ్మం జిల్లా కార్యవర్గం పిలుపునిచ్చింది.

# సీఎం ,డిప్యూటీ సీఎంలు విశాఖ ప్రజలకిచ్చిన వాగ్దానాలపై ప్రకటన చేయాలి

## వామపక్ష పార్టీలు డిమాండ్.



విశాఖపట్నం జిల్లా ( నేటి శుభోదయ ప్రతినిధి ఆగస్టు : 30 ): రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ విశాఖపట్నం పర్యటనలో ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో వీరు విశాఖ ప్రజలకిచ్చిన ప్రధాన వాగ్దానాలపై ప్రకటన చేయాలని డిమాండ్ చేస్తూ వామపక్ష పార్టీలు నేడు జీవిఎంసి గాంధీ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించాయి. కార్యక్రమాన్నుద్దేశించి సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం జగ్గు నాయుడు ,సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె రెహమాన్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమొక్రసీ విశాఖ విజయనగరం ఏరియా కార్యదర్శి ఎం వెంకటేశ్వర్లు, సిపిఐ ఎంఎల్ ప్రజాపోరు జిల్లా కార్యదర్శి కే దేవసహాయం లు మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్ లు విశాఖ స్టీల్ ప్లాంట్ ను ప్రభుత్వ రంగంలో కాపాడుతాం. సొంత గనులు సాధించి,లాభాలు బాట పట్టిస్తాం. నిర్వాసితులకు ఉద్యోగాలు కల్పిస్తాం. యువతకు ఉపాధి పెంచుతామని వాగ్దానం చేశారు. కేంద్ర మోడీ ప్రభుత్వం ఈవోఐ పేరుతో విశాఖ ఉక్కు లోని కీలక విభాగాలను 46 ముక్కలు చేసి ప్రైవేటీకరిస్తున్నది. ఈవోఐ ఆపుతామని వీరు ప్రకటన చేయాలి. విశాఖ స్టీల్ ప్లాంట్ లాభాల బాట పట్టేందుకు సొంతగనులు అవసరం. విశాఖ ఎంపీ ,రాష్ట్ర తెలుగుదేశం ఎంపీలు విశాఖ ఉక్కు కోసం కాకుండా అనకాపల్లి జిల్లా నక్కపల్లి ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్ కు సొంత గనులు కేటాయించమని కేంద్ర ఉక్కు గనులు శాఖా మంత్రిని కోరారు. ఇది విశాఖ ప్రజలను దగా చేయడమే. విశాఖ ఉక్కుకు సొంత గనులు సాధిస్తామని సీఎం, డిప్యూటీ సీఎంలు ప్రకటించాలి. ప్లాంట్లో కార్మికులు ఎక్కువైపోయారని అబద్ధ ప్రకటనలు చేసి నైపుణ్యం గల 5 వేల మంది కాంట్రాక్ట్ కార్మికులను చట్ట విరుద్ధంగా తొలగించారు. వీరి స్థానంలో బీహార్ , ఒడిశా ,ఝూర?ండ్, ఛత్తీస్గడ్ రాష్ట్రాల నుండి కొత్త కార్మికులను నియమిస్తున్నారు. ఈ దుర్మార్గం ఆపాలి. తొలగించిన 5,000 మందిని విధుల్లోకి పెడతామని వీరు ప్రకటించాలి. జగన్ ప్రభుత్వం నియంతృత్వ పాలన సాగిస్తోంది. మేము ప్రజాస్వామ్యాన్ని, కార్మికుల ప్రజల ప్రజాతంత్ర హక్కులను కాపాడుతామని హామీ ఇచ్చి ఐదు సంవత్సరాల నుంచి నడుస్తున్న విశాఖ ఉక్కు నిరాహార దీక్ష శిబిరాన్ని తొలగించారు. చుట్టూ ఇనుప కంచెవేశారు. పోలీస్ నిర్బంధాన్ని పెంచారు. శిబిరం నిర్వహణకు ఎట్టి ఆటంకాలు లేకుండా చేస్తామని వీరు ప్రకటించాలి. సంస్థలో 6 వేల పర్మినెంట్ ఉద్యోగ ఖాళీలున్నాయి. వీటిని భర్తీ చేసి నిర్వాసితులకు ఉద్యోగాలు కల్పిస్తామని వీరు ప్రకటన చేయాలి. కొండలను పర్యావరణాన్ని ప్రభుత్వ భూములను పరిరక్షిస్తామని హామీ ఇచ్చి, విశాఖ సాగర తీరంలో సి ఆర్ జెడ్ నిబంధనలకు తిలోదకాలిచ్చి సుమారు 14 ఎకరాల భూములను విదేశీ ప్రైవేట్ సంస్థ లు లు కి కట్టబెట్టారు. ఈ భూ కేటాయింపులను వెంటనే రద్దు చేస్తూ చంద్రబాబు పవన్ కళ్యాణ్ లు ప్రకటన చేయాలి. జగన్మోహన్ రెడ్డి విద్యుత్తు స్మార్ట్ మీటర్లు బిగిస్తే వాటిని పగలకొట్టమని ప్రజలకు నారా లోకేష్ పిలుపునిచ్చారు. మాకు అధికారం ఇస్తే స్మార్ట్ మీటర్లు చార్జీలు అదనపు చార్జీలు రద్దు చేస్తామని చంద్రబాబు, పవన్ కళ్యాణ్ లు ఊరూరా తిరిగి సభలు పెట్టి ప్రజలకు వాగ్దానం చేశారు. నేడు అవే అదా నీ స్మార్ట్ మీటర్లు, అవే విద్యుత్ భారాలు ప్రజలపై వేస్తున్నారు. వీటిని రద్దు చేస్తూ వీరు ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో విశాఖ ప్రజలను వీరు వంచించిన వారవుతారని, ఇందుకు తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. కార్యక్రమానికి సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ నాయకులు ఎస్ వెంకటలక్ష్మి అధ్యక్షత వహించారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్కే ఎస్ వి కుమార్, బి జగన్, బి మణి, వి .కృష్ణారావు, సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. మన్మథరావు క్షేత్రపాలరెడ్డి, కే .వనజాక్షి, ఎస్కే బేగం, సిపిఎం సిపిఐ వామపక్ష పార్టీల నాయకులు బి ఈశ్వరమ్మ, పి పైడిరాజు ,ఎం సుబ్బారావు, కే పుష్పలత, బి నాగభూషణం, వై కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం
# అందజేసిన వైసీపీ నేత ముదునూరి మురళీరాజు



కాకినాడ జిల్లా, ప్రత్తిపాడు, ఆగస్టు 30, (నేటి శుభోదయ) : పేద ప్రజల కష్టాన్ని తన కష్టంగా భావిస్తున్నానని ప్రత్తిపాడు నియోజకవర్గ వైసిపి నేత, నరసాపురం పార్లమెంటరీ పరిశీలకుడు, ఎంఎంఆర్



ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీ రాజు శనివారం మూడు కుటుంబాలకు తన వంతు సాయం అందించి మరో మారు దాతృత్వం చాటుకున్నారు. మండలంలోని కిత్తామూరుపేట గిరిజన గ్రామానికి చెందిన భూముల నూకాలమ్మ మామయ్య ఇటీవల స్వర్గస్తులయ్యారు. అలాగే అదే గ్రామానికి చెందిన కార్యం అర్జునుడు ఇటీవల రోడ్డు ప్రమాదంలో కాలు ఫ్రాక్చర్ అయింది ఈ సందర్భంగా అర్జునుడును పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు. అలాగే పెద్దిపాలెం గ్రామానికి చెందిన రాళ్ల అప్పారావు అనారోగ్యంతో ఉండగా ఆ కుటుంబాలను మురళీకృష్ణ రాజు పరామర్శించి రూ. 5000 చొప్పున



ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా ముదునూరి మాట్లాడుతూ ప్రత్తిపాడు నియోజకవర్గంలో వైసీపీ కార్యకర్తలకు, నిరుపేదలకు, తనను అభిమానించే వారికి ఏ కష్టం వచ్చినా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. నియోజకవర్గంలో ముదునూరి ఎంఎంఆర్ ట్రస్ట్ ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలను పలువురు అభినందిస్తున్నారు. సంపాదనే కాదు. సాయం చేసే మనసు ఉండాలని పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు మురళీ రాజు. అనంతరం చినశంకర్ల పూడి గ్రామంలో ఎంపీటీసీ పిల్లా చిన్న కుటుంబాన్ని పరామర్శించారు. బాధిత కుటుంబాలను మురళీకృష్ణంరాజు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో లొ0డబాబు,మేక చంటిబాబు, విత్తనాల నాగేశ్వరరావు, నాని పల్లి చంటి, కోనబాబ్జి, దాడి పుత్తయ్య, దెందుకూరి హరిరాజు, భాస్కర్, తిమ్మిశెట్టి రాజా, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీగా మాజీ ఇండియా క్రికెట్ కెప్టెన్ అజారుద్దీన్?



హైదరాబాద్, నేటి శుభోదయ ::: గవర్నర్ కోటలో ఎమ్మెల్సీలుగా కోదండరాం అజారుద్దీన్ పేర్లను సిఫార్సును చేస్తూ తెలంగాణ క్యాబినెట్ ఆమోదం తెలిపింది సుప్రీంకోర్టు తీర్పుతో కేబినెట్ మరోసారి గవర్నర్ కోట ఎమ్మెల్సీల పేర్లను సిఫార్సు చేసింది, అయితే కోదండరాం పేరుతో పాటు ఈసారి అమీర్ అలీ ఖాన్ స్థానంలో అజారుద్దీన్ కు స్థానం కల్పించింది, రేవంత్ సర్కార్. తెలంగాణలోని రేవంత్ రెడ్డి ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలపై కీలక నిర్ణయం తీసుకుంది. షెడ్యూల్ ప్రకారమే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించనున్న ట్లు వెల్లడించింది. ఈ మేరకు లోకల్ బాడీ ఎలక్షన్స్‌కు గ్రీన్ సిగ్నల్ ఇస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. సెప్టెంబర్‌లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఎన్నికల కమిషన్‌కు తెలంగాణ ప్రభుత్వం లేఖ రాసింది.అంతేకాకుండా రిజర్వేషన్లలో సీలింగ్ క్యాప్ ఎత్తివేతకు తెలంగాణ కేబినెట్ ఆమోదం తెలిపింది. స్పెషల్ జీవోతో ఎన్నికలకు వెళ్లాలని డెసిషన్ తీసుకుంది. రిజర్వేషన్ల పరిమితిని ఎత్తేస్తూ అసెంబ్లీలో తీర్మానం చెయ్యాలని నిర్ణయం తీసుకుంది. కాగా ఎమ్మెల్సీలుగా కోదండరాం, అమీర్ అలీఖాన్ ఎన్నికను రద్దు చేసింది సుప్రీంకోర్టు అయితే జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో ఎమ్మెల్సీగా అజహరుద్దీన్ ఎంపిక ఆసక్తికరరంగా మారింది.

## ఎజెండాను రాత్రికి రాత్రే డిసైడ్ చేస్తామంటే ఎలా?



హైదరాబాద్, : ప్రజా సమస్యలపై మాట్లాడకుండా.. రెండు రోజులే అసెంబ్లీ నిర్వహించి చేతులు దులుపుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం చూస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీష్ రావు ఆరోపించారు. శనివారం బీఏసీ సమావేశం నుంచి అర్ధాంతరంగా బయటకు వచ్చిన ఆయన.. మీడియా పాయింట్ వద్ద మాట్లాడారు. శాసన సభలో వరదల పై చర్చించాలని కోరాం. ఫీజ్ రీయింబర్స్మెంటుపై మాట్లాడాలని కోరాం. యూరియా కొరత పై మాట్లాడాలి కోరాం. ప్రభుత్వ ఉద్యోగుల టీఏ, డీఏపై మాట్లాడాలనీ కోరాం. ప్రజా సమస్యలు మాట్లాడకుండా రెండు రోజులే సభ నిర్వహిస్తామని చెబుతున్నారు. మేం 15 రోజులు అసెంబ్లీని నిర్వహించాలని కోరాం. వరదపై మాట్లాడకుండా బురద రాజకీయం చేయాలని చూస్తున్నారు. ప్రధాన ప్రతిపక్షంగా ఎరువులపై చర్చించాలని ఇవాళ సభ నుంచి వాకౌట్ చేశాం. ప్రజా పాలన అంటే ప్రతిపక్షాల గొంతు నొక్కడమా..?. బీఏసీ సమావేశం అర్థం పర్థం లేకుండా పోయింది. రేపటి ఎజెండా ఏందో ఇప్పటి వరకు చెప్పలేదు. రాత్రికి చెబితే ప్రతిపక్ష ఎమ్మెల్యే లు ఎప్పుడూ ప్రిపేర్ అవ్వాలి. అందుకే బీఏసీ నుంచి వాకౌట్ చేశాం అని హరీష్‌రావు అన్నారు. ఇదిలా ఉంటే.. సభ ఎన్నిరోజులపాటు నిర్వహించాలన్నది రేపు(ఆదివారం) నిర్ణయిస్తామని శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అంటున్నారు. "కాళేశ్వరం కమిషన్ రిపోర్ట్ పై రేపు సభలో చర్చ ఉంటుంది. బీసీ రిజర్వేషన్ల బిల్లు ను రేపు సభలో పెడతాం. బీఆర్ఎస్‌కు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చేందుకు అనుమతి ఇవ్వాలా? లేదా? అనేది స్పీకర్ నిర్ణయం తీసుకుంటారు. అన్ని అంశాలపై చర్చ చేయాలంటే.. నాలుగైదు రోజులు బ్రేక్ ఇచ్చి సభ నడుపుతాం. గణేష్ నిమజ్జనం ,వరదల నేపథ్యంలో.. మధ్య లో బ్రేక్ ఇవ్వాలని డిసైడ్ అయ్యాం అని శ్రీధర్‌బాబు మీడియాకు తెలిపారు.

# కాంగ్రెస్ కొత్త వ్యూహం.. ఎమ్మెల్సీలుగా కోదండరాం, అజహరుద్దీన్‌లు



**హైదరాబాద్, :** తెలంగాణలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకంపై ఉత్కంఠకు తెరపడింది. ప్రముఖ విద్యావేత్త, తెలంగాణ జన సమితి అధ్యక్షుడు ప్రొ. కోదండరాం, అలాగే మైనారిటీ నాయకుడు, మాజీ క్రికెటర్ అజహరుద్దీన్‌ల పేర్లను గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవులకు తెలంగాణ కేబినెట్ ఆమోదించింది. ఈ మేరకు ఇద్దరి పేర్లను గవర్నర్ ఆమోదానికి పంపింది. ఈ నిర్ణయం వెనుక కొన్ని కీలక పరిణామాలు ఉన్నాయి. ముఖ్యంగా జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో అజహరుద్దీన్ ఎమ్మెల్యే అభ్యర్థి స్థానాన్ని ఆశించారు. అయితే.. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అతనికి శాసన మండలిలో చోటు కల్పించాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. గత కొంతకాలంగా ఈ ఎమ్మెల్సీ రేసులో ఉన్న సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అమీర్ అలీ ఖాన్ పేరును కాంగ్రెస్ అధిష్టానం చివరి నిమిషంలో పక్కన పెట్టింది. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించిన ప్రొ. కోదండరాంకు ఈ ఎమ్మెల్సీ పదవి ఇవ్వడం రాజకీయంగా ప్రాధాన్యత సంతరించుకుంది. అధికారంలోకి వచ్చిన తర్వాత వివిధ వర్గాలను, ముఖ్యంగా మేధావులను తమ వైపు ఆకర్షించుకునే ప్రయత్నంలో భాగంగానే కాంగ్రెస్ ఈ నిర్ణయం తీసుకుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ప్రొ. కోదండరాం ప్రస్తుతం తెలంగాణ జన సమితి అధ్యక్షుడిగా ఉన్నారు. కాంగ్రెస్ తో కలిసి గతంలో ఎన్నికల్లో పోటీ చేశారు. మాజీ క్రికెటర్, టీం ఇండియా కెప్టెన్ అయిన అజహరుద్దీన్ చాలా కాలంగా రాజకీయాల్లో చురుకుగా ఉన్నారు. గతంలో ఆయన లోక్‌సభ సభ్యుడిగా కూడా ఎన్నికయ్యారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేయాలనుకున్న ఆయనకు ఇప్పుడు ఎమ్మెల్సీ పదవి దక్కడం రాజకీయంగా కీలక మలుపుగా భావిస్తున్నారు. ఈ నిర్ణయం ద్వారా కాంగ్రెస్ మైనారిటీ వర్గాలను సంతృప్తిపరచడంతో పాటు, హైదరాబాద్‌లో పార్టీ బలాన్ని పెంచుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉంటే.. సుప్రీంకోర్టు గవర్నర్ కోటా ఎమ్మెల్సీలను రద్దు చేసి షాక్ ఇచ్చింది. ఇప్పుడు అదే కోటాలో మళ్లీ కోదండరాంను నామినేట్ చేశారు రేవంత్ రెడ్డి. '15 రోజుల్లో మళ్లీ కోదండరాంను ఎమ్మెల్సీగా పంపుతా.. ఎవడు అడ్డొస్తాడో చూస్తా..' అని ఈ మధ్యే చెప్పారు. అన్నట్టుగానే మళ్లీ పంపించారు. ఇప్పుడు గవర్నర్ ఆమోదిస్తారా..? లేకుంటే చట్టపరమైన సవాళ్లు ఏమైనా ఎదురయ్యే అవకాశం ఉందా..? అనే విషయం తెలనుంది.

# కుప్పం ప్రాంత అభివృద్ధి కోసం సీఎం సమక్షంలో 6 ఎంఓయూలు!



**అమరావతి,:** కుప్పం ప్రాంత అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమక్షంలో 6 ఎంఓయూలు కుదిరాయి. కుప్పం పరిధిలో వ్యర్థాల నుంచి సంపద కార్యక్రమం అమలు కోసం ఏజీఎస్-ఐటీసీతో ఒప్పందం కుదిరింది. వ్యర్థాల సుస్థిర నిర్వహణపై ఇంటింటి ప్రచారం, పాఠశాలల్లో అవగాహనా కార్యక్రమాలను 15 ఏళ్ల పాటు నిర్వహించేలా ఒప్పందంజరిగింది. మహిళా పారిశ్రామికవేత్తలను తయారుచేయటం, మహిళా సంఘాలు తయారు చేసిన ఉత్పత్తులకు గ్రామీణ ప్రాంతాల్లో మార్కెటింగ్ అంశాలపై షీలీడ్స్ సంస్థతో ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. కుప్పం నియోజకవర్గంలో 10వేల మంది మహిళల్ని ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా తయారు చేయటంతో పాటు గ్రామీణ మార్కెట్లను అందిపుచ్చుకునేలా శిక్షణ ఇచ్చేందుకు ఎంఓయూ చేసుకుంది. కుప్పంలో ఫైబర్ బోర్డు ఉత్పత్తి కోసం కింగ్స్ వుడ్ డెకార్ ప్రైవేట్ లిమిటెడ్‌తో ఎంఓయూ కుదిరింది. రూ.1,100 కోట్ల పెట్టుబడితో మీడియం డెన్సిటీ ఫైబర్ బోర్డును కింగ్స్ వుడ్ సంస్థ ఉత్పత్తి చేయనుంది. ఈ యూనిట్ ఏర్పాటుతో 2012 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగ అవకాశాలు రానున్నాయి. కుప్పంలో 2 సీటర్ ట్రైనింగ్ ఎయిర్ క్రాఫ్ట్ తయారీ యూనిట్ ఏర్పాటు చేసేందుకు పయనీర్ క్లీన్ యాంప్స్ లిమిటెడ్ ఒప్పందం చేసింది. రూ.150 కోట్ల పెట్టుబడితో ఏడాదికి 70 నుంచి 100 శిక్షణకు ఉపయోగించే 2 సీటర్ విమానాలను తయారు చేయనుంది. మొత్తం 250 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగ అవకాశాలు కల్పించనుంది. బెంగుళూరుకు చెందిన స్పేస్ టెక్నాలజీ సంస్థ ఎత్రెయాల్ ఎక్స్ ప్లోరేషన్ గిల్డ్ సంస్థతో ప్రభుత్వం అవగాహన ఒప్పందం కుదిరింది. మీడియం లిఫ్ట్ లాంచింగ్ రాకెట్ రేజర్ క్రెస్ట్ ఎంకె-1 తయారీ ఫ్యాక్టరీ ఏర్పాటు కోసం ఎత్రెయాల్ ఒప్పందం చేసుకుంది. రూ.500 కోట్ల పెట్టుబడిని మూడు దశల్లో పెట్టేలా కార్యాచరణ, మొత్తం 500 మందికి ఉద్యోగ అవకాశాలు లభించనున్నాయి. అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్ హబ్ ఏర్పాటు చేసేందుకు రెడ్ బెర్రీ ఫుడ్ లాజిస్టిక్స్ తో ఎంఓయూ కుదిరింది. రూ.300 కోట్ల పెట్టుబడితో 15 వేల మందికి ఉపాధి కల్పించేలా ప్రతిపాదన సమర్పించింది. మామిడి, జామ, టమాటో పల్పింగ్ యూనిట్లను ఈ సంస్థ ఏర్పాటు చేయనుంది.

# వీడియోలో ఉన్నది కోటంరెడ్డి మనుషులే..! ఈ కేసులో ఎవరిని ఇరికిస్తారో..?



**అమరావతి,:** టీడీపీ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి హత్యకు కుట్ర అంటూ ఓ వీడియో వైరల్‌గా మారిపోయింది.. అయితే, ఈ విషయంలోనూ టీడీపీ, వైసీపీ నేతల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది.. ఈ వ్యవహారంపై మీడియాతో మాట్లాడిన వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి.. ఎమ్మెల్యేల మీద వరుస హత్యా ప్రయత్నాలు జరుగుతున్నాయి.. ఈ కేసులో ఎవరిని ఇరికిస్తారో చూడాలని వ్యాఖ్యానించారు.. నాటకాల రాయుళ్లు అందరూ ఒక్కో డ్రామా వేస్తున్నారు.. అందులో ర్యాంకింగ్ ఇస్తే శ్రీధర్ రెడ్డికి నంబర్ వన్ స్థానం వస్తుందని ఎద్దేవా చేశారు.. రౌడీ గ్యాంగ్‌లను పెంచిపోషించింది శ్రీధర్ రెడ్డి కాదా..? అని నిలదీశారు.. పెరోల్ విషయంలో అడ్డంగా బుక్ అయ్యారు కాబట్టే.. దానిని డైవర్ట్ చేస్తున్నారని విమర్శించారు.. ఇక, రౌడీషీటర్ శ్రీకాంత్‌కు పెరోల్ విషయంలో ఎవరు చెబితే హోంశాఖ మంత్రి అనిత సంతకం పెట్టింది..? ఎవరు ప్రలోభపెట్టారు..? అని ప్రశ్నించారు కాకాణి.. కోటంరెడ్డి వ్యవహారంలో వైసీపీ పాత్ర ఉందని సిగ్గు మాలిన విమర్శలు చెస్తున్నారని మండిపడ్డ ఆయన.. వీడియోలో ఉన్న వ్యక్తులు అందరూ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి, టీడీపీ నేత రూప్ మనుషులే అని ఆరోపించారు.. ప్రభుత్వ ఉద్యోగిని బెదిరించి, ఇలాంటి డ్రామాలే జగన్ ముందు ఆడితే.. అరెస్ట్ చేయించారని గుర్తుచేశారు.. తప్పులు చేసేది టీడీపీ నేతలు.. కేసులు మాత్రం వైస్సార్సీపీ నేతలపై పెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.. పేరోల్, మర్డర్ విషయం సీబీఐకి అప్పగించే దమ్ము ప్రభుత్వానికి ఉందా? అని సవాల్ చేశారు.. టీడీపీలో ఆధిపత్య పోరు ఉందేమో.. దాన్ని మా మీదకు నెట్టొద్దు అని సూచించారు మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి..

## జగదీప్ ధన్‌ఖడ్ రాజస్థాన్ మాజీ ఎమ్మెల్యే పెన్షన్ కోసం దరఖాస్తు

భారత ఉపరాష్ట్రపతిగా పదవీకాలం ముగియకముందే రాజీనామా చేసిన జగదీప్ ధన్‌ఖడ్, తాజాగా రాజస్థాన్ మాజీ ఎమ్మెల్యే పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకున్నారు. 1993 నుంచి 1998 వరకు కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యేగా ఆయన సేవలందించారు. రాజస్థాన్ రాష్ట్రంలో మాజీ ఎమ్మెల్యేలకు అందించే పెన్షన్ విధానం ప్రకారం ఆయన ఈ సౌకర్యం కోసం అర్హత సాధించారు. రాజస్థాన్ రాష్ట్ర విధానం ప్రకారం, మాజీ ఎమ్మెల్యేలకు నెలవారీ పెన్షన్‌గా రూ. 35,000 అందించబడుతుంది. అయితే, 70 ఏళ్లు దాటిన వారికి 20 శాతం, 80 ఏళ్లు దాటిన వారికి 30 శాతం అదనపు పెన్షన్ లభిస్తుంది. ఈ నిబంధనల ఆధారంగా, జగదీప్ ధన్‌ఖడ్‌కు నెలకు రూ. 42,000 పెన్షన్ అందే అవకాశం ఉంది. జగదీప్ ధన్‌ఖడ్ రాజకీయ జీవితం వివిధ హోదాల్లో సుదీర్ఘంగా సాగింది. కాంగ్రెస్ ఎమ్మెల్యేగా పనిచేసిన ఆయన, ఆ తర్వాత ఉపరాష్ట్రపతి వంటి ఉన్నత రాజ్యాంగ పదవిని కూడా అలంకరించారు. అయినప్పటికీ, ఆయన పదవీకాలం ముగియకముందే రాజీనామా చేయడం గమనార్హం. ఇప్పుడు పెన్షన్ కోసం దరఖాస్తు చేసుకోవడం ద్వారా ఆయన తన హక్కులను వినియోగించుకుంటున్నారు. ఈ వార్త రాజస్థాన్ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

# సంచార జాతుల్లో వెలుగులు నింపిన జగన్

- ప్రత్యేకంగా ఎంబీసీ కార్పొరేషన్ ఏర్పాటుతో సంక్షేమ ఫలాలు
- రాష్ట్రంలో 52 సంచార జాతుల కోసం ప్రత్యేక శ్రద్ధ
- 32 అత్యంత సంచార కులాలకు ఎంబీసీ కార్పొరేషన్ ఏర్పాటు
- విద్య, వైద్యం, సంక్షేమం దూరమైన వారికి భరోసా
- కూటమి పాలనలో సంచార జాతుల బతుకు దుర్భరం
- ఇచ్చిన హామీలు కూడా అమలు చేయని బాబు సర్కార్

అమరావతి: ఉదర పోషణకు ఊరూరా సంచారం.. రోడ్డు పక్కన, మురికి కాల్వల గట్టున జీవనం.. ఆధార్, ఓటరు గుర్తింపు కార్డులకు కూడా నోచుకోని దుర్భరం.. ఇది రాష్ట్రంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రాక ముందు సంచార జాతుల జీవన చిత్రం. అటువంటి సంచార జాతుల జీవితాల్లో వెలుగులు నింపిన ఘనత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుంది. అయితే కూటమి పాలనలో ఇచ్చిన హామీలు కూడా అమలుకు నోచుకోని దారుణ పరిస్థితికి జారిపోయారు. ఈ నెల 31న విముక్త సంచార జాతుల స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని వారి జీవన చిత్రానికి సంబంధించిన కథనం ఇది.

### దుర్భర జీవనం...

భారతదేశ సంస్కృతి, సంప్రదాయాలను కళారూపాల ద్వారా పరిరక్షిస్తూ ధర్మప్రచారకులుగా ఊరూర తిరుగుతూ జీవనోపాధి పొందేవారిని సంచార జాతులుగా పరిగణించారు. కనీసం సొంత ఊరు, ఇల్లు, చిరునామా, కుల ధృవీకరణ, రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు



లేక దశాబ్దాల తరబడి ప్రభుత్వ పథకాలకు కూడా నోచుకోని దుర్భర బతుకులు వారివి. పూసలు, దండలు, వనమూలికలు అమ్ముతూ, తలవెంట్రుకలు వంటివి కొంటూ, గొడుగులు బాగుచేస్తూ, సవరాలు అమ్ముతూ, చిత్తుకాగితాలు ఏరుకుంటూ, చిన్న చిన్న సర్కస్‌లు చేస్తూ, ఖాళీ సమయంలో భిక్షాటన చేస్తూ బతుకులు వెళ్లదీసే పరిస్థితి వారిది.

### సంచార జాతుల స్వాతంత్ర్యం- 1952

బ్రిటిష్ ప్రభుత్వం క్రిమినల్ ట్రైబ్స్ యాక్ట్, 1871 ద్వారా దాదాపు 500 కులాల వారికి 'జన్మతః నేరస్తులు' అనే ముద్ర వేసింది. ఈ చట్టం వల్ల వారు ఎక్కడ కనిపించినా అరెస్ట్ చేసి జైలులో పెట్టేవారు. ఫలితంగా గౌరవంగా బ్రతకలేక, చాలా మంది రహస్యంగా సంచార జీవితం గడుపుతూ భిక్షాటనపై ఆధారపడ్డారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా ఈ చట్టం రద్దు కాలేదు. నిరంతర పోరాటాల తరువాత 1952 ఆగస్టు 31న ఈ కులాలను విముక్త జాతులుగా ప్రకటించారు. అందుకే సంచార జాతులు ఆ రోజును తమ నిజమైన స్వాతంత్ర్య దినోత్సవంగా జరుపుకుంటున్నారు. అయితే, వారి జీవనస్థితి మెరుగుపడేందుకు చేసిన కమిటీలు, కమిషన్ల సిఫార్సులు పరిమిత స్థాయిలో మాత్రమే అమలయ్యాయి.

### సంక్షేమ ఫలాలు అందించిన వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం

రాష్ట్రంలో 52 సంచార జాతులకు చెందిన సుమారు రెండు లక్షల మంది ఉన్నారు. వారికి కుల ధృవీకరణ పత్రాలు, చిరునామా (నెటివిటి సర్టిఫికెట్)లు, ఆధార్, రేషన్‌కార్డులు జారీకి వైఎస్ జగన్ ప్రత్యేక చర్యలు చేపట్టారు. వారిలో అనేకమందికి ఇళ్ల స్థలాలు కేటాయించారు. సంచార జాతుల పిల్లలకు చదువులను చేరువ చేసేలా అమ్మ ఒడిని వ ర్తిం ప జే శా రు. చేయూతతోపాటు నవరత్నాలతో అనేక సంక్షేమ పథకాల ద్వారా సంచార జాతులకు రూ.1,288.44కోట్లకుపైగా లబ్ది చేకూర్చడం విశేషం. వారిలో 32 సంచార జాతుల కోసం ప్రత్యేకంగా అత్యంత వెనుకబడిన తరగతుల (ఎంబీసీ) కార్పొరేషన్ ఏర్పాటు చేశారు. గుర్తింపు లేని తోలుబొమ్మలాటల కులస్తులను గుర్తించి బీసీ-బీ సీరియల్ నంబర్ 25లో చేర్పించారు.

### హామీలను నెరవేర్చని కూటమి సర్కార్

కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చని పరిస్థితి. ఎంబీసీలకు స్థానిక సంస్థల్లో ఐదు శాతం రిజర్వేషన్లు, దేవాలయాల పాలక మండలిలో సభ్యత్వం, మున్సిపల్ కార్పొరేషన్లలో ఎస్సీ, మైనార్టీల మాదిరిగానే కో-అప్షన్ మెంబర్‌గా ఎంబీసీలకు అవకాశం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, సంచార జాతుల గుర్తింపు కార్డుల మంజూరు... ఇలా ఏ ఒక్క హామీనీ అమలు చేయకుండా కూటమి ప్రభుత్వం దగా చేస్తోంది.

### జగన్ పాలనలో గుర్తింపు

జగన్ పాలనలోనే సంచార జాతులకు గుర్తింపు దక్కింది. కూటమి ప్రభుత్వం వచ్చి ఏడాదిన్నర కావస్తున్నప్పటికీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చలేదు. ఇప్పటికైనా ప్రభుత్వం ఈ దిశలో చర్యలు తీసుకోవాలి.

# భారత్-రష్యా క్రూడ్ బంధం!

**చౌక చమురు దిగుమతులతో లాభాల పంట
ప్రైవేటు రిఫైనరీలకే అత్యధిక ప్రయోజనం
రిలయన్స్ ఇండస్ట్రీస్, నయరా ఎనర్జీలకు వరం
వినియోగదారులకు దక్కని ఫలం... ప్రభుత్వ చమురు రిటైలర్లపై పరోక్ష సబ్సిడీల ప్రభావం**





భారత్ పాలిట వరంలా మారిన రష్యా చమురు అంతర్జాతీయంగా సెగలు పుట్టిస్తోంది. రష్యా చమురుతో ఉక్రెయిన్ యుద్ధానికి భారత్ పరోక్షంగా ఆజ్యం పోస్తోందంటూ అమెరికా అగ్గిమీద గుగ్గిలమవుతోంది. ఈ సాకుతో మరో 25 శాతం అదనపు సుంకాలను కూడా వడ్డించింది. మరి నిజంగా ఈ చౌక క్రూడ్‌తో భారతీయ వినియోగదారులు లాభపడుతున్నారా? అంటే సమాధానం కాదనే వస్తోంది. ప్రైవేటు రిఫైనరీ కంపెనీలకు మాత్రం లాభాల పంట పండుతోంది. ఇదే అమెరికా, భారత్ మధ్య ఇప్పుడు 'క్రూడ్' యుద్ధానికి దారితీస్తోంది!! రష్యా చౌక చమురు దిగుమతి లాభాల్లో అధిక వాటా దేశీయ ప్రవేటు రంగ రీఫైనలరీ దక్కించుకుంటున్నాయి. ఉక్రెయిన్ యుద్ధం నేపథ్యంలో యూరప్‌తో సహా అనేక దేశాలు ఆంక్షలు, నిషేధం విధించడంతో రష్యా చమురుపై 'మాస్కో రాయితీ' ప్రకటించింది. ఈ క్రమంలో చమురు దిగుమతి బిల్లు తగ్గించుకునేందుకు భారత్ రష్యా నుంచి తక్కువ ధరకు చమురు కొనుగోలు చేస్తోంది. 2002 వరకు కేవలం 1 శాతంగా ఉన్న రష్యా చమురు దిగుమతులు 2025 ఆగస్టు చివరి నాటికి గణనీయంగా 37 శాతానికి చేరుకుంది. గత నాలుగేళ్లుగా భారత్ సగటున రోజుకు 1.5 మిలియన్ బ్యారెళ్ల రష్యా చమురు దిగుమతి చేసుకుంటోంది. ఇందులో 40 శాతానికి పైగా ప్రయివేటు రంగ రిఫైనరీలైన రిలయన్స్ ఇండస్ట్రీస్, నయరా ఎనర్జీల సొంతం కావడం విశేషం!

### మిగులు లాభాలన్నీ ప్రయివేటు రిఫైనరీలకే....

రష్యా దిగుమతుల్లో అధిక వాటా పొందుతున్న ప్రయివేటు రిఫైనరీలు చమురు శుద్ధి చేసి ఉత్పత్తులను యూరప్, ఆసియా దేశాలకు భారీగా ఎగుమతి చేసి గణనీయంగా లాభాలు గడించాయి. రష్యా ఉక్రెయిన్ యుద్ధం మూడో ఏడాదిలో జీ7ం దేశాలు భారత్, టర్కీలోని ఆరు రిఫైనరీలు నుంచి 18 బిలియన్ డాలర్లు (21 బిలియన్ డాలర్ల) విలువైన చమురు ఉత్పత్తులు దిగుమతి చేసుకున్నాయని ఫిన్లాండ్‌కు చెందిన సీఆర్ఈఏ థింక్‌ట్యాంక్ నివేదిక తెలిపింది. ఇందులో దాదాపు 9 బిలియన్ యూరో ఉత్పత్తులు రష్యా ముడి చమురుతో శుద్ధి చేసినవేనని సీఆర్ఆఏ పేర్కొంది. ఈ ఆరు రిఫైనరీలలో రిలయన్స్ చెందిన జామ్‌నగర్ శుద్ధి కార్మాగారం అగ్రస్థానంలో నిలిచింది. ఇక్కడి నుంచి జీ7ం దేశాలకు ఎగుమతి అయిన 12 బిలియన్ యూరోల్లో 4 బిలియన్ యూరోలకు పైగా రష్యా చమురుతోనే ఉత్పత్తి చేసినవని సీఆర్ఈఏ వివరించింది. ఈ జాబితాలో ప్రభుత్వరంగ ఓఎన్‌జీసీ మంగళూరు రిఫైనరీ నాలుగో స్థానంలో, నయరా ఎనర్జీ వడినార్ రిఫైనరీ ఆరోస్థానంలో ఉన్నాయి. దీనికి తోడు 'భారత్‌లో వ్యాపార కంపెనీలు రష్యా ఆయిల్‌ను రీసెల్లింగ్ చేసుకుంటున్నాయి. తద్వారా.. 16 బిలియన్ డాలర్ల అదనపు లాభాలను (దాదాపు రూ.1.35 లక్షల కోట్లు) పొందాయి' అంటూ అమెరికా ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ చేసిన వ్యాఖ్యలు 'రష్యా చౌక చమురు దిగుమతి లాభాల్లో అధిక వాటా ప్రైవేటు కంపెనీలు దక్కించుకుంటున్నాయి' అనే వాదనలను మరింత బలపరిచాయి.

### ఇంధన ఎగుమతులతో వేల కోట్ల ఆదాయం

భారత్‌కు ఇంధన ఎగుమతులతో వేల కోట్ల ఆదాయం సమకూరుతోందని కస్టమ్స్ గణాంకాలు చెబుతున్నాయి. 2023-24లో 84.1 బిలియన్ డాలర్లు, 2024-25లో 63.3 బిలియన్ల డాలర్లు పెట్రోలియం ఉత్పత్తుల ఎగుమతులు జరిగాయి. ఇదే ఆర్థిక సంవత్సరంలో 24 బిలియన్ డాలర్లు డిజిల్ ఎగుమతులు, 15 బిలియన్ డాలర్ల జెట్ ఫ్యూయల్ ఎగుమతులు జరిగాయి. రష్యా ఉరల్స్ క్రూడ్ నుంచి నాణ్యమైన డీజిల్, జెట్ ఫ్యూయెల్ వంటి రవాణా ఇంధనాలు ఎక్కువగా తయారవుతున్నాయి. 2024-25లో 15.5 బిలియన్ డాలర్ల గ్యాసోలిన్, ఇతర చమురు ఉత్పతుల ఎగుమతులు జరగడం గమనార్హం.

### ఎగుమతుల్లో రిలయన్స్ టాప్

ఈ ఏడాది భారత ఇంధన దిగుమతుల్లో వాల్యూమ్ పరంగా రిలయన్స్, నయారా ఎనర్జీలు రెండింటి వాటా 81 శాతంగా ఉన్నాయి. ఎగుమతుల్లో అధిక భాగం డిజిల్, జెట్ ఫ్యూయెల్ ఉన్నాయి. రోజుకు 9.14 లక్షల బ్యారెళ్ల ఎగుమతితో 71 శాతం వాటా రిలయన్స్‌దే. రిలయన్స్ జామ్‌నగర్ రిఫైనరీ జూన్‌లో రోజుకు 7.46 లక్షల బ్యారెళ్ల రష్యా చమురు దిగుమతి చేసుకుంది. ఇక్కడి నుంచి తన మొత్తం ఉత్పత్తి సామర్థ్యం 1.36 మిలియర్ల బీపీడీలో 67 శాతం ఎగుమతి చేసింది. మిగిలిన ఇంధన ఎగుమతుల్లో రోజుకు 1.18 లక్షల బ్యారెళ్లతో నయరా ఎనర్జీ, ఓఎన్‌జీసీకి చెందిన మంగళూరు రిఫైనరీ రోజుకు 1.14 లక్షల బ్యారెళ్లతో తర్వాతి స్థానాల్లో కొనసాగుతున్నాయి.

### పరోక్ష సబ్సిడీలతో పీఎస్‌యూల లాభాలకు గండి

ప్రభుత్వరంగ రిఫైనరీ రష్యా చౌక చమురు మిగులు లాభాలకు కేంద్ర ప్రభుత్వ 'స్థిర ఇంధన ధరల విధానం' చిల్లుపెడుతోంది. రష్యా ఆయిల్ ఇప్పటికీ బ్యారెల్ బ్రెంట్ క్రూడాయిల్ కంటే 2-3 డాలర్లు, యూఈఏ బ్యారెల్ క్రూడాయిల్ కంటే 5-6 డాలర్ల డిస్కౌంట్ ధరకే లభిస్తుంది. సాధారణంగా ఇది రీఫైనరీ సంస్థలకు దండిగా లాభాలను తెచ్చిపెడుతోంది. అయితే ప్రభుత్వ సంస్థలైన ఐఓసీ, బీపీసీఎల్, హెచ్‌పీసీఎల్‌లు రష్యా చమురు కొనుగోలు మిగులు లాభాలను పెట్రోల్, డిజిల్, ఎల్‌పీజీ తదితర పరోక్ష సబ్సీడీలకు వినియోగిస్తున్నాయి. గల్ఫ్, అమెరికా క్రూడాయిల్ ధరలతో పోలిస్తే, 2022 జనవరి నుండి 2025 జూన్ వరకు రష్యా డిస్కౌంట్ ధరలతో ముడి చమురు కొనుగోలు చేయడం ద్వారా భారత్ దాదాపు 15 బిలియన్ డాలర్లు ఆదా చేసిందని పరిశ్రమ గణాంకాలు చెబుతున్నాయి. ముఖ్యంగా 2023లో రష్యా రికార్డు స్థాయి డిస్కౌంట్‌తో భారత్ దాదాపు 7 బిలియన్ డాలర్ల వరకు ఆదా చేసింది. ఈ మొత్తంలో సింహభాగం రిలయన్స్, నయారా కంపెనీలకే దక్కింది.

# మోదీకి జపాన్ కానుకగా ఇచ్చింది మన బోధిధర్మ ప్రతిమే



జపాన్ పర్యటనలో అక్కడి ప్రఖ్యాత షోరిన్‌జాన్ దారూమేజీ ఆలయ సందర్శన సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ కానుకగా అందుకున్న దారూమా ప్రతిమ అందరి దృష్టినీ తెగ ఆకర్షిస్తోంది. చివరికి ఇంటర్నెట్లో కూడా అదే ట్రెండింగ్‌గా మారింది. జపాన్ చరిత్ర, సంస్కృతులతో దారూమాది విడదీయలేని బంధం! జపనీస్ భాషలో దారూమ అంటే బోధిధర్మ అని అర్థం. ఇక జీ అంటే ఆలయం. బోధిధర్ముడు జెన్ బౌద్ధ స్థాపకుడు. రాజధాని టోక్యోకు ఉత్తరాన టకసాకిలో ఉన్న షోరిన్‌జాన్ దారూమేజీ ఆలయం శతాబ్దాలుగా భక్తులు, పర్యాటకులను ఎంతగానో ఆకర్షిస్తూ వస్తోంది. ప్రస్తుత రూపంలోని దారూమా ప్రతిమను రూపొందించింది ఆలయపు తొమ్మిదో పీఠాధిపతి అయిన టొగకు. కొంతకాలంలోనే దారూ మా జపనీయుల ఇంటింటి బొమ్మగా మారి పోయింది. నేటికీ ఏటా దారుమా ప్రతిమోత్సవాన్ని షోరిన్‌జా న్‌లో ఘనంగా జరుపుతారు. అలాంటి ప్రతిమను మోదీకి బహూ కరించడం ద్వారా భారత్‌కు జపాన్ శుభాకాంక్షలతో పాటు ఆ ధ్యాత్మిక ఆశీస్సులు కూడా అందించిందని భావిస్తు న్నారు. జపాన్‌లో మామూలు కుటుంబాలతో



పాటు రాజకీయ నాయకులు మొదలుకుని వ్యాపారవేత్తల దాకా ఆశలకు, ప్రగతికి ప్రతీకగా ఇళ్లు, కార్యాల యాల్లో దారూమా ప్రతిమను ఉంచుకోవడం పరిపాటి.

### బోధిధర్ముడు మనవాడే!

జెన్ బౌద్ధ స్థాపకుడైన బోధిధర్ముడు భారతీయుడేనని, అందునా దాక్షిణాత్యుడని, క్రీస్తుపూర్వం ఐదో శతాబ్దికి చెందినవాడని చెబుతారు. తమిళ నాడులోని పల్లవ రాజు మూడో కుమారుడైన బోధ్యి దర్మ సన్యాసం స్వీకరించి జెన్ బౌద్ధాన్ని చైనాకు తీసుకెళ్లాడు. అంతేకాదు, మార్షల్ ఆర్ట్స్‌లోనూ ఆయన సాటిలేని మేటి. ఆ పోరాట కళను చైనాకు పరిచయం చేసింది కూడా బోధిధర్ముడే. అందుకే చైనీయులు ఆయనను దామో పేరిట దైవంతో సమానంగా కొలుచు కున్నారు. మూలికా వైద్యంలోనూ బోధిధర్ముడు సిద్ధుడు. ఆ విద్యను చైనీయులకు ప్రసాదించింది కూడా ఆయనేనని మనవాళ్లు నమ్ముతారు. ఆ సిద్ధవైద్య కళ శాశ్వతంగా తమకే సొంతం కావాలనే దురాశతో చివరికి దారుమాను విషమిచ్చి అంతం చేశారంటారు. ఈ ఇతివృత్తంతో సూర్య హీరోగా కొన్నేళ్ల క్రితం వచ్చిన సెవెన్త్ సెన్స్ సినిమా ఘనవిజయం సాధించింది.

### ఎటు తిప్పినా పైకే!

చూసేందుకు చిన్నదే అయినా, దారూమా ప్రతిమ తాలూకు ప్రత్యేకతలు అన్నీ ఇన్నీ కావు... తెరుచుకుని ఉండే కన్ను, తిరుగులేని బ్యాలెన్స్ దీని ప్రధాన ఆకర్షణలు. ఇది గుండ్రంగా, లోపలంతా బోలుగా, కళ్లు చెదిరే రంగులతో కూడి ఉంటుంది. భారీదనం కారణంగా దారూమాను ఎటువైపు పడేలా తట్టినా వెంటనే పైకి లేస్తుంటుంది. ఏడుసార్లు కింద పడ్డా, ఎనిమిదోసారి కూడా పట్టు వీడకుండా పైకి లేవాల్సిందే'నన్న ప్రఖ్యాత జపనీస్ సామెతకు ఇది ప్రతీకగా నిలుస్తుంది. లక్ష్యాలు నిర్దేశించుకోవడానికి, అహరహం శ్రమించి కలలను నిజం చేసుకోవడానికి దారూమా ప్రతిమను చిహ్నంగా భావిస్తారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620